ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

16-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 44, పేజీలు : 10+4 వెల : 6.50

ఏపి మెడికల్ సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డు 2లో

ఉల్లి రైతులను ఆదుకోవాలని 200 కి.మీ. ర్యాలీ 5లో



## 'జనసేన జెండా పవన్‌ది.. అజెండా చంద్రబాబుదే'

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** జనసేన జెండా పవన్‌కల్యాణ్‌దే అయినప్పటికీ అజెండా అంతా టిడిపి అధినేత చంద్రబాబుదేనని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. బుధవారం మీడియా పాయింట్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2014, 2109 వేరువేరు పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని సొంతంగా పోటీచేసి ధైర్యంగా ముందుకెళ్లే ధైర్యం పవన్‌కి లేదన్నారు. కులప్రస్థావన లేని పార్టీగా చెప్పుకుంటూ కులాన్ని తాకట్టుపెట్టేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చేందుకు కాదని జగన్‌ను ఓడించేందుకు పార్టీకి ఓటు వేయాలలని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజకీయ పార్టీ నడిపే లక్షణాలు, ఓర్పు, నేర్పు, జనసేన నేతకు లేవని తెలిపారు. అసెంబ్లీకి రావాలని ఉత్సాహం ప్రదిర్శిస్తున్నారని.. అంత ఉత్సాహం ఉంటే మేమే పవన్‌కు అసెంబ్లీ పాస్‌లు పంపిస్తామని వచ్చి చూసివెళ్లొచ్చన్నారు.

# అభివృద్ధిలో ఏపి అగ్రస్థానం

## వృద్ధాప్య పెన్షన్ వచ్చే జనవరి నుంచి రూ. 3వేలు

- రాష్ట్రంలో 14.02 శాతానికి పెరిగిన తలసరి ఆదాయం
- ఇచ్చిన హామీలు 95 శాతం పైగా అమలు
- నా ప్రయాణం పేదలతో, యుద్ధం పెత్తందారులతో..
- అసెంబ్లీలో గవర్నర్‌కు ధన్యవాద ప్రసంగంలో సిఎం జగన్



బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విజయవాడ.మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పరిపాలనలో, రాజకీయ వ్యవస్థలో గొప్పమార్పులను తీసుకుని వచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో 45 నెలల తమ ప్రభుత్వంలో అభివృద్ధి, అభ్యున్నతిలో స్పష్టంగా జగన్ మార్కు కన్పిస్తుందన్నారు. మన ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా (రోల్‌మోడల్)గా ఉందన్నారు. వరుసగా మూడో సారి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో నిలిచామన్నారు. పారిశ్రామిక రంగంలో తిరుగులేని మార్పును శ్రీకారం చుట్టామన్నారు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు.
జిఐసి ద్వారా రూ.13.50 లక్షల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రం 2021-22 మధ్య 11.2శాతం ఆర్థిక వృద్ధి రేటుతో దేశంలోనే ఎపి నెంబరు వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం 14.02 శాతం జిడిపి పెరిగిందన్నారు.మన ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 64లక్షల మంది పెన్షన్ అందుకుంటున్నారన్నారు.ఇప్పుడు వారికి ఒక్కొక్కరి రూ.2750 లభిస్తున్న పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నాటికి రూ.మూడువేలకు పెంచి అందిస్తామన్నారు. విద్యావిధానంలో వినూత్న మార్పులు తీసుకుని వచ్చామన్నారు.ఆరవ తరగతి నుంచే డిజిటల్ క్లాసులు ఉంటాయన్నారు. విద్యావిధానం ఆంగ్లమాధ్యమంతో పాటు సమాంతరంగా వారికి పాఠ్యంశాల పుస్తకాలను ఆంగ్లం, తెలుగులో ఇస్తున్నామన్నారు. కార్పోరేట్

≫6

# వృద్ధిరేటు 16.2 శాతం

## భారత్ సగటు వృద్ధికంటే ఎక్కువ

### సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరించిన సిఎం జగన్



సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో సిఎం ఛాంబర్‌లో 2022-23 సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్మోహనరెడ్డి బుధవారం విడుదల చేసారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.ఈ నెల 16వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశ పెడుతున్నారు.ఈ సందర్భంలోనే రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో ఎపి ప్రణాళిక శాఖా కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రగతిలో ఎపి నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. అఖిల భారత సగటు వృద్ధి కన్నా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని కన్పరుస్తుందన్నారు.
ఎపి అభివృద్ధి 16.2శాతం నమోదైనట్లు ప్రకటించారు. విద్య,ఆరోగ్య రంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. రూ.13.17కోట్లు జీఎస్డీపీ నమోదైందన్నారు. గతంతో పోల్చితే రూ.1,18 లక్షల కోట్లు జీఎస్డీపీ పెరిగిందని వివరించారు. వ్యవసాయంలో 13.18శాతం,పరిశ్రమలలో 16.36శాతం, సేవారంగంలో 18.91శాతం వృద్ధి నమోదైందన్నారు. 36శాతం కంట్రీబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. అన్ని రంగాల్లోను అభివృద్ధి కనిపిస్తోందన్నారు.ఆలిండియా యావరేజ్ కన్నా ఎపి తలసరి ఆదాయం ఎక్కువ అన్నారు. ఎపి అభి వృద్ధి 16.2శాతం నమోదైందన్నారు. 36 శాతం కంట్రీబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. విద్య, ఆరోగ్యరంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మర

≫2




## ఎపి జిఎని సమావేశాలకు పిలవండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు సూర్యనారాయణ నేతృత్వంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని కూడా ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగుల బకాయిలకు సంబంధించి ఇటీవల చర్చలు జరిపిన మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని ఆహ్వానించలేదు. ఎపిజిఎ అధ్యక్షుడు దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఉద్యోగులతో చర్చలకు ప్రభుత్వం తమను ఆహ్వానించలేదని ఫిర్యాదులో హైకోర్టుకు వివరించారు. ఉద్యోగులతో జరిపే చర్చలకు తమను పిలిచే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సూర్యనారాయణ వాదనలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ప్రభుత్వం ఎంప్లాయిస్‌తో నిర్వహించే సమావే

≫2



స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు

# 12 మంది టిడిపి సభ్యుల సస్పెన్షన్

### వైఎస్సార్సీ రెబల్ అభ్యర్థి కోటంరెడ్డి, టిడిపి సభ్యులు రామానాయుడు, పయ్యావుల సమావేశాలు ముగిసేదాకా సస్పెన్షన్

### మిగిలినవారు ఒక్కరోజు మాత్రమే

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ బుధవారం రసవత్తరమైన పరిస్థితి నెలకుంది. వైఎస్సార్సీ రెబల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సహా ఇద్దరు టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడులను అసెంబ్లీ సమావేశాలు జరిగినంత కాలం సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.వీరితో పాటు బెందాళం అశోక్, అచ్చెన్నాయుడు,ఆదిరెడ్డి భవాని,నిమ్మకాయల చిన రాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్, రామ రాజు, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, రవికుమార్‌లను ఒక రోజు పాటు సస్పెండ్ చేసారు.దీంతో సభనుంచి 12 మందిని సస్పెండ్ చేసారు.సభను పక్కదోవ పట్టించినందుకు,సభా కార్యకలాపాలకు పదే,పదే అడ్డు తగిలినందుకు సస్పెండ్ చేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారామ్ తెలిపారు. మొదట ఇద్దరు

≫2



## నేను మూడోకన్ను తెరిస్తే..

### తెనాలి సభలో బాలకృష్ణ

**గుంటూరు, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** చలనచిత్రాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గుంటూరుజిల్లా తెనాలిలో జరిగిన కార్యక్రమంలో బాలయ్య ప్రసంగించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నరసరావుపేట నియోజకవర్గంలోని ఒక తిరునాళ్లలో బాలకృష్ణ పాట వేసిన వైఎస్సార్సీ కార్యకర్తను స్థానిక ఎమ్మెల్యే దుర్భాషణలాడాడంటూ వచ్చిన టాక్‌పై బాలకృష్ణ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. సినిమా, రాజకీయం నాకు రెండుకళ్ల లాంటివన్నారు. తాను కానీ మూడోకన్ను తెరిచానా? అంటూ వ్యాఖ్యలుచేశారు. రాజకీయాల పరంగా రండిచూసుకుందామని, అంతేకానీ సినిమాల విషయాల్లోకి బాలకృష్ణ పాట అంటూ ఇంత నీచానికి దిగజారిపోయి ప్రవర్తించటం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రతపడండంటూ హెచ్చరించారు.

# 4,534 మందికి కాంట్రాక్టు ఉద్యోగాలు

## 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు శుభవార్త

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు కాంట్రాక్టు పద్దతిలో ఎస్‌జీటీలుగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో నెంబరు 27న విడుదల చేసింది.ఈ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా 4,534 మంది క్వాలిఫైడ్ అభ్యర్థులు కాంట్రాక్టు పద్దతిలో నియామకం పొందనున్నారు.వీరందరికి కౌన్సిలింగ్ నిర్వహించి నియామకపు ఉత్తర్వులు ఇవ్వాలని కమీషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ నెలాఖరులోపు అభ్యర్థులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నెలాఖరులోపు అభ్యర్థులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.ఇచ్చిన మాటను అనుసరించి 4,534 మందికి డీఎస్సీ 1998లో సాధించిన అర్హత కారణంగా ఉద్యోగాలు ఇచ్చినందుకు ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో 1,610 పోస్టుల భర్తీ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవసరాలకు అనుగుణంగా మరో 1610 పోస్టుల భర్తీకి ఆమోదం తెలుపుతూ వైద్యారోగ్యశాఖ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏర్పడేప 88 పీహెచ్‌సీలకు 1232 ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలకు అనుబంధంగా ఏర్పాటు చేయనున్న 63 పీహెచ్‌సీల్లో 378 పోస్టుల భర్తీకి ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రజారోగ్య శాఖ పంచాలకులు డాక్టర్ రామిరెడ్డి తెలిపారు.ఈ జాబితాలో వైద్యులు,హెల్త్ సూపర్‌వైజర్ తదితర పోస్టులు ఉన్నాయి.ఎంపిక చేసిన పోస్టులకు జిల్లాలవారిగా నియామకాలు జరుగుతాయని వెల్లడించారు.కొత్తగా సృష్టించిన పోస్టులో 302 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 264 స్టాప్‌నర్స్,151 ఎంపీహోచ్‌ఈవో/సిహెచ్‌వో ఇతర పోస్టులు ఉన్నాయన్నారు. ఇప్పటికే వైద్యశాఖలో ప్రభుత్వం 50వేలకు పైగా పోస్టులను భర్తీ చేసింది. కొత్తగా భర్తీ చేసే సిబ్బందితో వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయన్నారు.

≫2



# సభలో రభస

### ఆందోళన చేస్తున్న కోటంరెడ్డిపై మండిపడిన మంత్రులు బుగ్గన, అంబటి

### కూర్చుంటే సమస్యపై ప్రభుత్వం స్పందిస్తుందని నచ్చజెప్పిన స్పీకర్ తమ్మినేని

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం రెండవ రోజు కొనసాగుతున్నాయి. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం వాడిగా వేడిగా సాగింది.శాసనసభ ప్రారంభం కాగానే స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రశ్నోత్తరాలకు అవకాశం కల్పించారు.తెలుగుదేశం పార్టీ శాసన సభా పక్ష ఉపనేత కింజరపు అచ్చెన్నాయుడు ఉత్తరాంధ్రకు ప్రయోజనం కలిగించే సాగునీటి పథకాలకు నాలుగేళ్లుగా అన్యాయం జరుగుతుందన్నారు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు,మహేంద్ర తనయ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు,పలాస,కాశీబుగ్గలకు సాగునీరు అందించాలన్నారు.వంశధార- నాగవళిని పూర్తి చేయాలన్నారు,ఈ సందర్భంలో ఆయనకు మంత్రి అంబటి రాంబాబు బదులిచ్చారు. ఆయన జవాబు ఇస్తున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని టిడిపి శాసనసభ్యులు కొందరు నినాదాలు చేసారు.ఈ అంశంపై స్పీకరు తమ్మినేని సీతారామ్ వారిని మందలించారు.ఉత్తరాంధ్రకు అన్యాయమే జరుగుతుందన్నారు.అధికార పార్టీ శాసనసభ్యులు చింతలరామచంద్రరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, అబ్బాయి చౌదరిలు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్ బదులిస్తూ రాష్ట్రంలో వరికి ప్రత్యామ్నాయ సాగుకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.బోరుల కింద వరిసాగు నిలిపివేయాలని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. తన నియోజకవర్గ

≫2

## అధికార లాంఛనాలతో విజయ రామారావు అంత్యక్రియలు

7లో



బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ, తదితరులు

# మూకుమ్మడిగా ఢిల్లీలో భారీ ర్యాలీ

## పార్లమెంటునుంచి ఇడివద్దకు తరలిన 16 విపక్షాల ఎంపీలు

### అదానీ గ్రూపుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 15:** దేశంలోని ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ సమిష్టిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌వద్దకు ర్యాలీతీసాయి. బుధవారం ఇడి డైరెక్టరేట్ కార్యాలయం వరకూ ర్యాలీతీసిన విపక్ష నేతలు అదాని గ్రూపుపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసాయి. అవినీతి విధానాలు, మనీలాండరింగ్, డొల్లకంపెనీలతో అవకతవకలపై సమగ్ర విచారణచేపట్టాలనికోరాయి. ఇడి డైరెక్టర్ ఎస్‌కె మిశ్రాకు పంపించిన ఇమెయిల్‌లో పార్టీలనాయకులు దర్యాప్తుసంస్థ తన పరిధిని కుదించుకోకూడదని, అలాగే పరిధిని అతిక్రమించడం కూడా మంచిదికాదన్నారు. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, జెడియు, ఎస్‌ఎస్‌యుబిటి, ఆర్జెడి, డిఎంకె, జెఎంఎం, ఆప్, ఐయుఎంఎల్, విసికె, కేరళకాంగ్రెస్ ఇతర పార్టీలనాయకులు మొత్తం సంతకాలుచేసారు. ర్యాలీలో విపక్ష నేతలను విజయ్‌చౌక్‌వద్దనే పోలీసులు నిలిపివేసారు. పార్లమెంటు హౌస్‌నుంచి ర్యాలీగా వచ్చిన వీరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఆదాని అంశంపై దర్యాప్తుచేయాలని ఫిర్యాదుచేసేందుకు వచ్చారు. రాజకీయ దురభిమానంతోనే ఇడి ఇటీవల అనేక కేసులు చేపట్టిందని, సెబి, సిబిఐ పరిధిని అతిక్రమించి ఇడి వ్యవహరించడం కూడా మంచిదికాదన్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నియమించిన కమిషన్‌ను కూడా వారు గుర్తుచేసారు. ఇడి తన బాద్యతలను అతిక్రమించకూడదని, పరిధిని మించకూడదని ఆయన సూచించారు. గడచిన మూడునెలలుగా అనేక కీలకమైన సాక్ష్యాధారాలు ఆదానిగ్రూప్‌పై పబ్లిక్ డొమైన్‌లో లభించినా ఇడి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఇలాంటి కేసులను ఇడి నిష్పక్షికంగా దర్యాప్తు చేయాలని, కనీసం ప్రాథమిక దర్యాప్తును కూడా చేపట్టకపోవడంపై అనుమానాలు పెరుగుతున్నాయని హిండెన్‌బర్గ్ సంస్థచేసిన ఆరోపణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని వాటిపై ఎందుకు దృష్టిసారించలేదని పేర్కొన్నారు. అందువల్లనే సమిష్టిగా ఈ ఫిర్యాదునుచేస్తున్నామని, అదానిగ్రూప్‌కు ఉన్న సంబంధాలు, ఆర్థిక వ్యవస్థపై చాటిప్రభావం, ప్రజాస్వామ్య వ్యవస్థపై చూపిస్తున్న ప్రభావం వంటి వాటిని పట్టించుకుని దర్యాప్తు చేయాలని సూచించారు. మొత్తం 16 విపక్షాలు చెందిన ఎంపిలు అదాని స్కామ్‌పై దర్యాప్తుచేయాలని ఇడికి ఫిర్యాదులుచేసామని, అయితే మమ్మల్ని ఇడి కార్యాలయానికి వెళ్లకుండా నిలిపివేసారని, అందువల్లనే ఇమెయిల్‌ద్వారా ఫిర్యాదుచేసామన్నారు. ఇప్పటివరకూ ఆదానీగ్రూప్ వ్యవహారాలను పెద్ద ఎత్తున దుమారం రేగుతున్నా ఇడి కనీసం పట్టించుకున్న సందర్భాలు లేవని విపక్షనేతలు ఆరోపించారు. ఆదానిగ్రూప్ వివిధ ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నదని, అలాగే 2021 సెప్టెంబరులో ముంద్రా పోర్టునుంచి రవాణా అవుతున్నట్లు అనుమానించినడ్రగ్స్‌ను పట్టుకున్నారని, ఆ పోర్టు నిర్వహిస్తున్న కంపెనీపై కూడా ఎలాంటి విచారణచేయలేదని విపక్షాలు ఆరోపించాయి.

# సభలో రభస

సమస్యలపై అసెంబ్లీ వేదికగా నెల్లూరు గ్రామీణ ఎంఎల్ఎ,అధికార పార్టీ రెబల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నిలబడి ఆందోళన నిర్వహించారు.ఆయన తన సీటు దగ్గర నిలబని ప్లకార్డుతో ఆందోళన తెలిపారు.దీంతో స్పీకర్ తమ్మినేని సీతారామ్ జోక్యం చేసుకుని ఆయన ప్రభుత్వానికి సమస్యలు చెప్పుకోవాలంటే తాను ప్రభుత్వానికి తెలియజేస్తానన్నారు.మీరు చేస్తున్న ప్రొటెస్టును హౌస్ తాను గుర్తించామన్నారు.మీరు కంటిన్యూగా ఇలా చేయడం సరికాదు.మీరు కూర్చుంటే ప్రభుత్వం స్పందిస్తుందన్నారు.తన నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తేనే ఆందోళన విరమిస్తానంటూ నిరసన విరమిస్తానంటూ పట్టుబట్టారు.ఆయన సమావేశానికి హాజరయ్యే క్రమంలో బయట నిరసన తెలిపారు.తన నియోజకవర్గంలోని సమస్యల ప్లకార్డులను ప్రదర్శిస్తూ అసెంబ్లీకి పాదయాత్రగా వెళ్లారు.తరువాత అసెంబ్లీలో ఆయన ఆందోళన చేసారు.అంతేకాకుండా ఎంఎల్‌సీ ఎన్నికల్లో తన అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరిస్తానని వెల్లడించారు.ఈ క్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఉద్వేగంతో మాట్లాడారు.కోటంరెడ్డిని ద్రోహి అని ఆరోపించారు. టిడిపి ఆడించినట్లు ఆడితే ఆయా పిచ్చిపేషలు వేస్తే తగిన మూల్యం చెల్లిస్తావన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ మాట్లాడుతూ కోటంరెడ్డి వైఖరిని మార్చుకోవాలన్నారు.శాసనసభా విధానాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు.మంత్రి జోగి రమేష్‌కూడా కోటంరెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.టిడిపి సభ్యుడు సాంబశివరావు,సత్యప్రసాద్‌లు అడిగిన ప్రశ్నలకు విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి హయంలో 5వేల పాఠశాలలను మూసివేసారన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడువేల స్కూల్స్ తెరిపించామన్నారు. కిలో మీటరు పరిధిలో వున్న పాఠశాలలను విలీనం చేసామన్నారు. ఎక్కడా పాఠశాలలను మూసివేయలేదన్నారు. గతంలో ఐయిదు తరగతులకు ఒకే టీచరు ఉండేవారన్నారు.ఇప్పుడు మూడవ తరగతి నుండే పాఠ్యాంశాల వారిగా ఉపాధ్యాయులను నియమించామన్నారు.తమ ప్రభుత్వంలో నాడు,నేడు కింద పలు సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు.సీఎం జగన్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నాడు,నేడు కింద పాఠశాలల రూపు రేఖలు మారాయన్నారు. ఈ దశలో టిడిపి ఎంఎల్ఏ డోల బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ మంత్రులకు విద్యాశాఖాధికారులకు సమన్వయంలేదన్నారు.విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సర్కులర్ నెంబర్ 10 సమీక్షలో ప్రభుత్వపాఠశాలల్లో 3.95లక్షల మంది తగ్గారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో పాఠశాలలు పెడితే వాటిని తీసేసారన్నారు.మంత్రి అప్పలరాజు నియోజకవర్గంలో అనేక పాఠశాలలను మూసేసారన్నారు, ప్రపంచ బ్యాంకు నిబంధనలకు సంబంధించి పాఠశాలలను విలీనం చేసారని ఆరోపించారు.దీనికి బదులిస్తూ తీవ్ర స్థాయిలో బొత్స మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క పాఠశాలను మూసినట్లు నిరూపించినా తాను రాజీనామా చేస్తానన్నారు. ఏపిలో 102శాతం అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. శాసనసభ ఈ రోజుల తొమ్మిది గంటల ప్రాంతంలో సమావేశమైంది అక్కడ నుండి సుమారు90నిమిషాలు ప్రశ్నోత్తర సమయం సాగింది.దాదాపు ఈ కార్యక్రమంలో అధికార విపక్షాల సభ్యులు పరస్పరం వాడి విమర్శలు చేసుకున్నారు. టిడిపి సభ్యులు గద్దె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్,రామప్ప తదితరులు స్పీకరు తమకు అవకాశం ఇవ్వడం లేదంటూ పలు పర్యాయాలు ఆరోపించారు.స్పీకరు తమ్మినేని సమన్వయంతో వ్యవహరించి,వాకౌటేనలు తిప్పికొట్టారు.సభలో టిడిపి సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయంలో అవకాశం వచ్చినప్పుడు కొందరు మంత్రులు అందుబాటులో లేరు,దాంతో వాటిని వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని ప్రకటించారు.దాంతో టిడిపి సభ్యులు మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.వారు ఆందోళన చెందనవసరం లేదని,ఈ సెషన్‌లోనే వారి ప్రశ్నలకు మంత్రులతో సమాధానం చెప్పిస్తామని స్పీకరు ప్రకటించారు.దాంతో టిడిని సభ్యులు శాంతించారు.

# సభ్యుల సస్పెన్షన్

టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడును మాత్రమే సస్పెండ్ చేసారు.గవర్నర్ రిసీవింగ్ అంశంపై సభలో చర్చ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పదే,పదే అడిగారు. ఆయనకు తోడుగా రామానాయుడు బిగ్గరగా నినాదాలు చేసారు, స్పీకరును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యానం చేసారు.పోడియం వద్దకు వెళ్ళి ఆందోళనచేసారు. వారిని ఈ సెషన్ మొత్తం శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ సూచన మేరకు బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేసారు.ఈ క్రమంలో మిగిలిన టిడిపి సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్ళి ఆందోళనకు దిగారు.ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా అంటూ స్పీకరుతో వాగ్వాదానికి దిగారు.తమపై ఈ చర్యలు ఏమిటని వారు పదే,పదే గుచ్చిగుచ్చి అడుగుతూ నినాదాలు చేయడంతో స్పీకరు తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు.సభా నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్‌పై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తారా? అంటూ మండిపడ్డారు.



బుధవారం న్యూఢిల్లీలో ఎస్‌సిఒ సభ్యదేశాల సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

# పోలవరం ప్రాజెక్టు రిజర్వాయర్ ఎత్తు తగ్గింపునకు ఒప్పుకోవద్దు

## సిఎం జగన్‌కు మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు లేఖ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు వ్యయం తగ్గించడానికి రిజర్వాయర్ ఎత్తును +140 అడుగులకు కుదించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించొద్దని సిఎం జగన్‌కు రాజ్యసభ మాజీ సభ్యుడు,కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు సూచించారు.కేంద్రంతో రాజీపడితే రాష్ట్రానికి ద్రోహం చేసినట్లేనని పేర్కొన్నారు.ఆయన ఆ మేరకు సిఎం జగన్‌కు లేఖ రాసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రం చేతిలో ఉన్నందున,ఎత్తు తగ్గించడానికి కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా, ఇతర రాష్ట్రాల అభ్యంతరాలనో, భూసేకరణ,పునరావాస, పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించొద్దని విజ్ఞప్తి చేసారు.పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించవద్దన్నారు.పోలవరం పూర్తి స్థాయిలో త్వరితగతిన నిర్మించి రాష్ట్ర ప్రజలకు అందించడానికి కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నట్లు కెవిపి రామచంద్రరావు సిఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మీ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ప్రాజెక్టు అథారిటీ నిర్మాణ బాధ్యత అప్పగించారన్నారు.అయినప్పటికి ఆశించిన విధంగా పనులు జరగడం లేదన్నారు. ప్రాజెక్టు పూర్తి ఖర్చు కేంద్రమే భరించాలన్నారు.రాష్ట్రంపై ఆ భారం పడరాదని 2017లో తాను హైకోర్టులో వ్యాజ్యం వేసానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు కానందున అది ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. ఏపి పునర్వవ్యవస్థీకరణ చట్టం సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టు పూర్తి ఖర్చు బాధ్యత కేంద్రానిదేనన్నారు. ప్రాజెక్టు ఎత్తు కుదించి ఖర్చు తగ్గించేలా కేంద్రం రచించే ప్రణాళికలను అనుమతించవద్దని కెవిపి సిఎం జగన్‌కు రాసిన లేఖలో కెవిపి సూచించారు.

# పిలవండి

శాలకు ఎపిజిఏని ఆహ్వానించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగలకు ఒకటో తేదిన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ ఏపిజిఏ నాయకులు గవర్నర్‌కు ఫిర్యాదు చేసారు.ఈ అంశాన్ని ప్రభుత్వంతో పాటు ఇతర ఉద్యోగసంఘాలు తప్పుపట్టాయి. ప్రభుత్వం ఏపిజిఏని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసులు ఇచ్చింది.దీనిపై ఎపిజిఎ నాయకులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.ఈ క్రమంలో ఎపిజిఎని ఇటీవల మంత్రి వర్గ ఉపసంఘం సమావేశానికి దూరంగా పెట్టింది.తమను ప్రభుత్వ సమావేశాలకు పిలవాలంటూ ఏపీజీఏ హైకోర్టును ఆశ్రయించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 227723
2nd Prize Rs.7000/- 73528
3rd Prize Rs.3500/-
17367 19272 19586 24061 37591
43116 59210 66767 93063 95607
4th Prize Rs.200/-
0132 0314 1278 1838 7036 7299 7563
7996 8218 9875
5th Prize Rs.100/-
0285 1650 2828 3802 6139 7095 7314
8304 8755 9917
6th Prize Rs.50/-
0042 1715 2943 5065 6319 7490 8599
0064 1723 2974 5122 6452 7493 8765
0213 1729 3073 5248 6507 7548 8904
0366 1840 3091 5264 6537 7656 9031
0484 1893 3294 5355 6553 7726 9043
0557 1940 3309 5358 6599 7746 9045
0561 1972 3458 5424 6606 7810 9426
0716 1986 3524 5575 6734 7883 9659
1142 2179 3572 5581 6775 7989 9859
1239 2221 4012 5653 6836 8114 9879
1311 2457 4035 5693 6869 8196
1359 2537 4320 5730 6992 8200
1472 2644 4330 5763 7156 8273
1519 2774 4726 5906 7173 8311
1604 2856 4815 6234 7349 8378

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 296256
2nd Prize Rs.7000/- 24064
3rd Prize Rs.3500/-
06338 13900 21041 23790 35177
58263 60861 76928 86533 89884
4th Prize Rs.200/-
0208 0488 0839 2821 5544 9026 9323
9545 9658 9908
5th Prize Rs.100/-
1230 2091 2856 4578 5007 6489 6663
6695 7798 9111
6th Prize Rs.50/-
0036 1239 3229 4184 5415 6581 8936
0046 1378 3259 4364 5450 6787 8981
0164 1490 3269 4368 5686 6866 9069
0250 1547 3272 4411 5697 6911 9166
0254 2267 3295 4464 5959 7005 9289
0314 2274 3345 4572 5978 7024 9318
0412 2355 3519 4666 6011 7162 9516
0516 2508 3610 4724 6014 7238 9849
0549 2584 3704 4816 6068 7519 9901
0857 2794 3882 4853 6211 7547 9954
0898 2840 3896 5056 6243 8147
0958 2944 3909 5101 6266 8242
1009 2979 3960 5197 6356 8388
1176 3004 3987 5252 6376 8666
1227 3172 4123 5310 6448 8825

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 696574
2nd Prize Rs.7000/- 02733
3rd Prize Rs.3500/-
22945 25556 29701 46746 47243
60479 76948 78232 78659 79857
4th Prize Rs.200/-
1124 1522 1941 4235 5101 5547 5826
6815 7557 8697
5th Prize Rs.100/-
0332 0426 1993 4162 5440 6004 6404
7013 8106 9083
6th Prize Rs.50/-
0119 0908 1940 3975 6401 7577 9415
0141 0910 1951 4452 6415 7804 9494
0229 0941 2290 4455 6592 7942 9575
0287 1024 2320 4539 6604 8095 9581
0295 1098 2362 4574 6869 8252 9592
0392 1169 2521 4718 6898 8452 9648
0419 1367 2815 4891 6977 8499 9759
0563 1427 3049 4943 7149 8556 9834
0585 1514 3369 4985 7152 8654 9879
0674 1531 3386 4990 7153 8731 9920
0692 1615 3577 5596 7154 8824
0747 1741 3672 5690 7181 8894
0873 1794 3703 5765 7399 8940
0893 1867 3737 6013 7432 9126
0900 1908 3856 6189 7559 9216

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 875631
2nd Prize Rs.7000/- 92819
3rd Prize Rs.3500/-
07631 10912 14384 17914 40621
47712 65429 66649 73078 83444
4th Prize Rs.200/-
2172 3100 5053 5087 5130 5288 5908
7259 8084 9689
5th Prize Rs.100/-
0850 1046 1922 3402 4966 5621 5755
7819 8028 9839
6th Prize Rs.50/-
0055 1631 2496 4213 5407 7158 8786
0056 1662 2509 4281 5434 7224 9132
0103 1717 2594 4283 5440 7228 9165
0234 1726 2624 4333 5544 7284 9231
0386 1734 3287 4385 5722 7445 9304
0490 1735 3429 4517 5745 7515 9394
0624 1802 3456 4703 5771 7749 9477
0682 1814 3572 4832 5976 8074 9647
0785 1931 3760 4964 6011 8182 9824
0901 1980 3840 5008 6422 8368 9872
0970 2002 3890 5011 6531 8374
1117 2079 3990 5093 6667 8377
1174 2105 4005 5203 6781 8495
1348 2165 4058 5322 6798 8527
1448 2284 4066 5401 7123 8675

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 924845
2nd Prize Rs.7000/- 02822
3rd Prize Rs.3500/-
21288 56834 60356 67447 74589
82008 82171 91970 95186 97086
4th Prize Rs.200/-
3167 3647 3750 3756 4676 5174 6754
8619 9234 9847
5th Prize Rs.100/-
0403 0830 2243 3751 4199 5857 6583
8295 8925 9763
6th Prize Rs.50/-
0165 1745 2942 4207 5345 7225 9191
0174 1776 2975 4220 5662 7270 9316
0457 2072 3030 4374 5694 7278 9418
0494 2099 3084 4408 5715 7322 9655
0594 2190 3101 4471 5800 7355 9688
0606 2241 3130 4570 6010 7597 9703
0675 2285 3322 4672 6162 7943 9768
0827 2317 3503 4749 6282 7949 9881
1013 2353 3556 4771 6307 8112 9899
1040 2375 3616 4914 6316 8366 9989
1053 2452 3617 5065 6523 8712
1173 2474 3645 5095 6555 9106
1377 2545 3761 5142 6729 9111
1661 2642 4015 5265 7044 9112
1734 2647 4082 5339 7205 9149

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 316897
2nd Prize Rs.7000/- 85462
3rd Prize Rs.3500/-
34055 35978 36693 46613 52625
53713 60591 68723 70463 94036
4th Prize Rs.200/-
0109 1402 1712 1941 2138 4601 4776
5587 7873 8123
5th Prize Rs.100/-
1709 4044 4536 4604 4840 5125 5823
7317 7709 8048
6th Prize Rs.50/-
0072 1297 2409 4891 6318 7758 8973
0214 1299 2462 4926 6417 7849 9021
0217 1365 2815 5152 6433 7879 9208
0369 1699 3043 5160 6596 7970 9253
0422 1725 3084 5177 6636 8004 9264
0563 1745 3208 5220 6815 8015 9403
0764 1786 3489 5397 6915 8108 9560
0785 1804 3490 5667 6934 8251 9578
0798 1805 3925 5689 7220 8404 9619
0810 1841 4108 5900 7294 8434 9830
0825 1921 4167 5924 7373 8501
0872 2066 4264 5959 7381 8554
0938 2098 4749 5960 7491 8730
1031 2237 4859 6032 7503 8742
1054 2263 4877 6139 7511 8816

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 198964
2nd Prize Rs.7000/- 07077
3rd Prize Rs.3500/-
10304 10361 18900 34576 46753
47019 64544 71232 76337 90382
4th Prize Rs.200/-
2213 2260 2606 2954 3501 4098 5483
6797 9500 9860
5th Prize Rs.100/-
0233 0572 1447 3141 3403 3577 4143
7999 9153 9851
6th Prize Rs.50/-
0115 1392 2680 4585 6485 8087 9345
0170 1543 2714 4741 6507 8091 9391
0210 1605 2759 4829 6577 8097 9451
0358 1626 2822 5106 6711 8123 9494
0365 1713 2837 5190 6872 8152 9546
0456 1873 2903 5245 6931 8273 9563
0511 1912 2961 5562 6985 8525 9647
0625 1986 2979 5858 7004 8618 9772
0681 2011 2987 5895 7270 8686 9897
0725 2226 3197 5934 7368 8783 9982
0750 2265 3323 5965 7552 8922
0988 2365 3427 6066 7615 8936
1080 2484 3557 6126 7631 8969
1144 2566 3924 6224 7698 8985
1337 2629 4161 6394 7749 9154

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 434251
2nd Prize Rs.7000/- 44595
3rd Prize Rs.3500/-
01802 09679 11904 57758 70873
71168 81575 85851 87265 93270
4th Prize Rs.200/-
4489 5390 5500 5746 6362 7231 8112
8347 8875 9848
5th Prize Rs.100/-
0006 1275 2223 2977 3042 4147 4894
6275 8116 9633
6th Prize Rs.50/-
0072 1640 2794 4491 6132 7957 9051
0128 1669 2809 4567 6284 7960 9105
0326 1818 2870 4773 6380 7989 9545
0354 2134 3013 4945 6664 8144 9566
0465 2233 3049 4997 6773 8199 9710
0635 2296 3086 5005 7076 8261 9760
0671 2376 3374 5198 7208 8358 9832
0795 2445 3509 5228 7224 8487 9926
1081 2479 3730 5379 7359 8618 9955
1120 2490 3762 5484 7458 8636 9978
1218 2559 3802 5497 7459 8686
1299 2640 3999 5574 7602 8781
1359 2648 4148 5688 7735 8808
1465 2652 4194 5880 7805 8954
1612 2654 4263 6049 7889 9005

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 253734
2nd Prize Rs.7000/- 54839
3rd Prize Rs.3500/-
01441 03189 06549 17048 25779
35157 46853 55974 71338 92023
4th Prize Rs.200/-
0626 3718 5061 7593 7854 8166 8210
8491 9260 9389
5th Prize Rs.100/-
1206 1678 2892 3191 3830 3862 4731
4875 7555 9678
6th Prize Rs.50/-
0192 1173 2409 3731 5599 7274 8945
0212 1275 2536 3851 5605 7371 8950
0270 1529 2714 4520 5773 7381 8992
0379 1543 2834 4548 5875 7416 9115
0503 1562 2943 4684 5967 7492 9203
0553 1605 2984 4749 6077 7998 9427
0575 1950 2991 5000 6084 8244 9559
0583 2101 3043 5092 6126 8302 9671
0588 2127 3276 5205 6325 8521 9691
0608 2138 3304 5213 6476 8585 9874
0609 2248 3407 5218 6656 8723
0669 2251 3515 5233 6676 8737
0845 2347 3559 5399 6679 8812
0929 2366 3574 5430 6782 8844
1103 2380 3714 5466 7016 8936

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 348867
2nd Prize Rs.7000/- 73428
3rd Prize Rs.3500/-
07409 24022 27811 40533 41696
52066 57074 74175 76192 86118
4th Prize Rs.200/-
0044 1835 2264 3322 5539 7032 7727
8342 9773 9790
5th Prize Rs.100/-
1093 2491 2501 4347 4543 4830 5444
5866 6806 8094
6th Prize Rs.50/-
0069 1109 2826 4171 6016 7857 9092
0127 1178 2979 4184 6019 7912 9145
0185 1223 3040 4316 6191 7968 9253
0193 1390 3073 4371 6215 8065 9277
0282 1844 3249 4388 6294 8118 9386
0364 1918 3371 4895 6436 8127 9409
0383 1932 3581 5067 6475 8183 9446
0393 1979 3618 5169 6689 8263 9494
0496 2440 3637 5230 6850 8315 9733
0549 2441 3711 5503 6870 8472 9980
0669 2488 3714 5635 7129 8523
0671 2492 3720 5653 7370 8625
0822 2534 3818 5675 7516 8739
0965 2558 3821 5876 7714 8851
1090 2560 3940 5882 7844 8928

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 831546
2nd Prize Rs.7000/- 24237
3rd Prize Rs.3500/-
13594 14569 24746 35561 39561
43957 45370 69348 83625 95644
4th Prize Rs.200/-
3161 4108 4859 6053 7063 7309 7554
8141 8281 9777
5th Prize Rs.100/-
0417 2216 3139 5136 5585 6255 7304
8291 8807 9942
6th Prize Rs.50/-
0009 1628 2961 4701 6034 7319 8626
0155 1634 2977 4785 6042 7340 8805
0270 1656 2989 4855 6056 7450 8870
0542 1740 3005 4861 6104 7479 8949
0709 1821 3070 4948 6115 7489 8978
0934 1842 3244 5038 6149 7516 9049
0983 1853 3249 5424 6281 7520 9166
1067 2020 3584 5447 6641 7563 9274
1325 2028 3650 5532 6654 7630 9604
1333 2058 3692 5695 6702 7704 9726
1344 2133 3780 5746 6703 7801
1357 2164 3897 5787 6737 8164
1465 2286 4092 5833 6878 8254
1499 2511 4297 5891 6929 8332
1618 2746 4392 5944 7121 8364

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 685379
2nd Prize Rs.7000/- 96453
3rd Prize Rs.3500/-
18566 24576 24703 35143 49789
52343 74228 83752 84561 94648
4th Prize Rs.200/-
0258 0399 2094 4143 4712 5683 6372
7967 8863 9281
5th Prize Rs.100/-
0469 2377 2899 3068 3781 4614 4678
5913 5927 7703
6th Prize Rs.50/-
0086 2265 3648 5428 6739 8174 9109
0490 2287 3698 5473 6829 8240 9132
0711 2336 3751 5474 7139 8308 9381
0775 2385 3883 5977 7151 8386 9388
0800 2480 3901 6061 7196 8493 9450
1198 2870 3976 6070 7218 8517 9593
1282 3049 4026 6144 7244 8658 9600
1762 3069 4219 6311 7265 8717 9754
1828 3242 4350 6472 7305 8725 9781
1839 3292 4539 6479 7350 8749 9853
1850 3378 4871 6483 7541 8810
2081 3404 4967 6485 7565 8821
2083 3417 5147 6526 7577 8935
2154 3534 5181 6666 7585 8939
2222 3614 5225 6707 7900 9026

# ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్యశాఖలో ఇప్పటికే పలు సంస్కరణలు చేసింది.తాజాగా వైద్య ఆర్యోశాఖలో నియామకాలకోసం ప్రత్యేకంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎపిఎంఎస్ఆర్‌బీ) ఏర్పాటు చేసింది.ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర,జోనల్,జిల్లా స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖలో పోస్టుల భర్తీకి కొత్తగా ఎపిఎంఎస్ఆర్‌బీని ఏర్పాటు చేసారు.17 పోస్టులతో బోర్డును ప్రభుత్వం ఈ బోర్డును ఏర్పాటు చేసింది.బోర్డుకు చైర్మన్‌గా వైద్య,ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.మెంబర్ సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి, మెంబర్‌గా వైద్య,ఆరోగ్య శాఖ నుంచి జెడీ(అడ్మిన్) స్థాయి అధికారిని ప్రభుత్వం నియమించింది.ఇప్పటి వరకు వైద్యులు, నర్సులు,పారా మెడికల్ సిబ్బంది నియామకంలో రాష్ట్ర,జోనల్, జిల్లాస్థాయి అధికారులకు వెసులుబాటు కల్పిస్తూ ఎపి మెడికల్ సర్వీస్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.బోర్డు ఏర్పాటుతో హెచ్‌వోడి,జోనల్, జిల్లా స్దాయి ఆస్పత్రులపూ మరింత దృష్టిని కేంద్రీకరించే వీలుంటుంది.ఎప్పుడు ఎర్పడిన ఖాళీలను అప్పుడే నియమించేలా ఇప్పటికే సీఎం జగన్ ఆదేశాలిచ్చారు.అందుకు అనుగుణంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూటమెంట్‌బోర్డు ఏర్పాటు చేసారు.

# దేశానికి విద్యావంతుడైన ప్రధాని కావాలి

## మోడీనుద్దేశిస్తూ కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు

**భోపాల్, మార్చి 15:** ప్రధాని మోడీనుద్దేశిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశానికి చదువుకున్న ప్రధాని కావాలని కేజ్రీవాల్ అన్నారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ర్యాలీలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సిసోడియాను జైలుకు పంపిన రోజే ఈ దేశానికి విద్య ప్రాధాన్యత తెలిసిన వ్యక్తి ప్రధాని కావాల్సి న అవసరమున్నదని భావించానన్నారు. మధ్యప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తాము అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌ల్లో వాటిని అమలు చేస్తున్నామని తెలిపారు. కేజ్రీవాల్‌తోపాటు పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్‌కు 45 యేళ్లు, బిజెపికి 30 యేళ్లు పాలించే అవకాశమిచ్చారు. తమ పార్టీకి ఓ అవకాశమివ్వాలని కేజ్రీవాల్ కోరారు. ఈ యేడాది చివరన మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. జైలుకు వెళ్లిన తమ మంత్రుల్లో ఒకరు ఢిల్లీలో విద్య కోసం, మరొకరు వైద్యం కోసం కృషి చేశారని కేజ్రీవాల్ అన్నారు. కరోనా సమయంలో ప్లేట్లు వాయించాలని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ..కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తి తక్కువ విద్యావంతుడు కావడం వల్లే ప్రజలకు అలాంటి సూచన చేశారని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. అందుకే తాను విద్యావంతుడైన ప్రధాని అవసరాన్ని చెబుతున్నానన్నారు.

# వృద్ధిరేటు 16.2 శాతం

ణాలు గణనీయంగా తగ్గాయన్నారు. వైఎస్సా ర్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి భారీ కేటాయింపులు,మౌలిక సదుపాయాల కోసం జగనన్న కాలనీలకు రూ.,32,900కోట్లు కేటాయించారు రైతు భరోసా కోసంరూ.27,063కోట్లు కేటాయించారు.పంటల బీమాకు రూ.6,872కోట్లు కేటాయించారు.ప్రతి నెలా ఒకటో తేదిన వైఎస్సా ర్ ఫింఛన్ కానుక కింద ప్రతి నెల 64,45లక్షల మందికి రూ.66,828.,79 కోట్లు పెన్ష న్ పంపిణీకి కేటాయించారు. .వైఎస్సా ర్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీకి కేటాయించారు, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలుకు కేటాయించారు.జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీకి కేటాయించారు.15.14 లక్షల ఎస్సీ 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ కింద200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామన్నారు. శాసనసభలో రేపు ఆర్థిక ప్రణాళికను ఆర్ధిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ ప్రవేశపెడతారు.ప్రభుత్వం బడ్జెట్‌లోసంక్షేమంతో పాటు వ్యవసాయం, విద్య,వైద్యరంగాలకు ప్రాధాన్యత ఉంటుందంటున్నారు. సిఎం జగన్‌కు ఇది పూర్తి స్దాయి చివరి బడ్జెట్ కావడంతో 2.60లక్షల కోట్లు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.ఈ సారి బడ్టెట్‌లో జీఎస్‌సీ ప్రస్తావన కీలకం కానున్నది,ఈ సామాజిక ఆర్థిక సర్వే కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డి,సిఎస్ జవహర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 1,610 పోస్టుల భర్తీ

ప్రభుత్వం వైద్యాన్ని ప్రజల ముగింటకు తీసుకుని వెళ్లే క్రమంలో 10వేల వరకు విలేజీ క్లినిక్ వ్యవస్థను తీసుకుని వస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టును అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటి వలన వైద్యసేవలు ఇంటికి సమీపంలోనే అందుబాటులోకి వస్తాయి,ఈ క్రమంలో వ్యవస్థలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అదనపు పోస్టులను భర్తీ చేస్తోంది.

## వారం - వర్జ్యం

**16-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
నవమి మ.01-04; పూర్వాషాఢ రా.01-44
వర్జ్యం మ.12-13 ల 01-43
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రత్యర్థుల వల్ల సమస్యలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగులకు శుభ యోగం.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేయలేరు.

**సింహం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం వృద్ధి.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. దేశ సంచారం చేస్తారు.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## 17న మెట్లోత్సవం
### 18న సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్త ప్రతినిధి:** తాళ్ళపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతి వేడుకల సందర్భంగా తాళ్ళపాక, తిరుమల, తిరుపతిలో జరగనున్న కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికలను బుధవారం టిటిడి పరిపాలన భవనంలో ఆవిష్కరించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాలరావు, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణ శర్మ పాల్గొన్నారు. ఈనెల 18వతేదీ నుంచి 1వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో 17వతేదీ శుక్రవారం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద ఉదయం 6గంటలకు మెట్లోత్సవం జరుగుతుంది. 18వతేదీ శనివారం సాయంత్రం తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో కళాకారులతో "సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం"నిర్వహిస్తారు. తిరుపతిలోని అన్నమాచార్యకళామందిరంలో 18న సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం, 19నుంచి 21వరకు సాహితీసదస్సులు, సాయంత్రం సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. 18నుంచి 21వరకు తాళ్ళపాకలోని ధ్యానమందిరం, 108అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం 6.30 గంటల నుంచి 9.30గంటల వరకు సంగీతం, హరికథ కార్యక్రమాలు జరగనున్నాయి.

## కాపు యువతను రెచ్చగొట్టి లబ్ధిని పొందాలనే భ్రమలో పవన్
### -పేర్ని నాని

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు యువతకు రెచ్చగొట్టి లబ్దిని పొందాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ భ్రమలో ఉన్నారని ఏపీ సమాచార శాఖ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు.బందరులో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో ఆయన ఏమీ మాట్లాడారో ఆలోచిస్తే ఆయన ఉద్దేశం ఏమిటో అర్ధమైందన్నారు. పవన్ నిన్నా మొన్నటి దాకా తనకు కులం లేదంటూ చెప్పుకొచ్చారన్నారు.ఇప్పుడు ప్రత్యేకించి జెఎస్పీ ఆవిర్భావ సభలో కాపుకులాలను రెచ్చగొట్టే స్థితికి ప్రయత్నాన్ని విపరీతం చేసారని ఆరోపించారు. కాపులను చంద్రబాబుకు ఊడిగం చేయమని పరోక్షంగా చెప్పారన్నారు.అందరు ఏకమైనా తమ వైకాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేరన్నారు.,బీసీ కార్పోరేషన్లు ఏర్పాటును ఆయన తప్పుపట్టారన్నారు.పలు కులాల పేర్లు పలు పర్యాయాలు ఎత్తారన్నారు.ఆయన ఎవ్వరికి ఏమీ చేయడం లేదంటూ ప్రస్తావించిన కులాలన్నింటికి అండగా ఉందన్నారు.తమను సీఎం జగన్‌కు బానిసలన్నట్లు పవన్ మాట్లాడారన్నారు.ఆయన చంద్రబాబుకు ఊడిగం చేస్తున్నారా? అని ప్రశ్నించారన్నారు. కాపులకు జగన్ అండగా నిలబడ్డారన్నారు. 60శాతం కాపులు జగన్‌తోనే ఉన్నారన్నారు.

## పద్మావతి ఆలయంలో శాస్త్రోక్తంగా క్షీరాధివాసం

**తిరుమల, మార్చి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** చెన్నైనగరంలోని జిఎన్‌చెట్టి వీధిలో నూతనంగా నిర్మించిన పద్మావతి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకంకార్యక్రమాల్లో భాగంగా బుధవారం సాయంత్రం క్షీరాధివాసం జరిపించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి విశేష అభిషేకాలు చేశారు. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

# తీరని రిఫండ్ బెంగ!
## గది ఖాళీచేసి 21రోజులు కావస్తున్నా జమకాని నగదు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులు బసచేసే 50,100 రూపాయలు అద్దె గదులనుంచి ప్రముఖులు వసతిపొందే 6,800రూపాయలు అద్దెగదుల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం కాషన్ డిపాజిట్ రూపంలో భక్తుల నుంచి డిజిటల్ పేమెంట్స్‌రూపంలో నగదు స్వీకరిస్తోంది. ఈ నగదును గదిపొందిన భక్తులు తిరిగి ఖాళీచేసిన 48గంటల్లోపే డిపాజిట్ మొత్తం భక్తులఖాతాల్లోకి జమకావాలి. అయితే ఈ కాషన్‌డిపాజిట్ విధానం పునరుద్దరణ జరిగినప్పటినుంచి భక్తులకు డిపాజిట్ నగదు తిరిగి సకాలంలో జమకావడంలేదనే ఆరోపణలు, ఫిర్యాదులు అధికశాతం భక్తుల నుంచి వినిపిస్తోంది. 50,100 రూపాయలు అద్దె గదులకు సంబంధించి టిటిడి 500 రూపాయలు కాషన్ డిపాజిట్ వసూలుచేస్తుంది. ఆ పై అద్దెఉన్న గదులకు అంతే సమానంగా డిపాజిట్ స్వీకరిస్తుంది. గదిని ఖాళీ చేసిన సమయంలో భక్తులకు 48గంటల్లో ఈ డిపాజిట్ జమకావాలి. అయితే నెలరోజులు కావస్తున్నా భక్తుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం గతనెల 25న తిరుమలకు వచ్చారు. గదిని పొందారు. ఆ గదిని 26వతేదీ మధ్యాహ్నం ఖాళీచేసి వెళ్లారు. అయితే వీరికి ఇప్పటివరకు కాషన్‌డిపాజిట్ నగదు జమకాలేదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చాలామంది భక్తులకు రెండువారాలు అయినా డిపాజిట్ తిరిగి జమకాలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు వసతి కోసం బుక్‌చేసుకున్న గదులకు సంబంధించి నగదు రీఫండ్ విషయంలో భక్తులు అయోమయం చెందుతున్నారు. సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పనలో పెద్దపీట వేస్తున్నా, తిరుమలేశుని దర్శనాలు సులభతరం చేసినా గదులు పొందిన భక్తులు డిపాజిట్ నగదు రీఫండ్‌కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందని అధికశాతంమంది భక్తులు చెబుతున్నారు. భక్తులు గదులు ఖాళీచేసిన 48గంటల్లో వారివారి బ్యాంకు ఖాతాల్లోకి (గదుల కోసం డిజిటల్ పేమెంట్స్ చేసిన ఏటిఎం (డెబిట్/క్రెడిట్‌కార్డు)కార్డు దారుల అకౌంట్‌కు నగదు జమ చేయబడుతుందని అధికారుల వివరణ. గదులు పొందిన భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నాక 24గంటల్లో గదులు ఖాళీచేయడం జరుగుతుంది. 50,100,250 రూపాయలు గదుల అద్దెకు 500 రూపాయలు డిపాజిట్ స్వీకరిస్తుంటారు. ఈ డిపాజిట్‌ను గది ఖాళీచేసిన 48గంటల్లో సంబంధిత భక్తులకు తిరిగి జమచేయాలి. అయితే చాలావరకు భక్తులకు తక్కువ మొత్తంలో డిపాజిట్ నగదు కూడా వారంరోజులు , ఆపై రెండు వారాలు సమయం కూడా పడుతుందని భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. భక్తులకు వీలైనంత త్వరగా డిపాజిట్ నగదు తిరిగి జమచేసేలా చూడాలని భక్తులు టిటిడిని కోరుతున్నారు.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుండటంతో గెలుపు ఎవరిదన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి 49 మంది ఎన్నికల బరిలో నిలిచారు. 6 జిల్లాల పరిధిలో 2,44,307 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి 24 టేబుళ్లను అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు బరిలో నిలవగా 25,884 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా కౌంటింగ్ కోసం 14 టేబుళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 25, 884 మంది ఓటు హక్కు వినియోగించుకోవంతో గురువారం సాయంత్రం లోపు మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరైనా గెలిచారా లేదా అన్నది నిర్ణయం తేలే అవకాశం ఉంది. ఒకవేళ 50 శాతం ఓట్లు రాకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ మొదలైనప్పటికీ ఒకరోజులోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం తేలనుంది. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2 నుంచి 3 రోజులు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అయితే పట్టభద్రులు స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డితో పాటు, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డిల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో రెండో ప్రాధాన్యత ఓట్లు గెలుపు ఓటములు నిర్ణయించే పరిస్థితి ఉండటంతో ప్రస్తుతం నిర్వహించిన ఎన్నికల్లో అభ్యర్థులు ముందుగా కేవలం మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎవరికి వారు తామే గెలుపొందుతామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘంగా జరిగే ఓట్ల లెక్కింపునకు సిబ్బందిని మూడు బ్యాచులుగా నియమించి నిరంతరాయంగా కౌంటింగ్ నిర్వహించేలా దాదాపు 400 మంది సిబ్బందిని పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు రెండు బ్యాచులను ఏర్పాటు చేసి 167 మంది సిబ్బందిని కౌంటింగ్ కోసం నియమించారు.

# ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దు

### లక్ష్యం చేరుకోవాలంటే ఇష్టంఉండాలి
### మీ తలరాతను మీరే రాసుకోండి
### ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ
### ఎఎన్‌యులో అకడమిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం


బుధవారం ఎఎన్‌యులో మాట్లాడుతున్న రామ్ గోపాల్ వర్మ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి15, ప్రభాతవార్త:** సంచలనాలకు కేంద్రబిందువుగా నిలిచే రామ్ గోపాల్ వర్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇచ్చిన సందేశాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. తన మాటలతో, సినిమాలతో, చర్చాగోష్టిలతో ప్రత్యేకతలను సంతరించుకుంటున్న తరుణంలో ఆర్‌జివి మాటలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అకడమిక్ ఎగ్జిబిషన్-2023ను బుధవారం ఆయన ముఖ్యఅతిధిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దని సూచించారు. యదార్థవంతంగా జీవించాలంటే ముందు కోరికలను అదుపు పెట్టుకోవాలని సూచించారు. కష్టం కంటే ఇష్టంతో చేసే పనిలో విజయాలు ఉంటాయని విద్యార్థులు నిత్యం పుస్తకాలతో చేసే కుస్తీతో కొంచెం ఇష్టం కూడా పెంచుకోవాలన్నారు. తనకు ఊహల్లో బ్రతకడం ఇష్టం ఉండదని, వాస్తవ జీవితాన్ని తాను అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ఇష్టం వచ్చిన విధంగా జీవించాలంటే తనకు నచ్చినట్లు ఉండటం ఉత్తమం అన్నారు. ఈక్రమంలో తన జీవితంలో ఓటమి గురించి ఎప్పటికీ భయపడలేదన్నారు. రామాయణం, ఇతిహాసం, మార్క్సిజం వంటి అంశాలపై తనదైన శైలిలో విద్యార్థులతో మాట్లాడారు. అపారమైన కోరికలను కలిగినవారు మోక్షం గురించి ఆలోచించరని అన్నారు. మీ తలరాతలను మీరే రాసుకోవాలని పేర్కొంటూ విద్యార్థులకు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసి ఆచార్య రాజశేఖర్ రామ్‌గోపాల్ వర్మను ఆధునిక తత్వవేత్తగా అభివర్ణించారు. తాను అనుకున్న విషయాలపట్ల సినిమాలు తీస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారన్నారు. సమాజ సంబంధ అంశాలపై ఎప్పటికప్పుడు స్పందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంలో 1984లో ఏఎన్‌యు అనుబంధ కళాశాలగా ఉన్న సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో పూర్తి చేసిన బి.టెక్ డిగ్రీ పట్టాను ఆర్‌జివికి అందజేశారు.

విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు చొరవచూపాలని దేశ ప్రగతిని ప్రపంచం నలువైపులా విస్తరించేయాలని విద్యార్థులకు సూచించారు. అకడమిక్ ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్య కె.మధుబాబు మాట్లాడుతూ మానవత్వ సంక్షేమం కోసం ప్రపంచశాస్త్రం అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో సృజనాత్మక ధోరణి విద్యార్థుల్లో పెంపొందించడమే ముఖ్యఉద్దేశ్యమన్నారు. సమసమాజ నిర్మాణానికి అవసరమైన ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల ఈ ఎగ్జిబిషన్‌కోసం 180 స్టాల్స్ ద్వారా 850 ప్రదర్శనలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రో-వీసి ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలకు ఇటువంటి కార్యక్రమాలు నెలవుగా నిలుస్తాయన్నారు. అ కార్యక్రమంలో ఆయా కమిటీల కన్వీనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె సంప్రదాయం

## ధార్మికతకు పెద్ద పీట
### చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు


నల్లగంగమ్మకు సారె అందిస్తున్న చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు

**శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి దక్షిణ భారత దేశంలో ఎక్కడ ఉత్సవాలు జరిగినా సారె అందించే సరికొత్త సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టినట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పట్టణంలోని బహదూరుపేట నల్లగంగమ్మ అలయం జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి సారె అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచభూత లింగాలు వెలసిన దివ్యక్షేత్రాలకు శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచిసారెను అందించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. గతంలో కేవలం ఆలయ పాలనకే పరిమిత మైనదని తాము గత మార్చి 1న బాధ్యతలు చేపట్టన తరువాత కొత్త సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో జరిగే మహోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి పట్టువస్త్రాలను, సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టామన్నారు. అంతేకాక పంచభూత లింగాల్లో ఒక్క వాయులింగేశ్వరుడు మాత్రమే అంధ్ర దేశంలో ఉందని మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో వెలసి ఉన్నాయన్నాయని గత ఏడాదిగా అక్కడ జరిగే ఉత్సవాలకు పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి అందించి ఈ దివ్యక్షేత్రం ప్రాశస్త్యంను ఇనుమడింపజేయటానికి తమ వంతు కృషి చేసామన్నారు.

**శక్తి ఆలయాలకూ సారె:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే కాకుండా తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న జాతరలకు సారె అందించే సంస్కృతి సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రముఖ శక్తి ఆలయాలకు సారె అందించటం వల్ల ధార్మికతను విస్తృపరచటానికి మార్గం సుగమం అయ్యిందన్నారు.తనకు ధార్మిక సేవను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందనీయులన్నారు. అంతేకాక తన ధార్మికతను గుర్తించి స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి పోరాడి తనకు చైర్మెన్‌గా పదవి అవకాశం కల్పించారన్నారు. ఆయనకు మంచిపేరు తీసుకురావటానికి రెండు శివరాత్రి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు నిర్వహింపజేసామన్నారు.నల్లగంగమ్మ ఆలయంలో సారెను అందించి మూలవిరాట్టుకు అలంకరింపజేసామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు వశిష్టశర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి, రమాప్రభ, లక్ష్మీ, ఆలయాధికారులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ దాము,సుదర్శనం రెడ్డి,నాగరాజులు పాల్గొని సారెను నల్లగంగమ్మ కమిటి చైర్మెన్ కంఠా రమేష్‌కుఅందజేసారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు స్వర్ణమూర్తి, పూల కృష్ణమూర్తి,నక్కా రాజేంద్ర, కొట్టే అనిల్ నరేష్,కొట్టే సత్యనారాయణ, పత్తిమణి తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 3నుంచి వెంకన్నకు వసంతోత్సవాలు
### 4న ఉదయం స్వర్ణరథం, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే నిత్య,వార,మాస,వార్షిక ఉత్సవ సేవల్లో అత్యంత విశిష్టమైన "వసంతోత్సవాలు" ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది రానున్న ఏప్రిల్ 3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంతమండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంతమండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతో కలసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు.

ఈ మూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ధ ప్రకృతి వనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేదిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాదపద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.



## వైఎస్సార్సీ కార్యాలయానికి న్యూఢిల్లీలో భూమి కేటాయించండి
### కేంద్రమంత్రి హార్‌దీప్ సింగ్ పూరీని కోరిన వైఎస్సార్సీ ఎంపీలు

**విశాఖపట్నం మార్చి 15, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నిర్మాణానికి న్యూఢిల్లీలో స్థలం కేటాయించాలని కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీని వైకాపా ఎంపీల బృందంకోరింది. రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి, లోక్‌సభ ఫ్లోర్‌లీడర్ మిథున్ రెడ్డి ఆధ్వరంలో ఏంపీ బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈమేరకు వినతిప్రతం అందించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, మాధవ్, బెల్లన చంద్రశేఖర్. బ్రహ్మానంద రెడ్డి, తలారి రంగయ్య తదితరులు ఉన్నారు. అలాగే విజయ సాయిరెడ్డి కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజుని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఎపికి సంబంధించి అనేక న్యాయపరమైన అంశాలపై చర్చించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను కేంద్రమంత్రికి అందించారు.

## శాసనమండలిలో ఎమ్మెల్సీల సంతాప తీర్మానం

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీల మృతికి శాసన మండలిలో శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ఆమోదం తెలిపి వారిని గుర్తు చేసుకునేందుకు సభ్యులకు అవకాశం కల్పించారు. టీడీపీకి చెందిన బచ్చుల అర్జునుడు, వైఎస్సార్సీకి చెందిన చల్లా భగీరథ రెడ్డిలు అకాల మృతి చెందడం సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం 10వ శాసనసభా వివరాలను సభ్యులుగా వివరించి శాసనమండలి కార్యక్రమాలను గురువారానికి వాయిదావేశారు.

**బలహీనవర్గాలు పెద్ద దిక్కును కోల్పోయారు: విప్ వరప్రసాద్**

పార్టీపరంగా టిడిపిలో ఉన్నప్పటికీ బచ్చుల అర్జునుడు బలహీన వర్గాల సమస్యలపై ముందుండే వారని ఆయన మృతి బలహీనవర్గాలకు తీరని లోటుగా ఎమ్మెల్సీ, విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. అదే విధంగా చల్లా భగీరథరెడ్డికి చాలా రాజకీయ భవిష్యత్తు ఉండేదని మరి ముఖ్యంగా వైఎస్సార్సీకి భగీరథరెడ్డి మరణం తీరని లోటు అని.. గొప్ప నాయకుడిని కోల్పోయామన్నారు.

## ఇంటర్ పరీక్ష రాస్తుండగా గర్భిణికి పురిటినొప్పులు
### ఆసుపత్రికి తరలించిన నిర్వాహకులు

**పార్వతీపురం, మార్చి 15, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియల్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరైన రెడ్డి దేవి అనే యువతికి పురిటి నొప్పులు వచ్చాయి. ఇది గమనించిన నిర్వాహకులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం పట్టణానికి చెందిన రెడ్డి దేవి అనే యువతి ఇంటర్ బైపీసీ చదివి వెటర్నరీలో శిక్షణ పొందింది. మళ్లీ దానికి సంబంధించిన కోర్సును అభ్యసిస్తోంది. ఈ నేపథ్యంలో ఇంటర్ పరీక్ష రాస్తుండగా కడుపులో నొప్పి వచ్చింది.

పరీక్షా కేంద్రం నిర్వాహకులు యువతిని 108 వాహనంలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. దేవికి వైద్యపరీక్షలు నిర్వహించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ వాగ్దేవి పురిటినొప్పులు ప్రారంభమైనట్లు నిర్ధారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమనే నిబంధనతో విద్యార్థులు ఉరకలు పరుగుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు రాసేవారిలో పెళ్లి అయిన మహిళలు కూడా ఉన్నారు. అయితే ఓ మహిళ 9 నెలల గర్భిణి పరీక్షకు హాజరైంది. పరీక్షా సమయానికి అందరినీ లోపలికి పంపారు. అంతా హడావుడిగా లోపలికి వెళ్లారు. ప్రశ్నాపత్రం తీసుకుని ప్రశాంతంగా పరీక్ష రాస్తున్న సమయంలో అనుకోకుండా ఆమెకు పురిటినొప్పులు రావడం మొదలయ్యాయి.

**అప్రమత్తమైన కళాశాల సిబ్బంది..**

పురిటి నొప్పులు రావడంతో దేవిని 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రి నుంచి తిరిగి పరీక్ష రాసేందుకు కళాశాలకు వెళదామనుకుంది. కానీ సూపరింటెండెంట్ వాగ్దేవి పరీక్షలు నిర్వహించి పురిటినొప్పులు ప్రారంభమైనట్టు నిర్ధారించారు. తక్షణమే ఆమెను ఆసుపత్రిలో జాయిన్ చేయాలని చెప్పారు. ఆమెతో పాటు భర్త జనసేన నాయకుడు కరుణకూడా వెంటే ఉండగా వైద్య సిబ్బంది చెప్పినట్లు ఆమెను దగ్గరుండి ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో మహిళా పోలీసు, వైద్య సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

వార్త

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కానీ గమ్యాలు కావు.

-నెహ్రూ

# అధికార వికేంద్రీకరణే పరిష్కారం!

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలోకూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, విధులు, ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు చేశారు. రాజ్యాంగాన్ని కూడా సవరణ చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు అనేవి స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, నిధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారనే చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పెద్దలు పదేపదే చెప్పుకుంటున్నారు. ఎన్నోకమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్చి పటిష్టమైన సిఫారసు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారు. పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుపెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి ఎదిగిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం బాధాకరం. పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ కూడా ఎంతో ప్రాధాన్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒకప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత మన నేతలు కూడా ఆ వైపు దృష్టిపెట్టారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో యూనిట్‌గా ఏర్పాటుచేసి సామాజిక అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలం జరిగిన తర్వాత ఇవి ఏమేరకు లక్ష్య సాధనలో ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని వేశారు. ఆ బృందం దేశంలోని అనేక ప్రాంతాలు పర్యటించి సమగ్రంగా పరిశీలించిన అనంతరం 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలుచేసింది. ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామ పంచాయతీల చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు అధ్యయనాలు, నివేదికలను అందించాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలన్న ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30 తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలని కొత్త పదవులు సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచులు, మండల అధ్యక్షులుండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో? అసలు వారు ఏమి చేయాలో ప్రజలకే కాదు వారికి కూడా రెండున్నర దశాబ్దాలు దాటిపోయినా తెలియకుండాపోయింది. ఇది ఓవర్లాపింగ్ అవుతుందని ఎంతమంది చెప్పినా ఆనాటిపాలకుల తలకెక్కలేదు. ఇక 73వ రాజ్యాంగసవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు కేటాయించడానికి చేతులు రావడం లేదు. మరొకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, వనరుల రక్షణసమితులు అంటూ పంచాయతీలకుసమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. రాజ్యాంగం ప్రకారం వారికి కేటాయించిన 29 శాఖలకు సంబంధించి విధులు, నిధులు అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఇన్నేళ్లయినా ఇప్పటికీ అందులో సగం శాఖలకు సంబంధించి నిధులు, విధులు, అధికారాలు అప్పగించలేదనే చెప్పొచ్చు. అప్పగించిన వాటిలో కూడా చాలావరకు కాగితాలకే పరిమితమయ్యాయి. ఫలితంగా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని నిధులు కేటాయించలేకపోతున్నారు. నిధుల కొరత సర్పంచులను అడుగుముందుకు వేయలేకుండా చేస్తున్నది. తాము పుట్టిన, పెరిగిన గ్రామానికి ఎంతో చేయాలనే తపన, ఆరాటంతో సర్పంచుగా ఎన్నికై, అప్పులు చేసి అభివృద్ధిపనులు చేపట్టి బిల్లులురాక, వడ్డీతోసహా అప్పులు చెల్లించాలనే ఒత్తిడులు పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయంటే ప్రజాస్వామ్యవాదులంతా ఆలోచించాల్సిన తరుణమిది.

అసూయతో అలమటిస్తున్నప్పటికీ, అభినందించడం తప్ప మార్గాంతరం లేని పరిస్థితిని కల్పించడమే అసాధారణ ప్రతిభకు చిహ్నం.



రోష్ షోకాల్డ్

ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు



### వెకిలి వ్యాఖ్యలు తగదు!

రాష్ట్రమంత్రి దాడిశెట్టి రాజాగారు కాపులు, బిసిలు చంద్రబాబు పల్లకి మోయాలాలని వ్యాఖ్యానించడం సరికాదు. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయపార్టీ. ఆ పార్టీ విధానాలు నచ్చిన వారు వారికి మద్దతు ఇస్తారు. అలాగే నచ్చనివారు వ్యతిరేకిస్తారు. ఇక్కడ పల్లకీలు మోయడం ఏమిటి? అంటే దాడిశెట్టి రాజా జగన్ మోహన్‌రెడ్డి పల్లకీ మోస్తున్నారా? తునిలో రాజాకి ఓట్లు వేసినవారు రాజాపల్లకి మోస్తున్నారా? ప్రజలకు చేసింది ఏమీ లేక, ఇలా చచ్చు, పుచ్చు వ్యాఖ్యలతో ప్రజల్లో మరింత అభాసుపాలవుతున్నారు. ప్రజలు తగిన సమయంలో తప్పక గుణపాఠం చెబుతారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశోధనలకు విద్యార్థులు దూరం

ఉన్నత విద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్యక్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లంచేస్తుంది. పిహెచ్‌డి చేసినవారికి సరైనఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈకోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలోఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడం గొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలామండిపోవడానికి గత ప్రభుత్వాలతీరే కారణమని ప్రధానినరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని, ఇప్పుడుదేశంలోని మధ్యతరగతి ప్రజలుభారం మోయాల్సి వస్తోందని ఆయన అన్నారు. మరి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

### తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును కోరుతూ ఎన్నో ఏళ్లుగా తమతమ వ్యాపారాలను, కుటుంబాలను పక్కన పెట్టి అనేక ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి అక్రమ కేసులు, బైండోవర్స్‌అయిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. జార్ఖండ్‌రాష్ట్ర ఏర్పాటుకోసం ఉద్యమించిన ఉద్యమకారులను జార్ఖండ్‌ప్రభుత్వం గుర్తించిసముచిత స్థానం కల్పించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం కూడా అలాగే గుర్తించి ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించాలి.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### వారసత్వం లేనిదెక్కడ?

తమతండ్రుల ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలామంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికి కూడా నెహ్రూ కుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అంబులెన్సుల నిర్వహణ లోపభూయిష్టం!

రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలు నానాటికీ తీసికట్టుగా ఉంటున్నాయి. వాహనాలు మరమ్మతులకు నోచుకోక, నిర్వహణ సరిగా లేక మూలన పడుతున్నాయి. ప్రమాదాలకు లోనైనవారు వాహనాలు సమయానికి రాక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అంబులెన్స్ సిబ్బందికి వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వని దుస్థితి నెలకొంది. పాలకుల ప్రచారఆర్భాటంతప్పితే క్షేత్రస్థాయిలో సేవలుపూర్తిగా క్షీణించాయి. అసమర్థ, అవగాహనారాహిత్య పాలనతో ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను ప్రభుత్వాలు కల్పించినప్పుడే ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రోడ్డు ప్రమాదాలకు కారకులెవరు?

ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు.

మోటె చిరంజీవి

అతివేగం హానికరం. భద్రతా నియమాలు పాటించు భరోసాగా జీవించు. ఏంటి కొటేషన్లు చెబుతున్నారు అనుకుంటున్నారా? రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ మాట చెప్పవలసి వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో 13 లక్షలమంది చనిపోతుంటే, అయిదు కోట్లమంది క్షతగాత్రులవుతున్నారు. ప్రతి మూడు నిమిషాలకో మరణం జరుగుతోంది. ప్రపంచంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగే దేశం మనదే. ప్రగతి భాగ్యరేఖలైన రహదారులు ప్రతిరోజూ నెత్తురోడ్డుతున్న దేశం మనది. దేశీయ రహదారుల పొడవు 47లక్షల కిలోమీటర్లు. 27 శాతానికిపైగా రోడ్డు ప్రమాదాలు నేషనల్‌హైవేల మీదనే నమోదవుతున్నాయి. రోజుకు పాతికమంది పద్దెనిమిదేళ్లలోపు పిల్లలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న దేశం మనది. రహదారి ప్రమాదాలు, రహదారి మీద సంభవించే ప్రమాదాలను రహదారి ప్రమాదాలు అంటారు. రహదారి ప్రమాదాలలో సాధారణంగా వాహనాలు ఒక దానికొకటిగాని, లేదా రహదారి మీద నడిచే పాదాచారుల్ని లేదా జంతువుల్ని ఢీకొట్టడం ద్వారా జరుగుతున్నాయి. రహదారి ప్రమాదాల వలన రహదారి మీద ప్రయాణించే ప్రయాణికులకు, జంతువులకు గాయాలు, కొన్ని సందర్భాలలో మరణాలు సంభవిస్తాయి. వాహనాలకు నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయి. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడటం, హెల్మెట్ ధరించకపోవడం, సైలెన్సర్లు తీసేసి భారీ శబ్దంతో హారన్‌లు మోగించుకుంటూ ఆకతాయిల్లాగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ పోలీసులతో తగాదాకు దిగడం అలవాటైపోయింది. రహదార్లు బాగుండవు. సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా పనిచేయదు. పాదచారులకు కేటాయించిన ఫుట్‌పాత్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రమాదాలకు గురవుతున్నారు. కేంద్ర రోడ్డురవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ప్రతీ సంవత్సరం దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించి ఒక నివేదికని విడుదల చేస్తుంది. లేటెస్ట్ ఆక్సిడెంట్స్ ఇన్ ఇండియా 2019 రిపోర్టు ప్రకారం 2019 సంవత్సరంలో దేశం మొత్తంలో 4,49,002 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. గత పది సంవత్సరాలతో పోల్చుకుంటే 2019లోనే ఈ సంఖ్య తక్కువగా ఉంది. 2019లో 63 శాతం నుంచి 73 శాతం రోడ్డు ప్రమాదాలకు, అలాగే 62 శాతం నుంచి 70 శాతం రోడ్డు ప్రమాదాల మరణాలకు అతివేగం కారణం. 2020-2023 మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల మరణాల రేటు గతం కంటే మూడు శాతం నుండి ఐదు శాతం ఎక్కువ పెరిగింది. మద్యంసేవించి వాహనాలు నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, రెడ్‌లైట్ బ్రేక్ చేయడం, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ వినియోగం, మొదలైన ఇతర కారణాలు కూడా రోడ్ ఆక్సిడెంట్లకి దారి తీస్తున్నాయి. చాలా ప్రమాదాలు ర్యాష్ డ్రైవింగ్, మితిమీరిన వేగం వల్ల జరుగుతున్నాయి. పెరుగుతున్న జనాభా, వలసల కారణంగా నగరాల్లోని రోడ్లన్నీ వాహనాలతో దట్టంగా మారుతున్నాయి. ఇరుకైన రోడ్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల సమస్యపై ప్రభుత్వం తక్షణమే వ్యవహరిస్తుంది. అయినప్పటికీ టోల్ పెరుగుతూనే ఉంది. చాలా సందర్భాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వ్యక్తులే రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభం నుండి భారతదేశంలో రోడ్లు సరిగా వేయబడ్డాయి. హైవేలు, ప్రధాన రహదారులు మంచి నాణ్యతతో



ప్రమాదాలు సంభవించే అవకాశాలు నివారిస్తాయి. అయితే అసాధారణమైన సందర్భాల్లో, ఇతర వైఫల్యాల కారణంగా వాహనాలు మీడియన్‌లు లేదా డివైడర్‌లను ఢీకొట్టి ప్రాణాపాయంకలిగిస్తాయి. రోడ్డు ప్రమాదాల జరగడానికి మద్యం తాగి వాహనాలు నడపడం మరో కారణం. ఈ బాధ్యతారహిత పౌరులు ప్రమాదాలకు కారణం కావడమే కాదు అదే సమయంలో వారు దాని బారినపడుతున్నారు. అనుభవం లేని వాహనాలు నడిపేవారు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇవి కాకుండా మనదేశంలో జరుగుతున్న మొత్తం ప్రమాదాల్లో దాదాపుయాభైశాతం ర్యాష్ డ్రైవింగ్ వల్లనే జరుగుతున్నాయి. ఓవర్ స్పీడ్‌వేగం పరిమితులు దాటి వెళ్లడం ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం. రోడ్డు ప్రమాదాల్లో 70 శాతానికిపైగా మితిమీరిన వేగం వల్లే జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల వల్ల 65శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. రోడ్డు ప్రమాదాల మరణాలలో ఆరు శాతానికిపైగా క్రమశిక్షణారాహిత్యం కారణంగానే సంభవిస్తున్నాయి. డ్రైవర్ తన వాహనాన్ని తన సొంత లేన్‌లో ఉంచడం విఫలమైతే వారు ఇతర వాహనాలను ఢీకొట్టే ప్రమాదం ఉంది. జంపింగ్ రెడ్‌లైట్లు, ట్రాఫిక్ లైట్లు ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగ్గా నడిపించడంలో, ప్రమాదాలను నివారించడంలో సహాయపడతాయి. కొంతమంది డ్రైవర్లు, సమయం లేదా ఇంధనాన్ని ఆదా చేసేందుకు, ట్రాఫిక్ లైట్ ఎరువు రంగులో ఉన్నప్పటికీ, వారి, ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టి డ్రైవ్ చేస్తూనే ఉన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు మరో ప్రధాన కారణం. డ్రైవింగ్‌కు చాలా ఏకాగ్రత, శీఘ్ర ప్రతిచర్యలు అవసరం. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మన ఇంద్రియాలు, అభిజ్ఞా సామర్థ్యాలు మొద్దుబారిపోతాయి. ప్రాణాంతకమైన కారు ప్రమాదాలు జీవితకాల వైకల్యాలకు కారణమవుతాయి. మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేస్తారు. దీనివల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఏదైనా ఇతర కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. ఫోన్‌లో మాట్లాడడం వల్ల ప్రమాదాలు జరగడం ఖాయం. యేడాదికి 1,50,000 మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, రానున్న రోజుల్లో మరణాలను తగ్గిస్తామని బ్రెజీలియా కన్వెన్షన్ తీర్మానంపై భారత ప్రభుత్వం సంతకం చేసింది. మరణాలను తగ్గించడానికే ఎం.వియాక్ట్-1988 సవరణ బిల్లును ముందుకు తెచ్చామని చెప్తున్న కేంద్రప్రభుత్వం రోడ్డు భద్రతకు సంబంధించి ఏ ఒక్క చాప్టర్‌ను అందులో చేర్చలేదు. వ్యక్తిగత వాహనాల సంఖ్యతగ్గించడానికి ప్రధానంగా ప్రజారవాణా సంస్థను అభివృద్ధిచేయాలి. నిర్దిష్ట సమయాలలో ప్రజారవాణా వాహనాలను మాత్రమే అనుమతించాలి. రోడ్ల సామర్థ్యానికి తగినట్లుగానే వాహనాలను నియంత్రించాలి. హైవేలన్నింటిలో రోడ్ల విభజన అమలు చేయాలి. యూటర్న్‌లు, లింక్ రోడ్స్ వద్ద బోర్డులు, ఇండికేటర్లు ఏర్పాటు చేయాలి. డ్రైవర్లకు ఒత్తిడి తగ్గించడానికి అధిక పనిగంటల నుండి నియంత్రణ ఉండాలి. హైవేలలో ప్రతి వంద కిలోమీటర్లు హోటళ్ల, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రతా ప్రాధాన్యత, ట్రాఫిక్ రూల్స్‌ను ఐదవ తరగతి నుంచి పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు. ●

# నిర్బంధ శిబిరాలుగా మారుతున్న విద్యాలయాలు!

ఐ.పి.రావు

తల్లిదండ్రులు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించే నిమిత్తం ముక్కుపచ్చలారని వయసులోనే అనగా నిండా మూడు సంవత్సరాల వయస్సు నిండకుండానే ప్రైవేట్ పాఠశాలల్లో చేరిపిస్తూ, రెండు ఇంగ్లీష్ మాటలు, నాలుగు రైమ్స్ చెబుతుంటే మురిసిపోతూ వేలు, లక్షల రూపాయలు కడుతూ చాలా మంది తమ జీవితాలను గడుపుతున్నారు. అమ్మనాన్నల ప్రేమ, అనురాగానికి చిన్నతనం నుంచే దూరం అవుతూ, బాల్యం నుంచే మార్కులు, గ్రేడులే లక్ష్యంగా జీవిత ప్రయాణం కొనసాగుతోంది. ఇక ఉన్నత విద్య, ఇంటర్మీడియేట్ విద్య వచ్చే నాటికి రోజుల్లో దాదాపు పద్దెనిమిది గంటలపాటు రెగ్యులర్ సిలబస్‌తోపాటు, రకరకాల ప్రత్యేక పరీక్షలు పేరుతో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తారు. విద్యార్థుల మధ్య పోటీ మొదలవుతుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. అదే సమయంలో ఉపాధ్యాయుల ఒత్తిడి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చదువు అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అనగా ఒక వ్యక్తి శారీరక మానసిక ఆరోగ్యం మీద, పరిసరాల మీద ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో అభ్యసనా ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. ఈ విషయాలు అందరు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రహించాలి. ప్రస్తుతం చదువులు అన్ని మార్కులు, గ్రేడులే లక్ష్యంగా చేసుకుని సాగుతున్నాయి. దీనికోసమే చాలా మంది. పేద, మధ్యతరగతి ప్రజలు తమ ఆస్తులను సైతం అమ్ముకుని తమ పిల్లలను చదివిస్తున్నారు. ఈ పరిస్థితిని మంచి లాభసాటి వ్యాపారంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సొమ్ము చేసుకుంటున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలకు విరుద్ధంగా అనేక నూతన బ్రాంచ్‌లు, చిన్నచిన్న ఇరుకు గదుల్లో, నగరాలు, పట్టణాలు నడిబొడ్డున నెలకొల్పుతున్నారు. ఆటస్థలాలు లేని ప్రైవేట్ విద్యాసంస్థలు ఎన్నో కనబడుతుంటాయి. ఏ ప్రభుత్వాలు వచ్చినా, ఇటువంటి ప్రమాణాలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై సరైన చర్యలు తీసుకోవడం లేదు. అదే సమయంలో హాస్టల్లో చేరిపించడం వల్ల విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై దృష్టి సారించకుండా, విశ్రాంతి లేకుండా రోజంతా చదివించే పరిస్థితి నెలకొంది. ఇదే ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైనదిగా మారుతుంది. నిర్బంధంగా చదివించే పరిస్థితి ఏర్పడింది.



విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసం ఆనందం లేకపోవడం వల్ల తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. పోటీలు, ర్యాంకులు సాధన మధ్యే కొన్ని బాల్యజీవితాలు దుర్భరం అవుతున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, కేవలం డబ్బు సంపాదించడం కోసమే అన్న ధోరణి నుంచి బయటపడాలి. ర్యాంకులు, గ్రేడ్‌లు అనే భావన నుంచి బయటపడాలి. ప్యాకేజీలు చూసి మురిసిపోతున్నారు. ఇది ఏమాత్రం శ్రేయోస్కరం కాదు. ప్రైవేట్ విద్యాసంస్థలు, హాస్టల్ నిర్వహణపై తరచూ తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితిపై దృష్టి సారించాలి. ప్రభుత్వనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేవా? అని సరిచూడాలి. పాఠశాలలు, కళాశాలలు పనిగంటలు, పని దినాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అధికారులు కూడా నూతన ప్రైవేట్ విద్యాసంస్థలు మంజూరు చేసే సమయంలో తూ.చ తప్పకుండా నిబంధనలు పాటిస్తూ, అనుమతులు మంజూరు చేయాలి. విద్యావైద్య అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, జిల్లాశాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలి. దేశ భవిష్యత్తుకు యువతే ఆధారం. అటువంటి యువత విద్యాసంస్థల నుంచే ఉద్భవిస్తారు. కావున విద్యాలయాలు వికాసం కోసం పాటుపడేవిగా ఉండాలి కానీ విద్యార్థులకు నిర్బంధ నిలయాలుగా, జైళ్లగా ఉండరాదు. ఆత్మహత్యలకు నిలయాలుగా ప్రైవేట్ విద్యాసంస్థలు మారడం అత్యంత బాధాకరమైన విషయం. ఇదే సమయంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా తనిఖీలు నిర్వహించాలి. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఉండాలంటే విద్యాసంస్థలు యాజమాన్యాలు కూడా తగిన నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వాలు, అధికారులు సరైన చర్యలు చేపట్టాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, భవిష్యత్తుపై అత్యాశకు పోకుండా, వారి సామర్థ్యాన్ని బట్టి భవిష్యత్తు తీర్చిదిద్దుకునే అవకాశం కల్పించాలి. అప్పుడు మాత్రమే ఈ ఆత్మహత్యలు ఆగుతాయి అని గ్రహించాలి. విద్యార్థుల్లో కూడా ర్యాగింగ్ వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలి. సరైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కొంతమంది రాజకీయ నాయకుల ఆధ్వర్యంలోనే కొన్ని పేరుపొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండటం వలన సరైన అజమాయిషీ చేయడానికి వీలులేని పరిస్థితులు ఉండటం గమనార్హం. ఏది ఏమైనా ప్రభుత్వాలు, అధికారులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని రకాల విద్యాసంస్థలను తరచూ తనిఖీలు నిర్వహించాలి. లోటుపాట్లు సరిచేయాలి. భవిష్యత్తులో భారత్ పట్టుకొమ్మలు మన విద్యార్థులే అని గ్రహించాలి. ●

# భాషతోనే మానవ మనుగడ వికాసం

బి.లలితానంద ప్రసాద్

మానవ పరిణామక్రమంలో భాషల ఆవిర్భావం, పురోగతి, వికాసంలో మనిషి సమగ్ర అభివృద్ధిలో ఇతోధికంగా దోహదపడ్డాయి. భావ పంపిణీ, మార్పిడి, వినియోగంలో భాషారహిత మానవ మనుగడ దుస్సాధ్యం. ప్రాణులన్నింటిలో మనిషి తన ప్రత్యేకతను, విశిష్ట ఆధిక్యతను ప్రదర్శించడంలో భాషదే కీలకస్థానం. మనిషి తన నిరంతర జిజ్ఞాసతో తన జీవనం అర్థవంత, ఆనందకర, ప్రయోజన, ప్రగతిశీలకై సృష్టించుకున్న కళలు, తత్వం, శాస్త్రం లాంటివన్నీ భాషా సమ్మిశ్రయాలే. అందువల్లనే ఆయా ప్రాంతాలలో, కాలాల్లో సంస్కృతుల్లో భాష అంతర్భాగం. విశ్వవ్యాప్తంగా భాష రెండు రకాలు. ఒకటి మౌఖికం. రెండోది లిఖితం. అలాగే మరో రెండు విభాగాలు. ఒకటి స్వభాష, మరొకటి పరభాష. స్వభాష మాతృభాష లేక అమ్మభాష. ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ మాతృభాష సరైనది. సమంకాగలిగింది లేదు. ఉండదు. మాతృమూర్తి, మాతృదేశంలో అనుసంధించబడి ఉండడం వలన ఎవరి మాతృమూర్తి భూమివారికి ఎంత ఉన్నా వారికి వారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం అంత గొప్పది. మాతృభాష అటువంటిది. అది హృదయభాష. మాతృభాష ప్రతి ఒక్కరికి పుట్టక ముందు నుండే అబ్బుతుంది. తల్లి గర్భంలో ఉన్నప్పుడు తల్లి రక్తం, శ్వాసతోపాటు ఆ అమ్మ అమృతమయ భాషను అంతర్లీనంగా వించుకుంటాడు బిడ్డ. అంతర్లీన అమృతపు అంతర్జ్యోతిలో వెలుగులు ఎన్నడూ మృతం కావు. కాబట్టి ఏ బిడ్డ అయినా పసిప్రాయంలో మాతృభాష వాడకంలో ఎలాంటిప్రయాస లేకుండానే అలవోకగా మాట్లాడగలుగుతారు. జన్మతోపాటు తల్లి బిడ్డకు ఇచ్చే దివ్యవరప్రసాదం మాతృభాష. తల్లి స్తన్యం గ్రోలి పెరిగే ప్రతిబిడ్డ తల్లిభాషను అనుదినం గ్రోలుతుంటాడు. అందుకే అమృతతుల్యమైన మాతృభాష తల్లిపాల వంటిది. దీనికి మరేదీ సాటిరావు. పోటీపడి లేవు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో మాతృభాష వాడుక భాషగా తన ప్రత్యేకతను, ప్రాధాన్యతను ఎంతగానో ఎల్లప్పుడూ నిరూపించుకుంటుంది. దీని వాడుకకు ఎలాంటి శిక్షణలు, నైపుణ్యాలో అవసరం లేదు. కుటుంబ, పరిసరాల ప్రభావంతో అతి సునాయసంగా లేత ప్రాయంలోనే అబ్బుతుంది. కడవరకూ కొనసాగుతుంది. అన్ని కాలాల్లో అన్ని ప్రాంతాల్లోని సంస్కృతిలో మాతృభాష శిఖర ప్రాయంగా ఉంటుంది. ఆ సంస్కృతిని ఉద్దీపనంగా గావిస్తుంది. తనదైన ప్రత్యేక ప్రభావం కలిగి ఉంటుంది. ఆయా రూపాల్లో ఇంతటి కీలక స్థానంలో ఉండటం వల్లనే దేశీయ సంస్కృతిని విధ్వంసం చేయు ప్రక్రియలో మాతృభాషపై దాడికి అన్యులు పూనుకుంటారు. ప్రలోభపెడతారు. స్వదేశీయులు అప్రమత్తతో కాపాడుకొనకపోతే భాషా సంస్కృతులు అంతరించే ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది. మాతృభాషలో మధురిమల సరిగమలు అన్యభాషల్లో ఆస్వాదనకు ఆస్కారం తక్కువ. మాతృభాష వ్యక్తి శరీరంలో అణువణువునా నిండి ఉండడంతో దానికి సంబంధించిన ప్రతి అక్షరం తనివితీరా ప్రతికణమూ కమ్మగా కౌగిలించుకుని కలుకుతుంది. ప్రతిభాషా తనకే సొంతమైన నుడికారం, పలుకుబడులు, సొగసులు, వగైరాలు మన సామెతలు. పొడుపు కథలు, మాండలికాలు లాంటివి సొంత వ్యక్తిత్వాన్ని విశిష్టతను ప్రకటిస్తాయి. నిలబెడతాయి. తన స్వీయ ఔన్నత్యాన్ని ఎలుగెత్తి చాటుతాయి. ఉదాహరణకు మన జానపదాలు, నిజానికి అవి జనపదాలు. జ్ఞానపదాలు. అంతా మౌఖికం. తరం తర్వాత తరానికి నిరంతరంగా వీటి విన్యాస, విఖ్యాత విశేష, అశేష సొగసులు పరభాషలో ఎంత పాకులాడినా పట్టుబడవు. పరభాషా ప్రవీణులకవి కృత్రిమంగా ఉండొచ్చు. సహజసిద్ధంగా మాత్రం ఉండవు. మాతృభాషా పరిరక్షణ అంటే తప్పనిసరిగా జానపద సాహిత్యపరిరక్షణ, పోషణ, ప్రచారం కూడా. సృష్టిలో మనిషికి ప్రత్యేకమైనవి ఆలోచన, అనుభూతి, అభివ్యక్తులు. వీటి సమ్మిశ్రమంలో ఉన్న ప్రతి వ్యక్తి ఓ భావోద్వేగాల పుట్ట. ప్రతి సందర్భంలో సంఘటనలు, సన్నివేశాలు, స్పందనలు ప్రతి స్పందనలలో ఈ భావోద్వేగాలు పలుసార్లు అసంకల్పితంగా, అనూహ్యంగా బయటపడతాయి. వీరికి సరైన వాహిక మాతృభాషే. అప్పుడే అవి అత్యంత స్పష్టంగా, స్వచ్ఛంగా, స్వేచ్ఛగా, సహజాతి సహజంగా సముత్తమంగా, యధేచ్ఛగా నిండుగా, నిర్మలంగా, మనిషి మాట ఉంటుంది. వ్యక్తి అంటేనే వ్యక్తం చేయగలవాడు. అలాంటి అభివ్యక్తి పరిపూర్ణంగా పరిపుష్టంగా జరగాలంటే అందుకు అమృతం లాంటి అమ్మభాషా లేక మాతృభాష మమకార వినియోగం తప్పనిసరి. అది వ్యక్తికి విషయానికి స్వీకర్తకు సమగ్ర జీవజీవాలను ఇస్తుంది. కర్తవ్యదిశగా పురిగొల్పుతుంది. సమస్త సమాచార వ్యవస్థలో ముఖ్యమైన చదవటం, రాయడం, వినటం, చెప్పడం లాంటివి అద్భుతంగా చేయొచ్చు. సృజనలలో, స్వభావంలో, వృత్తిలో, ప్రవృత్తిలో సర్వత్రా సుహృద్భావ వాతావరణం ప్రోది చేయొచ్చు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాంకేతిక పాలనాపర న్యాయ, విద్య, వైద్యవ్యవస్థలలో ఎంతగా మాతృభాష, మమకారంతో వినియోగం పెరిగితే అంతగా ఆయా రంగాలు పూర్తిసామర్థ్యాన్ని నిజాయితీగా నిరూపించుకునే అవకాశం ఉంటుంది. వ్యవస్థ లకు, వ్యక్తులకు మధ్య గల అడ్డుగోడలు తొలగించగలవు. సమస్త మానవ, సామాజిక కుటుంబ, వ్యక్తిగత, వృత్తిపర సంబంధాల పరిపుష్టికి మాతృభాష వినియోగం అన్నివిధాల తప్పనిసరిచేయాలి. అందుకు సంబంధిత అధికారులు తగు సత్వర చర్యలు గైకొనాలి. మాతృభాష విద్యార్థులకు అన్నింటా ప్రాధాన్యతనివ్వాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. మానవ మనుగడ వికాసానికి మొక్కుబడిగా కాక నిండు మనసుతో మమకారంతో మాతృభాష వినియోగం తప్పనిసరి చేయాలి. ●

వార్త

# విలేఖర్లు కావలెను

ప్రముఖ జాతీయస్థాయి తెలుగు దినపత్రికలో ప్రభాత వార్త విలేఖర్లుగా పనిచేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో యీ దిగువ సెంటర్లులో పనిచేయుటకు ఆశక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది.

**డివిజన్ స్థాయి విలేఖర్లు**

ఏలూరు డివిజన్, భీమవరం డివిజన్,తాడేపల్లిగూడెం డివిజన్, నూజివీడు డివిజన్

**అర్బన్ విలేఖర్లు**

ఏలూరు, భీమవరం, పాలకొల్లు, తణుకు, ఆకివీడు

**మండలస్థాయి విలేఖర్లు**

ఏలూరు రూరల్, నూజివీడు రూరల్, దెందులూరు,ఉంగుటూరు, ఇరగవరం, పాలకోడేరు, యలమంచిలి, ఆకివీడు, ఆచంట, భీమడోలు, పెదవేగి, చింతలపూడి, కుక్కునూరు, వేలేరుపాడు, బుట్టాయిగూడెం.


కాంటాక్ట్ సెల్ నెం. 9440374577

## రెండు ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక సస్పెండ్ - నిమ్మల విమర్శ



పాలకొల్లు – ప్రభాతవార్త : ఎ.పి. అసెంబ్లీ సమావేశాల నుండి ఈ సెషన్ ముగిసేంతవరకు తనను సస్పెండ్ చేయడం పట్ల పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు స్పందించారు. స్థానికంగా విడుదల చేసిన మీడియా నోట్‌లో నిమ్మల తీవ్రంగా ధ్వజమెత్తారు. తనకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా సెషన్ ముగిసేంతవరకు సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం అన్నారు. అసెంబ్లీలో 151 మంది సభ్యులుండి కేవలం 23 మంది ప్రతిపక్ష సభ్యులకు జవాబు ఇవ్వలేని దుస్థితిలో అధికార వైఎస్సార్ పార్టీవుందని ఎద్దేవాచేసారు. తాను అడగబోయే రెండు ప్రశ్నలకు చెప్పలేకే తనను సస్పెండ్ చేసారన్నారు. గవర్నర్ ప్రశంగంలోని అవాస్తవాలను అభూత కల్పనలను తాను బట్టబయలు చేస్తానని సమస్యలను ఎండగతానని భయపడి సస్పెండ్ చేసారన్నారు. వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ భరోసా, నాడు–నేడు తదితర పథకాలపైనా వైద్య సదుపాయాలపైనా 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుపైనా బటన్‌నొక్కి శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి కనీసం మెడికల్ కళాశాల స్థలాలను పూడిక పనులను కూడా చేయలేదని అవన్నీ బోగస్ మెడికల్ కళాశాలలేనని తాను ప్రశ్నించడానికి సిద్దపడ్డానన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లోవున్న అసహనాన్ని బయటపెడతానని అసెంబ్లీ సాక్షిగా వినలేక సస్పెండ్ చేసారన్నారు. ప్రజా క్షేత్రంలో తన పోరాటం జరుగుతుందని ప్రభుత్వ అసమర్ధ విధానాలను ఎండగట్టడంలో వెనకాడేదిలేదన్నారు.


పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# సేల్స్ రిపేజెంటటివ్స్ సమావేశం

భీమవరం మార్చి 15 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటీటివ్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు మార్చి 18 మరియు 19 తేదీలలో భీమవరం టౌన్ హాల్ నందు జరగనున్నాయని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి దక్షిణామూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటీటివ్స్ సంఘం కేవలం మెడికల్ రిప్రజెంటీటివ్స్ ఉద్యోగ భద్రత కోసమే కాకుండా వైద్య ఆరోగ్య రంగంలో సమస్యల పై గత 55 సంవత్సరాలుగా పోరాడుతూ పలు సమస్యలకు పరిష్కారం సాధించేలా పని చేసిందని తెలియజేశారు. భీమవరంలో జరగబోయే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో కూడా ప్రజలకు ఉపయోగపడే వైద్య మరియు ఆరోగ్య రంగం ప్రభుత్వమే బాధ్యత తీసుకునేలా డిమాండ్స్ తోటి ఉద్యమ కార్యాచరణ రూపొందించబోతున్నామని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ ఫార్మా కంపెనీలను పునరుద్ధరించాలని, మందుల మరియు వైద్య పరికరాల పై జిఎస్టిని ఎత్తివేయాలని, జాతీయ జిడిపిలో కనీసం 5 శాతం నిధులను కేటాయించి వైద్య సదుపాయాలను దేశంలో అందరికీ అందుబాటులో ఉండాలని, నిత్యవసర మరియు అత్యవసర మందుల ధరలను తగ్గించాలని, నకిలీ నాసిరకం మందులు అరికట్టాలని మొదలైన డిమాండ్స్ ను తెలియజేశారు. ఒకపక్క ఫార్మా కంపెనీలు అనైతిక వ్యాపారానికి పాల్పడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ఫార్మా కంపెనీ యాజమాన్యాలపై ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, అటువంటి యాజమాన్యాలపై కఠినమైన శిక్షలు అమలు చేయాలని అలాగే మందుల మార్కెటింగ్ కి సంబంధించి ఏకరీతి ప్రవర్తన నియమావళి అమల్లోకి తీసుకువచ్చి అనైతిక వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ శిరీష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమవరంలో జరగబోయే కౌన్సిల్ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ శాఖల నుండి 200 మంది పైగా ప్రతినిధులు పాల్గొనబోతున్నారని, ఈ చారిత్రాత్మక సమావేశాలకి భీమవరం లో ఉన్న మెడికల్ రిప్రజెంటీటివ్స్, ఇతర కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కౌన్సిల్ సమావేశాలకు స్థానిక భీమవరం హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి.గోపాల రాజు , వర్మ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ పి. ఆర్.కె. వర్మ, ఐఎంఏ భీమవరం డాక్టర్స్ అందరూ మద్దతు తెలియజేశారని భీమవరం శాఖ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్ అన్నారు. భీమవరం శాఖ కార్యదర్శి శ్రీ కే.ఎం. సూర్యచంద్రరాజు, కోశాధికారి శ్రీ జి. నాగేంద్ర కుమార్, కార్యవర్గ సభ్యుడు శ్రీ జె. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పొద్దు పొడిచినా వదలని మంచు



నరసాపురం – ప్రభాతవార్త : ఈ ఏడాది మంచు పుణ్యమాని మామిడి జీడి మామిడి పూతకు నష్టంవాటిల్లింది. మార్చి మొదటి పక్షం వెళుతున్నా ఇంకా మంచుకురుస్తూనేవుంది. బుధవారం పొద్దెక్కినా సరే మంచుపడుతూనేవుంది. మంచుకారణంగా వ్యాధులు కూడా ప్రబలుతున్నాయి. అనేకమంది దగ్గు జ్వరంతో మూలుగుతున్నారు. మధ్యాహ్నం నుండి వడగాల్పులు వీస్తున్నా ఉదయం వేళ మాత్రం మంచు వదలడంలేదు. ఇంకా మంచురోజులు ఎన్నాళ్లుంటాయోనని జనం భయపడుతున్నారు.మరోవైపు మంచుకారణంగా పొట్టదశలోవున్న వరిచేలకు నష్టంవాటిల్లుతుంది. గింజ పోసుకోవడంలేదు.

# వ్యక్తి మృతి సంఘటనపై కేసు నమోదు



తణుకు – ప్రభాత వార్త: పెరవలి మండలం కాకరపర్రు గ్రామానికి చెందిన దేవా బత్తుల రాజు అను అతను ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీస్ ల సమాచారం ప్రకారం తణుకు పట్నం ఇరగవరం కాలనీ కి చెందిన పద్మ అను ఆమెను ప్రేమించి పెళ్లి చేసు కున్నాడు. కొన్ని రోజులుగా భార్యాభర్తలకు గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. భార్యపై కోపంతో దేవాబత్తుల రాజు 13 వ తేదీన రాత్రి సమయంలో, ఇరగవరం కాలనీ మల్లికాసుల పేట ఏరియాలో గల పార్కు గోడ ఐరన్ గ్రిల్ కు చీరతో ఉరివేసుకుని చనిపోయినట్లు, మృతుని తల్లి దేవాబత్తుల మరియమ్మ పిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# విజయదుర్గమ్మ ఆలయానికి విరాళం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన శ్రీవిజయదుర్గమ్మ వారి ఆలయ అభివృద్ధికి బుధవారం స్థానిక 21వ వార్డు కౌన్సిలర్ కంచర్ల గీతాకుమారి, నాగేశ్వరరావు దంపతులు రూ.10,116లను వ్యక్తిగత విరాళంగా అందజేశారని ఆలయ కమిటి చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారిని అమ్మవారి శేషవస్త్రాలతో మహిళా విభాగ ప్రతినిధి వందనపు బాలాత్రిపుర సుందరి సత్కరించారు. దాత కంచర్ల గీతాకుమారి మాట్లాడుతూ విజయదుర్గమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి కార్యదర్శి రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు కందులపాటి శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, గుడిమెట్ల యుగంధర్, కందులపాటి సురేష్, జిఎస్., మారిశెట్టి అంజనీకుమార్, కేశవ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథపురం సర్పంచ్‌గా ఉండ్రాజవరపు చంద్రిక

## ఫలించిన న్యాయ పోరాటం



తాడేపల్లిగూడెం,మార్చి15,ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా ఉండ్రాజవరపు చంద్రిక బుధవారం పదవీ ప్రమాణ స్వీకారం చేసారు. గత రెండేళ్లుగా కొనసాగించిన ఆమె న్యాయ పోరాటం ఫలించింది. రెండు సంవత్సరాల క్రితం అంటే 2021 లో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో జగన్నాథపురం గ్రామం నుంచి చంద్రిక వైకాపా మద్దతుతో సర్పంచ్ పదవికి పోటీ చేసారు. ఓట్లు లెక్కింపులో కేవలం ఐదు ఓట్లు తేడాతో ఈమె ప్రత్యర్ధి, తెలుగుదేశం మద్దతుదారైన పొనుకుమాటి గౌరి సర్పంచ్‌గా గెలిచినట్లు అప్పటి ఎన్నికల అధికారి ప్రకటించారు. అప్పట్లోనే ఎంత కోరినా రీ కౌంటింగ్ చేసారు గాని రీ వాల్యుయేషన్ చేయలేదు. దీంతో చంద్రిక రీ వాల్యుయేషన్ కోసం న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. ఎట్టకేలకు ఇటీవల న్యాయ స్థానంలో తిరిగి ఓట్లును లెక్కించారు. ఆ లెక్కింపులో చంద్రికకు ఏకంగా 27 ఓట్లు ఆధిక్యత లభించింది. రెండేళ్ల క్రితం ఐదు ఓట్లు మెజారిటీతో గెలిచినట్లు ప్రకటించబడిన గౌరి మూడవ స్థానంలోకి వెళ్లిపోయారు. అయితే పది ఓట్లు గల్లంతు కావడంతో ఫలితం రావడానికి కొంత సమయం పట్టింది. ఎట్టకేలకు న్యాయస్థానం చంద్రికను సర్పంచ్‌గా ధృవీకరించడంతో రెండేళ్ల ఆమె న్యాయ పోరాటం ఫలించినట్లయింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి ఎమ్పీడీవో వేణుగోపాల్ జగన్నాథపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం చంద్రికతో సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పంచాయితీ కార్యాలయం ఆవరణలో చంద్రిక అభినందన సభ జరిగింది. ఈ సభకు మాజీ జడ్పీటీసీ, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంపత్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రలోభాలకు గురై ఒక అధికారి చేసిన తప్పుకు చంద్రిక గెలిచి కూడా రెండేళ్లు పదవికి దూరంగా ఉండవలసి వచ్చిందన్నారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లుగా చివరకు న్యాయ స్థానంలో ధర్మం గెలిచి చంద్రిక సర్పంచ్‌గా ధృవీకరించబడిందన్నారు. తెలుగుదేశం పార్టీ డిఎన్ఏ లోనే అధర్మం ఉందని విమర్శించారు. ఇది కార్యకర్తల విజయమని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సహకారంతో జగన్నాథపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సర్పంచ్ చంద్రికకు సంపత్ సూచించారు. ఇంకా ఈ సభలో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఏఎంసి డైరెక్టర్ తమ్మిశెట్టి ఆదినారాయణ (చుక్కయ్య), వార్డు మెంబరు అడ్డాల గోపి, మండల వైకాపా అధ్యక్షుడు, కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, ప్రముఖ న్యాయవాది శిరిగినీడి విజయకృష్ణ, మరొక న్యాయవాది లీలాకృష్ణ, ఎంపిపి పొనుకుమాటి శేషులత, సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీటీసీ నాగులు, ఉండ్రాజవరపు రాజు, ఆరుగొలను, నవాబ్‌పాలెం సొసైటీ ఛైర్మన్ చిక్కాల సత్యనారాయణ, జడ్డు హరిబాబు, వైస్ ఎంపిపి కట్టా రంగబాబు, ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బు), పంచాయితీ కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, ఫణి తదితరులు పాల్గన్నారు. ఉద్వేగానికి గురైన సర్పంచ్ చంద్రిక : జగన్నాథపురం గ్రామ సర్పంచ్‌గా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన ఉండ్రాజవరపు చంద్రిక ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయారు. ప్రసంగించేటపుడు ఈరోజు చాలా సంతోషంగా ఉందంటూ, రెండు సంవత్సరాలు చాలా కష్టపడ్డాను...అని గద్గద స్వరంతో కన్నీరును దిగమింగుకున్నారు.

# రైతులు పొలంబడి పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

## కలెక్టర్ ప్రశాంతి

పెంటపాడు ప్రభాత వార్త : పొలంబడి ద్వారా రైతులకు సాగు ఖర్చును తగ్గించుకొని అధిక దిగుబడి పెంచుకునే దిశగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి అన్నారు. బుధవారం పెంటపాడు మండలం ఆకుతీగపాడు గ్రామంలో పోలంబడి కార్యక్రమం ,పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ స్కూలు మధ్యాహ్నం భోజనం పథకాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికలు తనిఖీలు నిర్వహించారు. ఆకుతీగపాడు గ్రామం పోలాలు వద్ద పోలంబడి కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని రైతులు,రైతు సంఘాలు రైతు నాయకులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. రైతులతో పంటసాగు , తది తర వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు





మాట్లాడుతూ వ్యవసాయంలో చీడపీడలను అరికట్టుటకు ఇష్టానుసారంగా రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగం వలన సాగు ఖర్చు పెరిగి నాణ్యతలేని ఉత్పత్తులను పొందుతున్నామన్నారు. దీని కారణంగా మార్కెట్ రేటు, లాభాలు గణనీయంగా తగ్గుతున్నాయని ఆమె తెలిపారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకే రైతులకు పొలంబడి ద్వారా శిక్షణ అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులను సమావేశపరిచి వారి పరిశీలనలో పంటల్లోని మార్పులపై చర్చించి తగు లాభదాయకమైన నిర్ణయాలను తీసుకోవడం జరుగుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం, నాణ్యమైన దిగుబడి పొందడం, సహజసిద్దమైన వనరులతో సాగు చేయటం పొలంబడి ముఖ్య ఉద్దేశం అని ఆమె అన్నారు. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడడం, వాన పాములు, సేంద్రియ ఎరువులు వాడటం, రసాయన ఎరువులు తగ్గించడం, విత్తన శుద్ధితో చీడ పీడలను నివారించు కోవలన్నారు. అంతర పంటల ద్వారా మిత్ర పురుగులను వృద్ధి చేయడం, ఎర పంటలు, లింగాకర్షణ ఎరలను వాడి పురుగుల ఉనికిని గమనించడం, బ్యాక్టీరియా, వైరస్ సంబంధిత మందులు, వేప గింజల కషాయంతో శత్రు పురుగులను నివారించుకోలన్నారు. రసాయనిక పురుగు మందులు వాడకం తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ వంటి వాటిపై రైతులు పూర్తి అవగాహన పొందాలని జిల్లా కలెక్టరు సూచించారు.



**మధ్యాహ్నం భోజన పథకాన్ని అకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్ట రు ...**

పెంటపాడు ప్రభుత్వ పోస్టు బేసిక్ స్కూలులో మధ్యాహ్నం భోజనం పథకంను జిల్లా కలెక్టరు తనిఖీ చేశారు. ఈ రోజు మెనూ ఏమిటి ,మెనూ ప్రకారం పెట్టుచున్నారా అని పిల్లలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. వండిన పదార్థాలను జిల్లా కలెక్టరు రుచి చూసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం మన ఇంటి వద్ద భోజనం ఏలాగ వున్నాయే ఆ విధంగా ఉండాలన్నారు. మరుగు దొడ్లు ,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జనల ద్వారా వచ్చే అనర్ధాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి ఫిర్యాదులు చేసినా బాధ్యత వహించాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి అన్నారు. జిల్లా కలెక్టరు వెంట ఇంచార్చి జిల్లా జాయింటు కలెక్టరు యం. సూర్య తేజ,ఆర్ డి వో దాసి రాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె .శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ, తహశీల్దారు జి వి శేషగిరి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి. మురళీకృష్ణ ,యం పి డి వో డి. దామోదర రావు,యం ఇ వో ఏ. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

# చైతన్యంతో మోసాలకు అడ్డుకట్ట




భీమవరం మార్చి 15 ప్రభాతవార్త : వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించిందని కేజీఅర్ఎల్ కళాశాల ప్రిన్సిపల్ మెంటే హరనాథ్ బాబు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో కేజీఅర్ఎల్ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. హరినాథ్ బాబు మాట్లాడుతూ మన దేశంలో 1986లో వినియోగదారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిందని, ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రసాదించిందని, వీటి ద్వారా వినియోగదారులకు రక్షణ హక్కు, సమాచార హక్కు, వస్తు సేవల చేసుకునే హక్కు, ప్రాతినిథ్య హక్కు, విజ్ఞాపన హక్కు, విద్య హక్కుల ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ చైతన్యంతో మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చునని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కే చాయా, జ్యోతి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తాం : కమిషనర్ వెంకటకృష్ణ

## -పారిశుద్ధ్యం మెరుగుదలకు ప్రత్యేక ప్రణాళిక అమలు -ఏప్రిల్ నుండి సచివాలయాల్లోనే హాజరు ప్రారంభం

**ప్రభాతవార్త–ఏలూరు :** ఏలూరు నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ చెప్పారు. అదేవిధంగా నగరంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరిచి పచ్చదనం పెంపొందించేందుకుగాను ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటి వరకు కేవలం 16 సర్కిల్లో మాత్రమే హాజరు వేస్తున్న పారిశుధ్య కార్మికులపై స్వీయ పర్యవేక్షణకు గాను 69 సచివాలయాల్లో పారిశుద్ధ్య కార్యదర్శుల ఆధ్వర్యంలో హాజరు వేసే విధానాన్ని ఏప్రిల్ నెల నుండి అమలులోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. ఏలూరు నగర ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలపై కమిషనర్ "ప్రభాతవార్త ప్రతినిధి"తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థని మరింత బలోపేతం చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకుగాను నూతన విధానాలు అమల్లోకి తీసుకు రానున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి నిత్యం ఉదయం ఏడు గంటలకు తొమ్మిది గంటల వరకు సచివాలయ కార్యదర్శులు ఆయా డివిజన్లలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిరోధించిన ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా నిషేధించిన ప్లాస్టిక్ వస్తువులు గాని క్యారీ బ్యాగులు గాని వినియోగిస్తే అటువంటి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొని అపరాధ రుసుము వసూలు చేయాలన్నారు. సింగల్ విండో ప్లాస్టిక్ నిరోధానికి ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. బహిరంగ మార్కెట్లో ఎక్కడైనా నిషేధించిన ప్లాస్టిక్ ను వినియోగిస్తే అటువంటి వారి సమాచారం కార్పొరేషన్ అధికారులకు అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కమిషనర్ వెంకటకృష్ణ స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నమన్నారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఉండే విధంగా ఏప్రిల్ నెల నుండి పారిశుద్ధ్య కార్మికులంతా నగరంలోని 50 డివిజన్లలో గల 69 సచివాలయాల్లో హాజరు వేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. దీనివల్ల పారిశుధ్య కార్మికులు విధులకు దుమ్మా కొట్టకుండా వారు పని చేసే ప్రాంతాల్లోనే హాజరు వేసే వెసులుబాటు కలగడంతో పాటు కార్మికుల విధులపై పారిశుధ్య కార్యదర్శులకు పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రస్తుతం 16 సర్కిల్ పరిధిలో హాజరు వేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు 32 సచివాలయాల పరిధిలో హాజరు వేసే వెసులుబాటు కల్పించామన్నారు. అంతేకాకుండా కృష్ణ కెనాల్ వెంబడి పేరుకుపోయిన చెత్తను పూర్తిస్థాయిలో తొలగించేందుకు వారానికి రెండు రోజులు పాటు సుమారు 200 మంది పారిశుద్ధ్య కార్మికులతో కృష్ణ కాలువకు ఇరువైపులా ఉన్న చెత్తను శుభ్రపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. వారంలో మంగళవారం, గురువారం రోజుల్లో కృష్ణ కాలువలో ఉన్న చెత్త నిర్మూలనకు ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. అంతే కాకుండా నగరంలో రోడ్లు డ్రైన్లు పరిశుభ్ర పరచడానికి రాత్రిపూట పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించామన్నారు. ఏలూరు నగరపాలక సంస్థలో మొత్తం 79 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తుండగా వీరిలో 650 మంది శాశ్వత కార్మికులు కాగా 140 మంది ఔట్సోర్సింగ్ కార్మికులు ఉన్నారన్నారు. నగరపాలక సంస్థకు ప్రధాన ఆదాయ వనరులుగా నిలిచిన ఇంటి పన్ను నీటి పన్ను వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు ఇప్పటికే మొండి బకాయిలపై



కొరడా జులిపిస్తూ కార్పొరేషన్ రెవెన్యూ భాగం సంబంధిత దుకాణాలకు సీల్ వేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా మార్చి నెలాఖరులోగా ఎరియర్స్ బకాయిలు పూర్తిస్థాయి వసూలుకు రెవెన్యూ అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఏలూరు నగరంలో ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి కేవలం మూడు రోజుల్లో ఆయా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సచివాలయ కార్యదర్శిలకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. విధుల్లో ఎవరైనా అలసత్వం వహించినట్లు తన దృష్టికి వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వెంకటకృష్ణ ఉద్యోగులను హెచ్చరించారు.

# ముత్యాలమ్మ ఆలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ట్రిపుల్ ఆర్ సినిమా ఆస్కార్ అవార్డు వచ్చినందుకు జంగారెడ్డిగూడెం కృష్ణ మహేష్ యువసేన అధ్యక్షుడు బవిరిశెట్టి మురళీకృష్ణ బుధవారం అభినందనలు తెలిపారు. రాజమౌళి, చంద్రబోస్, కీరవాణి, రామ్‌చరణ్‌లకు ఘట్టమనేని అభిమానిగా శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద శ్రీచక్రసహిత ముత్యాలమ్మవారి ఆలయం వద్ద గత మూడేళ్ళుగా కృష్ణ మహేష్ యువసేన ఆధ్వర్యంలో డే అండ్ నైట్ సూపర్‌స్టార్ కృష్ణ పేరుపై చలివేంద్రం, ఏప్రియల్, మే నెలల్లో ప్రతీ గురువారం జరిగే సంత సందర్భంగా బట్టర్ మిల్క్ ఏర్పాటు చేస్తున్నామని మురళీకృష్ణ తెలిపారు.

# అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహించిన చిన్నారి వైష్ణవి

ముదినేపల్లి. మార్చి 15( ప్రభాతవార్త) అందరూ ఉన్న కడసారి రోజులలో కడుపున పుట్టిన పిల్లలే పట్టించుకోని ఈ సమాజంలో ఒక పేదవాడి అన్నీ తానై అంత్యక్రియలు నిర్వహించిన చిన్నారి వైష్ణవికి మండల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సంఘర్షణ పురం గ్రామానికి చెందిన పుల్లి ఆంజనేయులు( 75)రిక్షా తొక్కుకుంటూ జీవనం సాగిస్తుంటారు. భార్య చనిపోవడంతో ఆంజనేయులు పొట్టకూటికోసం గణపవరం వెళ్లి రిక్షా తొక్కుకుంటూ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం గణపవరంలో చనిపోగా మృతదేహాన్ని సొంత గ్రామీణ సంఘర్షణ పురం తీసుకురాగా పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు కూడా డబ్బులు లేని పరిస్థితిలో ఉండగా విషయం తెలుసుకున్న మాజీ బ్రాండ్ అంబాసిడర్, వివేకానంద ఐకాన్ గ్రహీత ముదినేపల్లి ప్రముఖ వైద్యులు డాక్టర్ మనోజ్ కుమార్ కుమార్తె వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి విషయం తెలుసుకుని. అన్ని తానే ఆంజనేయులు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి తన ఔన్నత్యాన్ని చాటుకుంది. ఈ సందర్భంగా చిన్నారి వైష్ణవి మాట్లాడుతూ పేదవాడు కష్టాల్లో ఉంటే తన వంతుగా కొంతమేరకు సాయం అందించడం భగవంతుడు ఇచ్చిన వరమని అదేవిధంగా ప్రతి ఒక్కరు తన యొక్క స్ఫూర్తిని నింపుకొని నలుగురికి సహాయ పడాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రోన్ ద్వారా సర్వే చేస్తున్న అధికారులు...

పెనుగొండ ,మార్చి 15 ప్రభాత వార్త: పెనుగొండ మండలం ఇలపర్రు, దొంగ రావి పాలెం, సిద్ధాంతం గ్రామంలో మంగళవారం డ్రోన్ ద్వారా సర్వే నిర్వహించారు, పెనుగొండ తాసిల్దారు గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ ఈ డ్రోన్ ద్వారా సర్వే చేయడం వలన రెవెన్యూ దస్త్రాల్లో వివాదాలకు తావుండదని, సాంకేతిక సాయంతో సమగ్ర భూ సర్వే చేయడం వలన ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుందని మరో వంద ఏళ్ళ వరకు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. డ్రోన్ ద్వారా సుమారు 6200 ఎకరాలలో భూ సర్వే చేసినట్టు గురుమూర్తి రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇలపర్రు సర్పంచి దండు పద్మావతి, కార్యదర్శి శివరాం, సచివాలయం సర్వేర్లు, పెనుగొండ మండల సర్వేరు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

ఉండి. మార్చి.15. ప్రభాతవార్త : సిపిఎస్ ను రద్దు చేసి ,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ,గ్రామ, వార్డు, ఉద్యోగులను ఎటువంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని వివిధ శాఖల ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ మేరకు భీమవరం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల ఉద్యోగులు వినూత్న రీతులోభోజన విరామ సమయంలో నోటికి నల్ల బ్యాడ్జీలు ధరించి ఎనిమిదవ రోజు నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఏ.వో .వై దుర్గా కిషోర్ , సూపండెంట్ ఎస్. సుబ్రహ్మణ్యం ,సీనియర్ అసిస్టెంట్ వి.వి. పెద్దిరాజు , మాట్లాడుతూ సిపిఎస్ రద్దు ,డిఏ బకాయిల చెల్లింపు,కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్, గ్రామ, వార్డు, ఉద్యోగులను పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.ఇచ్చిన హామీలను అమలు చేయమని కోరుతున్నామే తప్ప గొంతెమ్మ కోర్కెలు కోరటం లేదని పేర్కొన్నారు .ఉద్యోగుల విషయంలో జగన్మోహన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని విమర్శించారు .ఉద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమ కనబరిస్తే సహించేది లేదన్నారు .జిల్లా కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెచ్.ఆర్.ఏ .16 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అన్ని శాఖల డి.ఏ .బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు . 12వ పిఆర్సి కమిటీని వెంటనే వేయాలని కోరారు .అన్ని శాఖలలోని అర్హులైన ఉద్యోగస్తులు అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ,ఇంటిని నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ ,గ్రామ, వార్డు, ఉద్యోగస్తులకు ఎటువంటి షరతులు లేకుండా ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు .జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఒకటో తేదీ కల్లా జీతాలు వేయటం మర్చిపోయినట్లు ఉన్నారని గుర్తు చేశారు .అన్ని శాఖలలోని ఉద్యోగస్తులకు ఒకటవ తేదీ కల్ల జీతాలు వేయాలని డిమాండ్ చేశారు



.ఆరుకాలం కష్టపడి పనిచేసే ఉద్యోగస్తులకు జీతాలు వేయకపోతే ఎలాగని ప్రశ్నించారు .తమ కుటుంబాలు ఏం తిని బ్రతకాలని ప్రశ్నించారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులపై కక్షాసాదింపు చర్యలకుపూనుకుంటుందని విమర్శించారు.ఉద్యోగస్తులు పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు.అన్ని శాఖల ఉద్యోగస్తులు డిమాండ్లను పరిష్కరించకపోతే అన్ని శాఖల ఉద్యోగస్తులు ఒక తాటిపై వచ్చి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పి. జగన్ మోహన్ ,జి. కళ్యాణి ,పి. గౌతుమ్, సాంబశివరావు,డీ.టీ. సూర్యనారాయణ రాజు ,జూనియర్ సహాయకులు సాయి ,జీవన్, సుభాష్ ,రమ ,ఆఫీస్ సిబ్బంది బుజ్జియా, సూర్యకాంతం, అనురాధ, మురళి, సత్యనారాయణ ,సర్వే శాఖ సిబ్బంది రామకృష్ణ ,శ్రీనివాసరావు ,ప్రదీప్ ,ట్రెజరీ శాఖ నుండి మౌనిక,పి ఆర్ ఓ ఆఫీస్ నుండి సోమరాజు, పని ,తదితరులు పాల్గొన్నారు .

# వివో ఏ లకు హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలి...

పెనుగొండ మార్చి 15 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు సేవలు అందిస్తున్న వివో ఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. బుధవారం పెనుగొండ వెలుగు ఆఫీసు కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో వివోఏలు ధర్నా నిర్వహించి ఏపిఎం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కారు చౌకగా మహిళా వనరులు ఉపయోగించుకుంటున్నా వారి ఉద్యోగ బంధాన్ని నియంత్రించే నియమాలు, ప్రక్రియలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. వివిధ సంస్థలలో శాశ్వత తాత్కాలిక, పార్ట్ టైం , పూర్తి సమయం ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు వివోఏ లకు కాలపరిమితి సర్క్యులర్ తీసుకువచ్చి రాష్ట్రప్రభుత్వం వేధించడం అన్యాయమన్నారు. నియామకాలు, ప్రమోషన్లు, బదిలీలు, చట్టబద్ధమైన సెలవులు, సమయం లేకుండా పనులు చేస్తున్నారు అని అన్నారు. కుటుంబ సెలవు, తల్లిదండ్రుల సెలవు, దినుసుల సెలవు, అనారోగ్య సెలవు, ఆరోగ్యం, భద్రతా , వేధింపులు , పనిగంటలు లేకుండా రిమోట్ వర్కింగ్ చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా యొక్క వ్యక్తిగత వినియోగం, పని ప్రయాణం ఖర్చులు రియంబర్స్ వంటివి లేకుండా వివో ఏలచే పనులు చేస్తున్నారని విమర్శించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించడం , హెచ్ఆర్ పాలసీ అమలు చేయకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో అధ్యక్షురాలు జి లక్ష్మి, కార్యదర్శి అనురాధ పలువురు పాల్గొన్నారు.

# వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు

కామవరపుకోట, మార్చి -15, ప్రభాతవార్త. కామవరపుకోట మండలం తాడిచర్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తపన ఫౌండేషన్ చైర్మన్ మరియు రాష్ట్ర బిజెపి నాయకులు గారపాటి రామాంజనేయ చౌదరి (తపన చౌదరి) విచ్చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తపన చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో సాగాలన్నారు. ఇంతటి మాత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన గ్రామస్తులకు అభినందనలు తెలియజేశారు. చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు సొంగా రోషన్ కుమార్, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసుమర్తి పార్థసారథి, మండల టిడిపి అధ్యక్షులు కిలారు



సత్యనారాయణ, అబ్బూరి సూర్యప్రకాశరావు, పసుమర్తి గంగాధరరావు, అబ్బూరి రాజా, రత్న శేఖర్, వీరమల్ల మధు, కాకి చంటి, వేముల హనుమంతు, కొయ్యగుర స్వామినాథం, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇరగవరం లో గృహాల నిర్మాణం పై సమీక్ష

తణుకు – ప్రభాత వార్త: ఇరగవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి.ఎస్.ఎస్.ఎస్. కృష్ణ మోహన్ అధ్యక్షతన ఇరగవరం మండల ప్రత్యేక అధికారి డ్వామా పీడీ . ఎస్ టి వి.రాజేశ్వరరావు , జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్ళ నిర్మాణాల ప్రగతి పై సచివాలయం వారిగా రివ్యూ నిర్వహించారు. ఈ మీటింగ్ లో హౌసింగ్ ఏఈ, పంచాయతి కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అత్తిలి హౌసింగ్ గృహాలను పరిశీలించిన ఈ ఈ



.అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో బొంతువరిపాలెం మరియు చర్చ్ బ్యాక్ సైడ్ ,లేఅవుట్ స్టేజ్ వెరిఫికేషన్ ను హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫోమ్ కాంగ్రీట్ టెక్నాలజీ తో కడుతున్న గృహాలను పరిశీలించారు, ఎంపిడివో వి.వి.వి.యస్.రామారావు ,ఇంచార్జ్ హెుసింగ్ ఏ ఈ టీ శ్రీనివాస్ ,ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు,వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పరిరక్షణకు పోరాటాలు తప్పనిసరి..

తణుకు – ప్రభాత వార్త : ఉపాధి హామీ పరిరక్షణకు. ఉదృత పోరాటాలే మార్గమని. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. బళ్ళ చిన వీరభద్ర రావు అన్నారు. ఇరగవరం మండలం అర్జునుడు పాలెం గ్రామంలో పనిచేస్తున్న కూలీలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు పూటలు పని. రెండు పూటలు మస్తరు విధానం చాలా కష్టంగా ఉందని,ప్రభుత్వం ప్రకటించిన రోజు కూలి రూ. 257 ప్రస్తుతం పెరిగిన ధరలతో పోల్చి చూస్తే చాలా తక్కువ అని పాత పద్ధతిలో కొలతల ప్రకారమే పని చేయించి కూలి రేటు పెంచి పోస్ట్ ఆఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలని కూలీలు వీరభద్ర రావు కు చెప్పుకొచ్చారు. ప్రభుత్వం స్పందించి రెండు పూటలు పని రద్దుచేసి రోజు కూలి రూ. 600 ఇవ్వాలని, ప్లే స్లిప్పులు ఇవ్వాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు, రైతు. కౌలు రైతు సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఏప్రిల్ 5వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. కర్రీ వీర రాఘవరెడ్డి,పాలకోడేటి వెంకటలక్ష్మి,జుత్తిగ లక్ష్మి,పాల విజయలక్ష్మి, జుత్తిగ దుర్గమ్మ,కుక్కల పార్వతి,జుత్తిగ సత్యవతి, పంపన అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమృత సరోవర్ ట్రాక్ ల నిర్మాణం పై సమీక్ష



తణుకు – ప్రభాత వార్త :తణుకు ఎంపిడిఓ కార్యాలయం లో అమృత సరోవర్ కార్యక్రమం క్రింద నియోజక వర్గ స్థాయి సమావేశం గ్రామీణ నీటిసరఫరా శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు .అమృత సరోవర్ పథకం ట్రాక్ ల నిర్మాణంపై సమీక్షించారు .త్వరితగతిన ట్రాక్ ల నిర్మాణం చేయాలని కోరారు . తణుకు ,ఇరగవరం , అత్తిలి ఎంపిడిఓ లు టిఎస్సెన్ మూర్తి,బి .కృష్ణ మోహన్ , వి ఎస్ ఎస్ రామారావు,విస్తరణాధికారులు , టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మండలి ప్యానెల్ వైస్ చైర్మన్ గా మంతెన సత్యనారాయణ రాజు నియామకం .

ఉండి. మార్చి15. ప్రభాతవార్త : శాసనమండలి ప్యానల్ వైస్ చైర్మన్ గా పశ్చిమగోదావరి జిల్లా ఉండిమండలం పాందువ్వ గ్రామానికి చెందినటిడిపి ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజునియామకం అయ్యారు . ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు .మండలి సెకండ్ షషన్లో అధికార పార్టీకి చెందిన పోతుల సునీత ,బల్లి కళ్యాణ్ చక్రవర్తి ,తుమటి మాధవరావు నియామకం కాగా ప్రతిపక్ష పార్టీ తరఫునతనను నియమించినట్లు సత్యనారాయణ రాజు చెప్పారు .చైర్మన్, వైస్ చైర్మన్, లేనప్పుడు శాసన మండలి నడిపే బాధ్యత తమపై ఉందన్నారు .పార్టీలకు అతీతంగా మండలిని నడిపిస్తానని పేర్కొన్నారు .మండలిలో ప్రజాసమస్యలు ప్రస్తావనకు వచ్చినప్పుడు వాటి పరిష్కారం దిశగా సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు .ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా మండలిని నడిపిస్తామని తెలిపారు .పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము యకుండా పార్టీకి విధేయుడుగా నడుచుకుంటానని పేర్కొన్నారు .ఇంతటి గురుతర బాధ్యత తనపై ఉంచినందుకు



పార్టీ జాతీయ అధ్యక్షులు , చంద్రబాబు నాయుడుకు జాతీయ కార్యదర్శి లోకేష్ కు ,సహచర ఎమ్మెల్సీలకు ,ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు .

## సాయిబాబా ఆలయం మొదటి వార్షికోత్సవం

అత్తిలి– ప్రభాత వార్త:గ్రామం లో వెంచెసిన షిరిడీ సాయిబాబా వారి ఆలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబా వారి ఆలయం లో ఉదయం నుంచి స్వామి వారికి పంచామృత అభిషేకం , విశేష పుష్ప అలంకరణ ,నిరంజన మంత్ర పుష్పం, ప్రసాద వితరణ జరిగింది. అనంతరం అన్న సమారాధన జరిగిందీ. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు . ఆలయ అర్చకులు సన్నిధిరాజు సాయికుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




అత్తిలి – ప్రభాత వార్త :బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం .శ్రీదేవి అన్నారు .తిరుపతిపురంలో బాల్యవివాహాలపై అవగాహనా సదస్సును నిర్వహించారు .బాల్య వివాహాలపై కలిగే అనర్థాలను వివరించారు . వివాహాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు .జిఎంఎస్ కె రాగసుధ అర్జునమ్మ , సుగుణ అంగన్వాడీ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు . బల్లిపాడు గ్రామంలో బాల్య వివాహాలపై తహసీల్దార్ ఏ.వి.రామాంజనేయులు ,ఎంపీడీఓ వి.వి.వి.యస్.రామారావు ,ఎస్ ఐ .కె సీహెచ్ స్వామి ,ఐసీడీఎస్ సూపర్ శ్రీదేవి , అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో విఆర్ఓ లు,మహిళా సంరక్షణ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది,అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గన్ని పరామర్శ

కామవరపుకోట, మార్చి -15, ప్రభాతవార్త : కామవరపుకోట మండలం సాగిపాడు, ఆడమిల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన తమ్మినేని బేబీ సరోజినీ జుజ్జూరి పద్మావతి మృతుల కుటుంబ సభ్యులను ఏలూరు పార్లమెంటు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంట మురళి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు, తమ్మినేని శ్రీనివాసరావు బొంతు సాయిబాబా, జుజ్జూరు మోహన్, జుజ్జూరి బాబ్జి, ఎలమర్తి రాజా తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ ని అధికారంలోకి తీసుకు వచ్చిన నాడే కాన్షిరంకు. అసలు నివాళి




పెరవలి ప్రభాత వార్త : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం గారి 89 వ జయంతి బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక పెరవలి సెంటర్ లో గల అంబేద్కర్, కాన్షిరాం గార్ల విగ్రహాల వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఎస్పీ పెరవలి మండల అధ్యక్షులు బద్దా జాన్ అధ్యక్షత వహించగా బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుమ్మాపు చిత్రసేను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయ సాధకుడు కాన్షిరాం అని, అణగారిన వర్గాలైన %బాజ బా దీజ% మైనార్టీ లను పాలకులు గా మార్చడం కోసం కాన్షిరాం చేసిన పోరాటం వర్ణనాతీతమైనదని కొనియాడారు. అంబేద్కర్ కాన్షిరాం గార్ల ఆశయ సాధన కోసం బీఎస్పీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, బీఎస్పీ ని అధికారంలోకి తీసుకు వచ్చిన నాడే కాన్షిరాం కు అసలు నివాళి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ జిల్లా ఇంచార్జి ఏలూరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు సిర్రా రాజు, ప్రధాన కార్యదర్శి నల్లి రమేష్, చల్లాబత్తుల సత్య నారాయణ, గూడపాటి వెంకటేశ్వర్లు, గొల్ల ధనరాజు, బద్దా శ్యాం, నాని, చింతరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ఇంటర్ పరిక్షలు

గోపాలపురం మార్చి 15, ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ పరీక్షలు గోపాలపురంలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరిగాయి. ఈ ఇంటర్ పరీక్షల నిమిత్తం గోపాలపురంలో రెండు పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మొత్తం 351 మంది విద్యార్థులు పరిక్షకు హాజరు కావాల్సి ఉండగా.. మొదటి రోజు 16 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. అదేవిధంగా గౌతమీ జూనియర్ కళాశాల పరిక్షా కేంద్రంలో 274 మంది విద్యార్థులు పరిక్ష రాయాల్సి ఉండగా.. 11 మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు. కాగా పరిక్షా కేంద్రాలలో పరిక్షల నిర్వాహణ కోసం అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేశారు.



# రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలి

గోపాలపురం మార్చి 15, ప్రభాతవార్త : గోపాలపురం మండలంలో ఈ రబీ సీజన్లో 14 వేల 514 ఎకరాలలో వివిధ రకాల పంటలు రైతులు సాగు చేస్తున్నట్లుగా ఈపంట నమోదు చేసినట్లు మండల వ్యవసాయధికారి బి.రాజారావు తెలిపారు. వ్యవసాయ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి రైతు భరోసా కేంద్రంలో 13 నుంచి 17వ తేదీ వరకు ఈ పంట నమోదు ప్రచురణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా భీమోలు గ్రామంలో గ్రామ సర్పంచ్ అన్నెపు సర్పంచ్ అన్నెపు వెంకట లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాజారావ్ మాట్లాడుతూ.. ఈపంట నమోదు చేసుకున్న ప్రతిఒక్క రైతు తప్పనిసరిగా ఈ జాబితాను ఒకసారి పరిశీలించుకుని మార్పులు చేర్పులు ఉన్న యెడల సరి చేసుకోవాలని చెప్పారు. పంట పేరు, రకం, నీటి పారుదల, విస్తీర్ణం, సర్వే



నంబర్ వంటి వాటిలో ఏమైనా మార్పు ఉంటే సరి చేసుకోవాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కి అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ వెంకటేష్ -నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు



ప్రభాతవార్త–ఏలూరు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఏలూరు ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం భద్రతా మరియు సమావేశ మందిరంలో ఎన్నికల కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు, కౌంటింగ్ సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కోసం పటిష్ఠమైన బందోబస్తు తో కూడిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం సిబ్బందిని ఏర్పాటు చేసి ఇప్పటికే రెండుసార్లు శిక్షణ ఇవ్వడం, కౌంటింగ్ హాల్ లో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఈ నెల 16వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు ఏలూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లో ప్రారంభిస్తారన్నారు. ఉదయం 7 గంటలకు ఎన్నికల పరిశీలకులు మరియు ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ తెరిచి 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపునకు మొత్తం 5 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ సిబ్బందితో పాటు, ఆయా అభ్యర్థుల ఏజెంట్లు కూడా ఓట్ల కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తారన్నారు. మొదట కౌంటింగ్ టేబుల్స్ వద్ద లెక్కింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి గోదావరి జిల్లాలో 1105 ఓట్లకు గాను గత సోమవారం జరిగిన పోలింగ్ లో 1088 ఓట్లు పోలయ్యాయన్నారు. కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో కె.రవికుమార్,డిఆర్డిఏ పిడి అర్.విజయ రాజు, ఏలూరు ఆర్డీవో కె. పెంచల కిషోర్ తదితరులు వున్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి జనసేన

ఉంగుటూరు (నిడమర్రు), మార్చి 15, ప్రభాతవార్త : ప్రజాసమస్యల పరిష్కారానికి జనసేన పనిచేస్తుందని ఉప్పాకపాడు ఎమ్పీటీసీ ఇంటి మంగరాజు అన్నారు. ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు గ్రామంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మంగరాజు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే తత్వంతో ఆవిర్భవించిన పార్టీ జనసేన అని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మచిలీపట్నంలో జరగనున్న 10వ ఆవిర్భావ సభకు జనసైనికులు బస్సులు, కార్లలో బయల్దేరి వెళ్ళారు. జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలను అనుసరించాలి



నిడమర్రు, మార్చి 15, ప్రభాతవార్త : ప్రపంచ గతిని మార్చివేసిన కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలను అనుసరించాలని సీఐఈయు నాయకులు నారపల్లి రమణారావు అన్నారు. సీఐటీయు, సీపీఎం సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని బువ్వనపల్లి సీఐటీయు కార్యాలయం వద్ద కార్ల్ మార్క్స్ 140వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత కార్ల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు గవర సత్యనారాయణ అధ్యక్షత వహించారు. నారపల్లి రమణారావు మాట్లాడుతూ ప్రపంచ పరిణామాలను ముందుగానే అధ్యయనం చేసి, కార్మికవర్గానికి దిశా నిర్దేశం చేశారన్నారు. ఆయన కర్తవ్య బాటలోనే నడవాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోనా శ్రీనివాసరావు, వెలగలేటి మోహన్‌రావు, లక్ష్మణరావు, ప్రగడ మణికంఠ, వలపు సత్తిబాబు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 4996 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

నిడమర్రు, మార్చి 15, ప్రభాతవార్త : నిడమర్రు మండలంలో 6165మంది చిన్నారులకు గాను 4996 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు వైద్యాధికారులు డాక్టర్ కె.భాగ్యశ్రీ, డాక్టర్ పి.తేజశ్రీ తెలిపారు. మొత్తం 46 అంగన్‌వాడీ కేంద్రాలు, 34 ఎలిమెంటరీ స్కూల్స్, ఏడు హైస్కూల్స్, ఒక యుపీ, 10 ప్రైవేట్ స్కూల్స్, మూడు ప్రైవేట్ కళాశాలల్లో మాత్రలను అందజేసినట్లు వివరించారు. ఇంకా మిగిలి ఉన్న చిన్నారులకు ఈ నెల 18వ తేదిన పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో పీవీవీ.ప్రకాష్ పర్యవేక్షించగా, సీహెచ్‌వో డి.సంజీవ, పీహెచ్ఎన్ జె.మరియమ్మ, ఎం.జగ్గారావు, హెచ్‌వీ ఎం.ప్రియదర్శిని, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయసిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు సత్కారం



నిడమర్రు, మార్చి 15, ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిడమర్రు మండలం అడవికొలను గ్రామంలో ఆదర్శ గ్రామ సంఘం, డ్వాక్రా వోబీలు, వీవోఏలు, ఎస్ఈపీ స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ పాలా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో మహిళలు చదువుకోవాలని, అప్పుడే కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. వైసీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలతో శాంతి సమాజ స్థాపన : బైబిల్ మిషన్



తాడేపల్లిగూడెం,మార్చి15,ప్రభాతవార్త : క్రీస్తు బోధనలతో శాంతి సమాజాన్ని స్థాపించవచ్చునని బైబిల్ మిషన్ సారధులు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం ప్రత్తిపాడులో బుధవారం బైబిల్ మిషన్ సభ ఘనంగా ప్రారంభమైంది. స్థానిక చర్చి ప్రాంగణంలో క్రీస్తుని సిలువ ప్రభావ వెల్లువ పేరుతో బైబిల్ మిషన్ ఆధ్వర్యంలో ఒక రోజు సభ నిర్వహించారు. దీనికి బైబిల్ మిషన్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ ఎం.డేవిడ్ పాల్, రెవరెండ్ ప్రవీణ్ వలీసేం, రెవరెండ్ ఏసుదానం లు కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు. బైబిల్ మిషన్ ఉపాధ్యక్షులు రెవరెండ్ జాన్ దేవదాసు, కార్యదర్శి రెవరెండ్ ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలు రెవరెండ్ సుధాకర్, రెవరెండ్ హార్మోన్‌రావు లు పాల్గని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఎవరినీ ద్వేషించకుండా క్రీస్తు బోధనలను సమాజానికి చాటి చెప్పేందుకు ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిలువ ధ్యాన దినాలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ప్రపంచ మానవాళికి శాంతి, సమాధానం, సౌభ్రాతృత్వాన్ని క్రీస్తు ప్రభోదించారన్నారు. దేవుడి పనికి ఏదీ అడ్డంకి కాదని, ముందుకు సాగుతూనే ఉంటుందన్నారు. ఈ సభలో పెద్ద ఎత్తున దైవ సేవకులు, విశ్వాసులు పాల్గన్నారు.

## ఈనెల 5వ తేదీన పెనుమంట్రకు బైరెడ్డి



పెనుమంట్ర,మార్చి-15, ప్రభాతవార్త: మండలంలోని పెనుమంట్ర వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి విజయవాడ లో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న ఏప్రిల్-05 వ తేదీన పెనుమంట్ర శ్రీ కనక దుర్గమ్మ తీర్థ మహోత్సవానికి రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించి నట్లు తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి 5వ తేదీన పెనుమంట్ర బైరెడ్డి రాక పట్ల తామంతా ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## నిడదవోలు అసెంబ్లీ బిజెపి కోఆర్డినేటర్ గా బండి సత్యనారాయణ

నిడదవోలు మార్చి 15 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీలకు నూతన కో ఆర్డినేటర్ లను జిల్లా బిజెపి అధ్యక్షులు బొమ్ముల దత్తు ప్రకటించారు. నిడదవోలు అసెంబ్లీ స్థానానికి బండి సత్యనారాయణ కో ఆర్డినేటర్ గా నియమితులైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నిడదవోలుకు చెందిన బండి సత్యనారాయణ పిజి చేసి, సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ముఖ్యంగా అలయన్స్ క్లబ్ చార్టర్ గవర్నర్ గా చేసిన సేవలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. క్లబ్ పక్షాన ఈయన చేసిన సేవను గుర్తించి యూఎస్ఏ కి చెందిన హార్వర్డ్ బైబిల్ యూనివర్సిటీ స్పందించి, ఏపీ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీపార్థ చేతుల మీదుగా అమరావతిలో డాక్టరేట్ ప్రదానం చేసింది. రాజకీయాల పట్ల ఆసక్తితో 2009లో లోక్ సత్తా లో చేరిన సత్యనారాయణ 2013లో బిజెపి ఆకర్షితులై ఆ పార్టీలో చేరి, 2021లో బిజెపి నిడదవోలు పట్టణ శాఖ అధ్యక్షునిగా నియమితులై, పార్టీ అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో ముందంజలో నిలిచారు. ఈయన పట్టుదల, కార్య దక్షత గమనించి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు రాజమండ్రి జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు కీలకమైన నిడదవోలు కోఆర్డినేటర్ గా నియమించారు. 2024 ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా చేసిన దిశా నిర్దేశానికి అనుగుణంగా పనిచేసి పార్టీని విజయ పథాన నడిపిస్తానని బండి సత్యనారాయణ చెప్పారు.

## నిడదవోలు కోర్టులో 18న లోక్ అదాలత్

నిడదవోలు మార్చి 15 ప్రభాతవార్త : జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఈ నెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న లోక్ అదాలత్ లో భాగంగా నిడదవోలు కోర్టు నందు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి. పి. శ్రీనివాస్ వర్చువల్ సమావేశం నిర్వహించి తెలియజేశారు. ఈ లోక్అదాలత్ నందు కుటుంబ వివాదాల కేసులు మనోవర్తి కేసులు పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కక్షిదారులు, న్యాయవాదులు, ఈ అదాలత్ ను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం అర్జునుడు నిడదవోలు ఎస్సై నాగరాజు చాగల్లు ఎస్సై న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మతల్లి ఆలయ సన్నిధిలో రోషన్ కుమార్ కు చిరు సత్కారం



లింగపాలెం ప్రభాత వార్త మార్చి 15... వేదపండితులు శ్రీ కటకం చందు శర్మ వేద మంత్రాలతో ఆశీస్సులు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీ బొల్లిన సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ అంకమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణ సమయంలో శ్రీ రోషన్ కుమార్ ఎంతో తోడ్పాటు అందిచారని కొనియాడారు గ్రామంలో మొట్ట మొదటి కరోనా కేసు నమోదు అయినప్పుడు రెడ్ జోన్ గా ప్రకటించిన సమయంలో సుమారు 100 కుటుంబాలకు నిత్యవసరాలు అందించి ఆసరాగా నిలిచారని శ్రీ సొంగా రోషన్ కుమార్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రజాక్షేత్రంలో తిరుగులేని శక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. సేవాభావంతో ఎందరో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న శ్రీ సొంగా రోషన్ కుమార్ కు అంకమ్మతల్లి వారి ఆశీస్సులు నిండుగా మెండుగా ఉండాలని కోరుకుంటూ శ్రీ చందు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు శ్రీ బొల్లిన పుల్లారావు దంపతులు మరియు భక్తులు మిషన్ హోప్ టీం సభ్యులు పాల్గొన్నారు

## ఏప్రిల్ 5 న ఛలో ఢిల్లీ...



మార్చి 15, ప్రభాతవార్త : మతోన్మాద కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో దేశ భవిష్యత్తుకు ప్రమాదం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు విమర్శ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం, లికేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ.. లక్షలాది మందితో జరుగుతున్న కార్మిక,కర్షక ఐక్యతా ర్యాలీలి ని విజయవంతం చేయాలని సిఐటియు , ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘంలి మండల కమిటీల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కరపత్రాలను బుధవారం స్థానిక ధర్మాజీగూడెం సివిల్ సప్లై గోదాముల వద్ద విడుదల చేశారు ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కరపత్రాలు విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంపదనంతా పెట్టుబడిదారులు, కార్పొరేట్లు దోచుకుంటున్నారని చెప్పారు. దేశ ప్రజలపై ఎక్కువ పన్నులు మోపడంతో మధ్యతరగతి, సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన చేశారు. నవరత్నాలుగా పేరొందిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని చెప్పారు. లేబర్ కోడ్ ల పేరుతో కార్మిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు భద్రత లేకుండా చేస్తున్నారని అన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టి రైతులను బిచ్చగాళ్లుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు రక్షణగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. కౌలు రైతులకు రక్షణ లేదన్నారు. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలపై దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని,రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తోందన్నారు.కేంద్రం విధానాలతో రాజ్యాంగం పెను ప్రమాదంలో పడిందని, దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని చెప్పారు. ఈ ప్రజావ్యతిరేక, మతోన్మాద, నియంతృత్వ భాజపా ప్రభుత్వానికి బుద్ధి చెప్పకుంటే ఈ దేశ సంపద అంతా అదానీ, అంబానీల చేతుల్లోకి వెళ్లిపోతుందని అన్నారు. ఈ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రైతులకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం తేవాలని, సమగ్ర రుణమాఫీ అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కూలి రోజుకు రూ.600 ఇవ్వాలని, కౌలు రైతులకు సమగ్ర చట్టం తేవాలని కోరారు. చలో ఢిల్లీ విజయవంతం కోరుతూ దశలవారీగా ఇంటింటా ప్రచారం, జాతాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ షరీఫ్, షేక్ మస్తాన్ వలి, ఎస్.రాంబాబు, ఎం. నాగరాజు, వల్లి తదితరులు పాల్గొన్నారు.

## బేటీ బచావో- బేటీ పడావో అమలులో జిల్లాను ఆదర్శంగా నిలపండి : కలెక్టర్





ప్రభాతవార్త-ఏలూరు : ఆడ పిల్లల జనన నిష్పత్తిని పెంచడం, విద్యను ప్రోత్సహించడం ద్వారా ఆదర్శ జిల్లాగా నిలపాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మరియు మిషన్ శక్తి ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమ వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ బేటా బచావో-బేటా పడావో కార్యక్రమం మన జిల్లాకు ఈ సంవత్సరం అమల్లోకి రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లల జనన నిష్పత్తిని పెంచడం, వారి విద్యను ప్రోత్సహించడం, వారికి రక్షణ కల్పించడం తదితర అంశాల్లో ఏలూరు జిల్లాను ఆదర్శంగా రూపుదిద్దాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ పరిధిలో జనన, మరణాల నమోదును రిజిష్టరులో పొందుపరచడం జరుగుతుందని దీని ఆధారంగా ప్రతి నెలా ఈ డేటాను సేకరించి ఆడపిలల సెక్స్ రేషియో ఎక్కడ తక్కువగా ఉందో గుర్తించవచ్చున్నారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు కూడా గర్భిణీ స్త్రీలను గుర్తించి రిజిష్టర్లలో నమోదు చేస్తారని దీని ఆధారంగా సెక్స్ రేషియో తెలుసుకోవచ్చున్నారు. అలాగే స్కానింగ్ సెంటర్లలోను అబార్షన్ చేసే డాక్టర్లను గుర్తించాలని వారిపై చట్ట ప్రకారం కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. సెక్స్ రేషియో కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంపై నెల నెలా సమీక్షించుకోవాలని దీనికి ఎంపిడిఓ ఇన్చార్జిగా ఉంటారని తెలిపారు. స్కూల్స్ లోను, కాలేజీలలోను బాలికలు డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలని దీనిపై కాలేజీల్లోను, పాఠశాలల్లోను అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బాలికల మనుగడకు ఎదురయ్యే ఎటువంటి ఆటంకాలైనా నిరోధించడానికి దేశంలో సమానహక్కుల పురోభివృద్ధికి రక్షణకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. డ్రాప్ అవుట్ తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆడపిల్లను పుట్టనిద్దాం-ఆడపిల్లను రక్షిద్దాం-చదివిద్దాం ప్రతిజ్ఞ చేయించారు. ఈ వర్క్ షాపులో మిషన్ శక్తి ప్రోగ్రాం పరిపాలన అధికారిణి నిర్మల మాట్లాడుతూ ఉజ్వల స్కీమ్, ఒన్ స్టాప్ సెంటర్, వీడియో కాన్ఫరెన్స్, నారీఅధాలత్, శక్తిసదన్, విడోస్ తదితర అంశాలపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జెడ్పి సిఇఓ రవికుమార్, డిఎంహెచ్ఓ డా. డి.ఆశా, డిఇఓ రవిసాగర్, ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఆర్డిఏ పిడి విజయరాజు, ఏలూరు మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, డిపిఓ మల్లిఖార్జునరావు, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూధనరావు, డిసిపిఓ సూర్యచక్రవేణి, కాలేజీ ప్రిన్సిపాల్స్, అంగన్ వాడీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఇంటర్ పరీక్షలకు జంగారెడ్డిగూడెంలో ఏడు కేంద్రాలను రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటు చేసింది. బుధవారం జరిగిన ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 2539మంది విద్యార్థులు హాజరయ్యారు. కస్టోడియన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, విద్యావికాస్, త్రివేణి, సూర్య, శ్రీరామచంద్ర, వికాస్, శ్రీవేంకటేశ్వర కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్‌ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## మండల టీడీపీ కార్యాలయానికి ఎన్టీఆర్ విగ్రహం బహూకరణ



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఏలూరు మాజీ ఎం.పీ మాగంటి బాబు బుధవారం జంగారెడ్డిగూడెం మండల టీడీపీ కార్యాలయానికి ఎన్టీఆర్ విగ్రహాన్ని మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణకు అందజేశారు. ఈ విగ్రహాన్ని బహూకరించిన మాజీ ఎం.పీ మాగంటి బాబుకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రతినిధి ఘంటా శ్రీను, చింతలపూడి యువనాయకుడు బొమ్మాజీ అనిల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల ప్రయోజనాలకు రక్షణ కల్పించాలి : డీఎస్ఓ వెల్లడి





ప్రభాతవార్త-ఏలూరు : వినియోగదారుడి ప్రయోజనాన్ని పరిరక్షించి, ఉన్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉత్పాదనలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కల్పించిన చట్టాలపట్ల కనీస అవగాహన కలిగి ఉండటం అందరి బాధ్యతని జిల్లా పౌర సరఫరాల అధికారి సత్యనారాయణరాజు అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వినియోగదారుల కమీషన్ సభ్యురాలు వి. శ్రీనాగలక్ష్మి, జిల్లా వినియోగదారుల సంఘం ప్రతినిధులు కట్టా సత్యనారాయణ, కె. రామచంద్రరావు, డా. విజయకృష్ణ, తదితరులును పూలమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్. సత్యనారాయణరాజు మాట్లాడుతూ మొదటిసారిగా వినియోగదారుల రక్షణ చట్టం 1986లో అమల్లోకి వచ్చిందన్నారు. కాలానుగుణంగా వినియోగదారుల అవసరాలు మారుతున్న దృష్ట్యా దానికి అనుగుణంగా ఆ చట్టంలో ఉన్న లోటుపాట్లను సమీక్షించి దానిస్థానే కొత్తగా వినియోగదారుల రక్షణ చట్టం 2019లో ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. తద్వారా వినియోగదారులకు సాధ్యమైనంత సత్వర న్యాయాన్ని అందించడానికి వీలైందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడంలో ఎప్పుడూ పౌర సరఫరాల శాఖ సంసిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వినియోగదారుల కమీషన్ సభ్యురాలు వి.శ్రీనాగలక్ష్మీ మాట్లాడుతూ వస్తువుల నాణ్యత ఇతర వివరాలను తెలుసుకునే హక్కు ప్రతి వినియోగదారుడికి ఉందన్నారు. ఏదైనా ప్రమాదంలో ఇంటి యజమాని మరణస్తే కుటుంబానికి ఆసరాగా ఉండే విధంగా ప్రవేశపెట్టిన ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై) పథకం ద్వారా రూ.2 లక్షల వరకు ప్రయోజనం పొందవచ్చున్నారు. వినియోగదారుల అకౌంట్ నుంచి సంవత్సరానికి ఒకసారి రూ.436 బ్యాంకు ఖాతా నుంచి జమ చేయాల్సి ఉంటుందన్నారు. ఇటువంటి పలు పథకాలపై వినియోగదారుల అవగాహన ఎంతో అవసరం అన్నారు. అదే విధంగా వంటగ్యాస్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించినా, ఆస్తినష్టం జరిగినా భీమా నష్టపరిహారం అందుతుందని వివరించారు. వార్షిక ఆదాయం తక్కువఉన్న వారు విద్యా అడ్వాన్స్ తీసుకున్న సమయంలో వడ్డీ రాయితీ గురించి ముందస్తుగా బ్యాంకర్లను అగిడితెలుసుకోవాలన్నారు. బ్యాంకుకు సంబంధించిన ఖాతా నెంబరు, పిన్, ఓటిపి వంటి సమాచారాన్ని ఎవరికి ఇవ్వకూడదని ఆమె సూచించారు. జిల్లా వినియోగదారుల సంఘం ప్రతినిధులు కట్టా సత్యనారాయణ, కె. రామచంద్రరావు, డా. విజయకృష్ణ తదితరులు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టంలోని పలు అంశాలను వివరించారు. వినియోగదారుల్లో చైతన్యం ఉన్నప్పుడే ప్రశ్నించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా తూనికలు కొలతలు శాఖ డిప్యూటీ కంట్రోలర్ హరిప్రసాద్, వాణిజ్య పన్నుల శాఖ డిసిటిఓ జె శ్రీనివాసరావు, డ్రగ్ ఇన్స్పెకర్ డి.సునీత, ఫుడ్ సేఫ్టీ ఆఫీసరు కె. రామరాజు, ఎపిఇపిడిసిఎల్ డిప్యూటీ డిఇ ప్రసాద్, తదితరులు వినియోగదారుల పరిరక్షణకు కల్పించబడిన పలు అంశాలను వివరించారు. వంటగ్యాస్ సరఫరాకు సంబంధించిన సమస్యలను 1906 నెంబరుకు, విద్యుత్ సమస్యలను విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక 1912 కాల్ సెంటరుకు తెలియజేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డా. డి.ఆశ, పౌర సరఫరాల జిల్లా మేనేజరు మంజూ భార్గవి, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, ఎల్డిఎం ఎస్.ఎస్‌వి. వెంకటేశ్వరరావు, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి బి. బెన్నీ, తదితరుల పాల్గొన్నారు.

## అన్నక్యాంటిన్‌కు 815వ రోజు



పాలకొల్లు - ప్రభాతవార్త : స్థానిక అన్నక్యాంటిన్‌లో 815వ రోజు తెలంగంశెట్టి యోగేంద్ర సత్యనారాయణ జయంతి సందర్భంగా అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి విజయ, సాయిరామ్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. పేదలకు అన్నదానం జరిపారు.

## ఇక్కడ స్తంభాలే వెలుగుతున్నాయి



నరసాపురం - ప్రభాతవార్త : మున్సిపాలిటీల్లో వీధి దీపాల స్తంభాలకు త్రివర్ణ వెలుగుల విద్యుత్ దీపాలను ఏర్పాటుచేసారు. అయితే పలుచోట్ల స్తంభంపైనవున్న వీధిదీపం మాత్రం వెలగడంలేదు. కేవలం స్తంభానికి చుట్టిన రంగుల చిన్నబల్బులు మాత్రమే వెలుగుతున్నాయి. స్థానిక వలందరరేవులో మూడంతుల స్తంభాలకు ఇదే పరిస్థితి. మున్సిపాలిటీల్లో పలువార్డుల్లో వీధి దీపాలు అత్యంత అధ్వానంగావున్నాయి. కొన్ని వీధుల్లో ఒక్క దీపం కూడా వెలగకపోవడంతో అంధకారంలో వార్డు ప్రజలు ఊరకుక్కల మధ్య భయంతో బిక్కుబిక్కుమంటూ వెళుతున్నారు.

## సబ్ కలెక్టర్ ఎం సూర్య తేజ ఆకస్మిక తనిఖీ..



పెనుగొండ మార్చి 15 ప్రభాతవార్త: స్థానిక ఎస్ వి కె పి పితాని వెంకన్న, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బుధవారం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ ఆకస్మిక గా తనిఖీ చేశారు. సీసీ కెమెరాలు. తాగునీరు, ప్రాథమిక చికిత్స , బెంచీలు విద్యార్థుల హాజరు తదితర విషయాలను కళాశాల ప్రిన్సిపల్ కొల్లి వెంకటరామ సూర్యనారాయణలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 144 సెక్షన్ అమలులో ఉన్నందున. పాలకొల్లు, పెనుగొండ తదితర ప్రాంతాల్లో పరీక్షా సమయంలో చుట్టుపక్కల జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్ర ప్రాంతాన్ని చరవాణి నిషేదిత ప్రాంతంగా ప్రకటించిన దృష్ట్యా ఏ ఎక్కరూ చరవాణిని తీసుకురాకుడదని ఆదేశించారు కార్యక్రమంలో, తహశీల్దార్ ఎన్. గురుమూర్తిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నాడు.

# రాజస్థాన్‌లో వెకేషన్ టూర్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఏమాత్రం తీరిక సమయం దొరికినా వెంటనే ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో వెకేషన్లు ప్లాన్ చేస్తుంటారనే సంగతి తెలిసిందే.. ఇటీవలే ఆయన పుష్ప2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హైదరాబాద్ షెడ్యూల్ ముగించి వెంటనే ఫ్యామిలీతో చిన్నపాటి వెకేషన్ ప్లాన్‌చేశారు.. వేసవి కాలం పెరగటానికి ముందుగానే ఆయన రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారని తెలిసింది.. బన్నీ తన సతీమణి స్నేహారెడ్డి పిల్లలు ఆయాన్, అర్హలతో కలిసి చిన్నపాటి ట్రిప్‌కు వెళ్లారు. ప్రస్తుతం రాజస్థాన్–బర్వారాలో వెకేషన్‌ని ఆస్వాదిస్తున్నారు. బర్వారాలోని సిక్స్ సెన్సేస్‌ఫోర్ట్ ముందు ఫ్యామిలీతో దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా అది వైరల్‌ఆ అయ్యింది.. ఈ ఫొటోతో ఒక క్యాప్షన్ ను పెట్టారు. ఇక్కడ చాలా అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాదించేందుకు కావాల్సిన సమయంఉంది. కుటుంబంతో ఒక చిన్న స్వీట్ బ్రేకన..'అని క్యాప్షన్ పెట్టారు. కాగా బన్నీ ఈనెలాఖులో పుష్ప2 చిత్రీకరణను పున:ప్రారంభించనున్నారు. ఈచిత్రాన్ని సుకుమార్ తెరకెక్కిస్తున్నారు.

# 'ఫలానా అబ్బాయి ..ఫలానా అమ్మాయి' నుంచి మరో సాంగ్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి...పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. టీజీ విశ్వప్రసాద్, దాసరి పద్మజ నిర్మాతలు. ఈనెల 17న విడుదల



కానుంది.. ఈచిత్రంనుంచి వివేక్ సాగర్ సంగీతం అందించిన 'కఫీఫీ' పాటను విడుదల చేశ్శారు. ఈ లిరికల్ వీడియోను బుధవారం విడుదల చేశారు. ఈ పాట అందరినీ ఉత్సాహంలో నింపేసింది.. ఇందులో హీరోహీరోయిన్ల డ్యాన్స్ ఆకట్టుకుంది..

# కామెడీ డ్రామాగా 'భువన విజయమ్'

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్, యలమంద చరణ్ హిమాలయా స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా కామెడీ డ్రామా భువన విజయమ్.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశ్శారు.. టీజర్ ఒక ఆసక్తికరమైన వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమైంది.. ఒక హీరో,, అతని కథేంటో అతనికే తెలియదు.. ఒక ప్రొడ్యూసర్.. తనకి జాతకాల పిచ్చి.. ఒకరంటే ఒకరికి పడదు.. ఎనిమిది మంచి రచయితలు, చనిపోయినా కూడ ఇంకా మనసుల మధ్య



తిరుగుతున్న ఓ ఆత్మ. చావు బతుకుల మధ్య ఉన్న కూతురిని బతికించుకోవటానికి ఓ తండ్రి పడే వేదన.. పది లక్షలు.. ఎనిమిది మంది. ఏడు కథలు. నాలుగు గోడలమధ్య మూడు గంటల కాలంలో ఇద్దరు చావాలి... ఈ కథ తేలాలి.. అంటూ సాగిన వాయిస్ ఓవర్.. ఒక్కొక్కపాత్రను పరిచయం తీరు ఆకట్టుకుంది.. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.. శ్రీమతి లక్ష్మి సమర్పిస్తున్న ఈచిత్రంలోగోపరాజు రమణ, రాజన తిరందాసు, రాఘవ, ఆనంద్ తదితరులు నటిస్తున్నారు.. వేసవిలో ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

# చెంగారెడ్డి క్యారెక్టర్‌లో జోజు జార్జ్



పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయు క్తంగా నిర్మిస్తున్న చిత్రం నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశకు చేరుకున్నాయి.. వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లో నాలుగో సినిమాగా రూపొందుతోంది..ఈచిత్రం ద్వారా శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని నిర్మాతలు ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర సమర్పకులుగా వ్యవహరిస్తోంది.. వైష్ణవ్ ఈచిత్రంలో మాస్ అవతార్‌లో కన్పించనున్నారు. ఈచిత్రం నుంచి విలన్‌పాత్రధారి పాత్రను పరిచయం చేశారు.. తాజాగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశ్శారు. ప్రముఖ మలయాళ నటుడు జోజు జార్జ్ ఈచిత్రంలో చెంగారెడ్డి అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు.. పూర్తిస్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. త్వరలో చిత్రం టైటిల్, మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'విల్లా 369' ఫస్ట్‌లుక్ విడుదల



విగన్ క్రియేషన్స్ సమర్పణలో విజయ్, శీతల్‌బట్ హీరో, హీరోయిన్లుగా సురేష్ ప్రభు దర్శకత్వంలో విద్య గణేష్ నిర్మాతగా, డాక్టర్ రాకేష్ సహనిర్మాతగా కలిసి చేస్తున్న చిత్రం విల్లా 369.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు.. దర్శకుడు మంచి కథను ఎంచుకున్నారని ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. నిర్మాత మాట్లాడుతూ,మంచి టీంను ఎంపిక చేసుకోవటం జరిగిందన్నారు. అందరూ చక్కటి అవుట్‌పుట్ ఇచ్చారన్నారు.. మహావీర్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు.. త్వరలోఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు సురేష్ ప్రభు తదితరులు మాట్లాడారు.




# అందాల భామ బిజీబిజీ

కృతిశెట్టి.. తెలుగులో ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిందీ కన్నడ భామ.. తొలి సినిమాతోనే హిట్ అందుకుంది.. అంతేకాదు ఏకంగా 100 కోట్ల క్లబ్‌లో ఆచిత్రం జాయిన్ అయ్యింది.. తర్వాత ఆమె చేసిన రెండు సినిమాలు హిట్‌లుగా నిలిచాయి.. ప్రస్తుతం ఈభామ నాగచైతన్య హీరోగా చేస్తున్న 'కస్టడీ'లో నటిస్తోంది.. ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఆపై శర్వానంద్–శ్రీరామ్ ఆదిత్య కాంబినేషన్‌లో సినిమాను స్టార్ చేయనుంది.. ఇందులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉంటే తమిళంలో సూర్య హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతి ఇప్పటికే హీరోయిన్‌గా ఫిక్స్ అయ్యింది. అంతేకాకుండా శివ దర్శకత్వంలో చేస్తున్న సినిమా కూడ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మలయాళంలో ట్వినో థామస్ హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతిశెట్టి హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఈ మూవీతోనే మైత్రీ మూవీ మేకర్స్ మలయాళంలోకి ఎంట్రీ ఇస్తోంది..మొత్తంగా చూస్తే కృతిశెట్టి రెండు పాన్‌ఇండియా సినిమాలు, మూడు సౌత్ ద్విభాషా చిత్రాల్లో నటించనుండటం విశేషమే.

# వెయ్యినొక్క జిల్లాల వరకు..

రవితేజ తాజా మూవీ 'రావణాసుర'.. తాజాగా టీజర్ ఈచిత్రంపై క్యూరియాసిటీని పెంచేసింది.. ఇందులో రవితేజ డిఫరెంట్ లుక్స్‌లో కన్పిస్తున్నారు. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. హర్షవర్ధన్ రామేశ్వర్, బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. మూడవ సింగిల్ వేయినొక్క జిల్లాల వరకు.. ప్రోమోతో ఆసక్తిని పెంచిన మేకర్స్ తాజాగా లిరికల్ వీడియోతో ముందుకు వచ్చారు. రెట్రో స్టయిల్‌లో ఈ పాట సాగింది.. రవితేజ క్రేజీ డాన్సులు ఆకుట్టుకున్నాయి.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవి స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..



# దిల్‌రాజుసార్ సపోర్ట్ మర్చిపోలేను: వేణు



దిల్‌రాజు సారథ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్ జంటగా నటించారు.. ఈ చిత్రాన్ని వేణు ఎల్దండి తెరకెక్కించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం మంచి హిట్‌ను అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు వేణు మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే.. 20ఏళ్లుగా నటిస్తు న్నాను. రెండు వందల సినిమాలు చేశాను.. మంచి కమర్షియల్ సక్సెస్ రాలేదు.. ఎపుడొస్తుందో తెలియదు. అప్పటి వరకు ఖాళీగా ఉండటం ఎందుకని రాయటం మొదలుపెట్టాను.. కొన్ని సినిమాలకు రాశాను.. నేను రాసిన డైలాగులు, సీన్స్ అన్ని స్క్రీన్‌పై వర్కవుట్ అవుతున్నాయి.. నన్నునేను ప్రమోట్ చేసుకుందామని, రెండు, మూడు కథలను తయారుచేసుకున్నాను.. తర్వాత రెగ్యులర్‌గా అన్పించాయి.. రొటీన్‌కు భిన్నంగా వెళ్లాలనిపించింది. మరాఠీ, మలయాళ సినిమాలు, తమిళ రా మూవీసన నాపై ఎక్కువ ప్రభావం చూపాయి.. అలా మనం ఎందుకు చేయకూడదనే ప్రాసెస్‌లోనే బలగం కథను తయారు చేసుకున్నాను.తెలంగాణ కల్చర్‌లో చేదు నోరు అనేది ఉంది. బలగం సినిమాలో చూపించిన కొమరయ్య క్యారెక్టర్ మా పెద్దనాన్న.. నేను యాక్టర్‌ను కాబట్టి నాకోసం రాసుకున్న కథ..అయితే నాపై నాలుగు కోట్ల బడ్జెట్ ఎవరుపెడ్తారు కాబట్టి నా కంటెంట్‌గా 50–60 లక్షల్లో సినిమా తీసేద్దామనుకున్నా.. ఆ సమయంలో నా స్నేహితుడు నిర్మాత ప్రదీప్ చిలుకూరి కలిసినపుడు కథ చెప్పాను.. సరదాగా చెప్పాను.. ఆ తర్వాత దీని వాల్యూ ఏంటో నీకు తెలుసా? అని అన్నాడు..కథ మామూలు యవ్వారంగా లేదు..వేరే రేంజ్‌లో ఉందన్నాడు.. అపుడు శివరాంగారు కథ గురించి మాట్లాడుతూ, ఈ కథ పెద్దవ్యక్తి చేతుల్లోఉంటే మరో స్థాయిలో ఉంటుందని దిల్‌రాజు గారి దగ్గరకు తీసుకొచ్చారు. ఆయనకు కూడ కథ నచ్చటంతో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఇకపై నేను చేయబోయే సినిమాల్లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. అయితే ఏ ఏమోషన్స్ ఉంటాయని ఇపుడే చెప్పలేం..యూనివర్సల్‌గా కథను చెప్పాల్సి ఉంది.. దిల్‌రాజుగారికి ఆల్‌రెడీ ఓ లైన్ చెప్పాను. ఇది కాస్త పెద్దస్పాన్‌లోనే ఉండొచ్చు..

# మోస్ట్ వాచ్డ్10వ నాన్‌ఇంగ్లీష్ సిరీస్‌గా రానా నాయుడు రికార్డు

రానా నాయుడు నెట్‌ఫ్లిక్స్‌లో అనూహ్య స్పందన రాబట్టుకుంటోంది.. అంతేకాదు ఓ అరుదైన ఘనతను సాధించింది.. గ్లోబల్ టాప్ 10 సిరీస్ జాబితాలో స్థానం దక్కించుకుంది. ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసుకుంది.. ఈసిరీస్ గణనీయ సంఖ్యలో వాచ్ అవర్స్ పొందింది.. తప్పకుండా చూడాల్సిన సిరీస్‌గా నిలిచింది.. ముఖ్యంగా రానా నాయుడు తెలుగు మార్కెట్ నుంచి ఇద్దరు ప్రముఖ స్టార్స్ కలిగిన ఉన్న మొదటి నెట్‌ఫ్లిక్స్ సిరీస్.. వీరిస్టార్ పవర్ ప్రేక్షకులను అమితంగా ఆకర్షించింది.. మొదటివారంలో రానానాయుడు 8,070, 000 వాచ్ అవర్స్ పొంది అత్యధికంగా వీక్షించిన నాన్ ఇంగ్లీష్ సిరీస్‌ల్లో 10వ స్థానంలో నిలిచింది.

# ఆస్కార్ పార్టీ ఇచ్చిన రాజమౌళి..

ఆస్కార్ వేడుక ముగిశాక దర్శకధీరుడు రాజమౌళి లాస్‌ఏంజిల్స్‌తో ఆయన అద్దెకు తీసుకున్న నివాసంలో సక్సెస్‌పార్టీ ఇచ్చారు.. ఈ పార్టీలో ఎంఎం కీరవాణి పియానో వాయిస్తూ ఆహ్లాదం నింపారు.. ఇక ఈ సెలబ్రేషన్స్‌లో ఆర్‌ఆర్‌ఆర్‌కు వచ్చిన అవార్డులు అన్నింటినీ కూడ ఒకే చోట పెట్టారు. వాటి మధ్యలో ఆస్కార్ అవార్డులను ఉంచారు.. ఇక నాటు నాటు.. సాంగ్ బెలూన్స్



ఆర్‌ఆర్‌ఆర్ బెలూన్స్‌తో ఇల్లు మొత్తం డెకరేట్ చేశారు. దీంతో ఈ ఆస్కార్ సెలబ్రేషన్స్‌ను యూనిట్ చాలా గ్రాండ్‌గా చేసుకుందని తెలిసింది.. ఇక ఇండియాకు వచ్చాక కూడ వారికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పటాఇనకి ఆయా స్టార్లు, అభిమానులు సిద్ధం అవుతున్నారు.. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం కూడ ఆర్‌ఆర్‌ఆర్ టీంకు ప్రత్యేకంగా అభినందించి సత్కరించాలని అందుకు సిద్ధమైందని తెలిసింది.

# నా కల నిజమైంది: సమంత

సౌత్‌స్టార్ భామ సమంత రూత్‌ప్రభు ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'శాకుంతలం'. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ చిత్రంలో సమంత టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. గుణ టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మించారు. ఈచిత్రంలోదేవ్ మోహన్, మోహన్‌బాబు,



అనన్య నాగళ్ల తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం రిలీజన డేట్ దగ్గర పడటంతో యూనిట్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది.. కాగా ఈచిత్రం విజయం కోరుకుంటూ బుధవారం పెద్దమ్మతల్లి ఆశీస్సులు తీసుకున్నారు. సినిమాపై ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉన్న సమంత మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశ్శారు. ఏప్రిల్ 14న శాకుంతలం రిలీజ్ అవుతుందని, నాలో ఉన్న చిన్న పిల్ల సంతోషంతో కేకలు వేస్తోందని, నా జీవితాంతం డిస్నీ సినిమాలను ఇష్టపడతానని, అలా చివరకు అలాంటి దానిలో భాగం అయ్యానని పేర్కొన్నారు. కల నిజమైంది అంటూ పేర్కొన్నారు. సమంత చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'

బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. చైతన్య రావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను సీనియర్ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలనికోరు కుంటున్నానని అన్నారు. దర్శకుడు చెంచు ముద్దు మాట్లాడుతూ, యష్ గంగినేనిగారు నా కథ నచ్చి ఈ అవకాశం కల్పించారన్నారు. యంగ్ టీంతో పనిచేయటం జరిగిందన్నారు. 1980 బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందన్నారు. స్వచ్ఛమైన ప్రేమకథగా ఉంటుందన్నారు. కొన్ని ట్విస్టులు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడ ఉంటాయన్నారు. సహజమైన నేటివిటీతో ఉండటం వల్ల చాలా మందికి వారి పాతజ్ఞాప కాలు గుర్తుకొస్తాయన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ లావణ్య, హీరో చైతన్యరావు, నిర్మాత యష్ రంగినేని తదితరులు మాట్లాడారు. షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు ఈచిత్రం రెడీ అవుతోంది.





# ఆడియెన్స్‌కు కొత్తఅనుభూతి: అవినాష్ కొల్లా



నాని తాజాపాన్‌ఇండియా మూవీ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ఆర్ట్‌డైరెక్టర్ అవినాష్ కొల్లా మాట్లాడారు. ఆయన మాటల్లోనే..దసరా కథా నేపథ్యం పూర్తిగా భిన్నమైంది.. తెలంగాణలోకి ఒక ఊరికి సంబందించిన కల్చర్ , అలవాట్లు, కట్టుబాట్లు ఉంటాయి.. ఆ ఊరికి కోల్‌మైన్ దగ్గరగా ఉంటుంది.. దీంతో పెద్దపెద్ద వాహనాలు ఊరి నుంచే వెళ్తాయి.. దానికారణంగా సహజంగానే రస్టిక్ టోన్ వచ్చింది. నానిగారితో జర్నీ చాలా బాగుంది.. నాకుపేరు వచ్చే కంటెంట్ ఉన్న సినిమాలు నానిగారి వల్లే వచ్చాయి.. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నా వంతు న్యాయం చేస్తున్నాను.. ఈసినిమా కథకు విధమైన ఊరు కావాలి... దాని కోసం అడవిలాంటి ఒక ఖాళీ ప్రదేశం తీసుకుని భారీ విలేజ్ సెట్ వేశాం... ఇల్లు, స్కూలు, ఒక మైదానం, బార్ ఇలా ఒక ఐదు వందల మంది నివసించే గ్రామాన్ని నాచురల్‌గా క్రియేట్ చేశాం.. 98శాతం షూటింగ్ సెట్‌లోనే జరిగింది. ఒక కొత్త దర్శకుడికి ఇంత మంచి స్పెషాలిటీ ఇవ్వటం నిర్మాతల గొప్పతనం.. ఈ కథ అంత గ్రాండ్‌నెస్‌ను కోరుతుంది.. ఇంత మంచి కథకి ఖర్చు చేయటం అవసరమే.. రాత్రిళ్లు ఎక్కువ షూటింగ్ ఉండేది.. దాదాపు 800పైగా పనిచేశారు. బుల్‌డూజర్, క్రెయిన్ ఎపుడూ సెట్‌లోనే ఉండేది. దాదాపు 23 ఎకరాల్లో సెట్ వేశాం.. కొత్తగా చేయబోయే సినిమాలు ఉన్నారు. శంకర్, రామ్‌చరణ్ గారి సినిమా, నాని 30, ఏజెంట్ చిత్రాలు జరుగుతున్నాయి.





# ఎండిన ఆకులు, పూలతో సబ్బులు..

రాలిపోయిన ఆకులూ, ఎండిపోయిన పువ్వులూ కనిపిస్తే తీసి పడేయడమే మనికి తెలుసు. వీటితో కూడా సౌందర్య ఉత్పత్తులు తయారు చేస్తున్నారు విశాఖపట్నానికి చెందిన కాకొల్లు వాసవీకాంత్. మరెందరో గిరిజన మహిళలకు ఉపాధినీ కల్పిస్తున్నారు. ఆ అనుభవాల్ని తెలుసుకుందాం.

మన ఆలోచనల్లో స్పష్టత ఉంటే.. ఎవరేం అనుకున్నా, ఎందరు కాదన్నా కూడా అనుకున్నది సాధించొచ్చు. ఇంకా నా స్వీయానుభవం. లక్షల ఆదాయాన్నిచ్చే బ్యూటీ క్లినిక్‌లను తీసేసి, సౌందర్య ఉత్పత్తుల తయారీ మొదలుపెట్టినప్పుడు అంతా నన్ను విమర్శించినవారే. ఇప్పుడు ఇబ్బందులు దాటి విజయపథంలో పరుగులు తీస్తుంటే అంతా శభాష్ అంటున్నారు. నేను పుట్టి పెరిగిందంతా విజయవాడలో, ఇంటర్మీడియట్ అవగానే పెళ్లయ్యింది. మా ఆయన కేశవ్‌మూర్తి స్టీల్ ప్లాంట్‌లో మేనేజర్. దాంతో మేం విశాఖపట్నంలో స్థిరపడ్డాం. నాకు చిన్నప్పటి నుంచీ వ్యాపారం చేయాలన్న భావన బలంగా ఉండేది. అందుకు చాలా రకాలుగా ఆలోచించా. చివరికి సౌందర్య చికిత్సలకు ఉన్న డిమాండ్ గుర్తించి ఈ రంగంలో అడుగు పెట్టా. నైపుణ్యంకోసం కాస్మెటాలజీ, అరోమా, మసాజ్ థెరపీ కోర్సులు పూర్తిచేశా.

**ఎన్నో ఎదుర్కొన్నా...** మొదట నా బ్యూటీ క్లినిక్ కోసం నిపుణుల సాయంతో సహజ పద్ధతుల్లో సౌంద్య లేపనాలు తయారు చేయడం ప్రారంభించా. అప్పుడప్పుడే బ్రాండెడ్ ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్న రోజులవి. ఆకులూ, పువ్వులూ, మూలికలతో చేసిన వీటిని ఎవరు వాడతారు. ఇదంతా వృథా అంటూ చాలామంది విమర్శించారు. మన ఏం ఆహారంగా తీసుకుంటామో అదే మన చర్మ సంరక్షణకూ ఉపయోగపడుతుందని నా నమ్మకం. అందుకే ఎవరి మాటల్నీ పట్టించుకోలేదు. రెండేళ్ల ప్రయోగాల అనంతరం.. 2009లో 'నాహ' పేరుతో వాటిని మార్కెట్ లోకి తెచ్చాం. ఇప్పుడు బయట దొరకే సబ్బులన్నీ కొన్ని నిమిషాల్లోనే తయారవుతాయి. కానీ రసాయనాలు లేకుండా ఒక సబ్బు తయారీకి కనీసం 4-6 వారాలు పడుతుంది. బొప్పాయి, మామిడి వంటి వాటితో సబ్బు తయారు చేస్తుంటే వాటి గుజ్జుని మాత్రమే వాడి చేస్తాము. మేం అనుసరించే పద్ధతులు వల్ల ఓ సమయంలో వచ్చే ఆదాయం కంటే వాటిని తయారు చేయడానికి అయ్యే ఖర్చే ఎక్కువగా ఉండేది. దీంతో బంధువులూ, కుటుంబ సభ్యులూ అంత నాణ్యమైన వస్తువులు అందించి ఏం సంపాదిస్తున్నావు అనేవారు. అయినా, ఎప్పుడూ వెనకడుగు వేయాలను కోలేదు. సహజ ఉత్పత్తుల ప్రయోజనాలను గ్రామాలకు వెళ్లి వివరించేదాన్ని. అన్ని ప్రయత్నాలూ చేశాక. ఓసారి వాడిన వారు మళ్లీ మళ్లీ అడుగుతుంటే నాలో ఉత్సాహం పెరిగేది. క్రమేపీ మా ఉత్పత్తులకు ఆదరణ పెరిగింది. దీంతో బ్యూటీ క్లినిక్‌ల నిర్వహణ కష్టంగా మారడంతో 2008లో వాటిని మూసేసి పూర్తిగా సౌందర్య లేపనాల తయారీనే ఎంచుకున్నా. మేము చేసిన సబ్బులు, నూనెలు, షాంపూలు ఇతర వస్తువులను పెద్ద సంస్థలు కొన్ని వారి బ్రాండ్ పేరుతో అమ్ముతుంటాయి. యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి చోట్లకీ మా ఉత్పత్తులు వెళుతున్నాయి.

**గృహిణుల కు ఉపాధి...** సౌందర్య ఉత్పత్తుల తయారీకి అవసరమైన ఆకులూ, పువ్వులూ, పండ్లూ వంటి వాటిని ప్లాంట్ బ్యాంక్ పేరుతో గ్రామీణ మహిళల నుంచి సీజన్‌లవారీగా సేకరిస్తాం. వాటిని కొబ్బరినూనెలో ఉంచి తర్వాత వాడతాం. ప్రస్తుతం మా సంస్థలో 30 మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం జూనియర్ ఛాంబర్స్ ఇంటర్నేషనల్ (జెసిఐ) వైజాగ్ యునికార్న్స్‌కి ప్రెసిడెంట్‌గా మహిళల వ్యాపారాభివృద్ధికి కృషి చేస్తున్నా. ❑

### చెలి చిట్కా

పసిపిల్లలు న్యాపీరాష్ తో బాధపడు తుంటే.. ఆ ప్రాంతంలో కొద్దిగా ఆలివ్‌నూనె రాస్తే క్రమంగా సమస్య తగ్గుతుంది.



# నిలదీయొద్దు.. నేర్పించండి !

చిన్నారుల్ని పెంచలేక అవస్థ పడుతున్నప్పుడల్లా.. పూర్వం డజనుమంది పిల్లల్ని కూడా ఎలా పెంచేవాళ్లో అని. ఆశ్చర్యపోతుంటాం కదూ! అప్పట్లో ఈ అంతర్జాల మాయాజాలం లేదు కాబట్టి అవలీలగా పెంచేశారు. కానీ, కాలం మారుతూనే ఉంటుందిగా. అందుకు తగ్గట్టే పిల్లలు ఎంత గడుసుతనాలు చూపినా తెలివిగా దారికి తెచ్చుకోవాలి. అందుకు నిపుణులు సూచిస్తున్న సలహాలు పాటించండి.



- పిల్లలకు ప్రపంచ పరిజ్ఞానం ఎక్కువైంది. దాంతో అమ్మా నాన్నలు చెప్పిందల్లా బుద్ధిగా వినడం కంటే మారాం చేయడాలూ, మొండికేయడాలూ ఎక్కువయ్యాయి. అలాంటప్పుడు వెంటనే కోపతాపాలు చూపించొద్దు. కొన్ని నిమిషాల పాటు మౌనంగా ఉండండి. శ్వాసను గమనించండి. కమ్ముకొచ్చిన ఆవేశం తగ్గి ప్రశాంతత వస్తుంది. అప్పుడు కంఠం హెచ్చించకుండా వీలైనంత సౌమ్యంగా మాట్లాడండి. కోప్పడుతున్నట్లో, నిలదీస్తున్నటో ట్ల కాకుండా చేసిన తప్పు గ్రహించేలా చెప్పండి రాబోయే అనర్థాలను వివరించండి. 2. మీ స్వరం శాంతంగా ఉన్నప్పటికీ ఆలోచనలు స్థిరమని చిన్నారికి అర్థం కావాలి. మీరు చెప్పిన నియమాలేంటో, వాటిని అమలుపరచపోతే పరిణామాలు ఎలా ఉంటాయో స్పష్టంగా చెప్పండి. మరోసారి తప్పు జరిగితే ఉపేక్షించనని నెమ్మదిగానే అయినా గట్టిగానే చెప్పండి.
- చిన్నతనంలో చెప్పింది వినకపోతే పెద్దయ్యాక ఎన్ని అగచాట్లు ఉంటాయో ఉదాహరణలతో చెప్పండి. పిల్లలు వినయంగా ఉంటే ఎంత ముచ్చటేస్తుందో, ఎదురుచెబితే ఎంత అసహనం కలుగుతుందో కథల ద్వారా అర్థమయ్యేలా చెప్పండి. ఇలాంటి కథలూ, ఉదంతాలూ చక్కటి వ్యక్తిత్వానికి దారి చూపిస్తాయి.
- చిన్న మంచి పని చేసినా తప్పకుండా మెచ్చుకోండి. ప్రశంసలు ప్రోత్సాహాన్నిచ్చి మరిన్ని మంచి పనులకు కారణమవుతాయి. అలాగే ఏదైనా తప్పు చేస్తే ఇష్టమైంది ఇవ్వకుండా శిక్షించండి. ఇంకోసారి జాగ్రత్తగా ఉంటారు.
- పిల్లలు ఎంత కోపం తెప్పించినా తల్లీ తండ్రీ ఒకేసారి దండించొద్దు. ఒకరు కోపడినప్పుడు ఆ ఆవేశం నిజమేనని సమర్థిస్తూనే ఇంకోసారి చేయొద్దంటూ రెండోవారు ఊరడించాలి. అప్పుడు చిన్నారికి తన తప్పు తెలిసొస్తుంది. ఒంటరి తనపు దుఃఖమూ ఆవరించదు. ❑

# చిట్టి చేతులకే.. ఈ నెయిల్ పాలిష్ !



బుజ్జాయి గోళ్లు అందంగా కనిపించడానికి ఓ అమ్మ చక్కటి రంగుతో నెయిల్ పాలిష్ వేసేస్తుంది. పెద్దవాళ్లను చూసి 'నాకూ గోళ్లకు రంగు కావాలి' అంటూ మారాం చేసేస్తుంది. ఓ పాప. అందం కోసం అద్దుకునే గోళ్ల రంగులు.. రసాయనాలు లేకుండా సహజ సిద్ధమైన రంగులూ, నూనెలూ వాడి తయారు చేసిన పిల్లల గోళ్ల రంగులూ చాలా రకాలే అందుబాటులో ఉన్నాయి. వీటిల్లోనే కొన్నైతే నాన్ టిక్సిక్ నెయిల్ పాలిష్' పేరుతో పీల్ అప్ చేసేవీ ఉన్నాయి. అన్ని రంగుల్లో ఉండే ఈ నెయిల్ కలర్లను పిల్లల చేతిగోళ్లకు సులువుగా పెట్టొచ్చు. వద్దనుకున్నప్పుడు పొట్టు తీసినట్టుగా తీసి పారేయొచ్చు. ❑



# సింగారంగా సిగ



ఒకప్పుడు జుట్టు అందమంతా కొప్పుతోనే ముడిపడి ఉండేది. కానీ ఫ్యాషన్ రంగంలో వచ్చిన మార్పులతో సరికొత్త హెయిర్‌స్టైల్స్ పుట్టుకొచ్చాయి. కామానే తప్ప పుల్‌స్టాపులుండని ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్తదనం వస్తుంటుంది కదా. అందుకే పాత వాటికి కొత్త పూతలు అద్దుతుంటారు. అందులో భాగంగానే కొప్పు సింగారం మళ్లీ ఈ తరాన్నీ పలకరించేసింది. చీరకట్టుకు ఏ జుట్టు స్టైల్ అయినా నప్పుతుందో లేదో తెలియదు కానీ సిగ మాత్రం కచ్చితంగా అదరిపోతుంది. చూసినవాళ్లంతా 'కొప్పు చూడు కొప్పందం చూడు' అంటూ పొగిడేయాల్సిందే. అందుకే ఇప్పటి అమ్మాయిలకు తగ్గట్టు పోనీటెయిల్ ఉన్నా కొప్పు పెట్టుకునేలా రెడీమేడ్ ముడులొచ్చాయి. ఇప్పుడు వాటిల్లోనే అలంకరించినవీ దొరుకుతున్నాయి. పొడవైన కురుల్ని మూడుసార్లు అలా తిప్పి ఇలా ముడివేసుకుంటే సరిపోదు. ఆ కొప్పు కుదురుగా రావాలంటే దానికి ఎంతో ఓర్పూ, నేర్పూ కావాల్సిందే అంతేనా.. దాని అలంకరానికి ఎంతో సమయమూ అవసరమే మరి.




అదంతా కాసేపు పక్కనపెట్టేయండి ఏది ఏమైనా సరే. పెళ్లికో, పేరంటానికో ప్రత్యేక ఆకర్షణగా నిలవాలంటే చక్కని చీరకట్టి, హుందాతనాన్ని వెంటతెచ్చుకునే కొప్పు వేసుకోవడమంటేనే మాకిష్టం అనే అమ్మాయిలూ లేకపోలేదు. అలాంటి వారికోసమే వాళ్ల ఆనందాన్ని తీరుస్తూ, ఆ పనినీ క్షణాల్లో చేసిపెట్టడానికి ఇదివరకు కొప్పుల క్లిప్పులు వస్తే.. ఇప్పుడేమో స్టోన్ వర్క్, ఆర్టిఫిషియల్ ఫ్లవర్ డెకరేషన్, యాక్సెసరీస్‌తో రెడీమేడ్ బన్స్ వచ్చాయి. ఎలాస్టిక్ బ్యాండ్‌లా సాగే ఈ కొప్పును మన ముడిపైన తగిలించుకుంటే చాలు. రకరకాల ముత్యాలూ, మెరిసే రాళ్లూ, రంగుల పూలూ, చిన్న చిన్న క్లిప్పులతో తయారుచేసిన ఆ కొప్పులు-సిగకి ప్రత్యేక సింగారం అవసరమే లేకుండా చేస్తున్నాయి. ❑



జుట్టు లేకపోయినా కొప్పేయాలనుకున్న అమ్మాయిలు ఇదివరకు సవరాలు వాడేవారు. ఆ తర్వాత క్షణాల్లో కొప్పును తెప్పించే హెయిర్ ఎక్స్‌టెన్షన్ క్లిప్పులు పెట్టి, బంగారు బిళ్లలతో సింగారించుకున్నారు.. ఇక ఇప్పుడేమో ఆ అలంకరణలేవీ అవసరం లేకుండానే చక్కగా ముస్తాబు చేసిన రెడీమేడ్ కొప్పులే దొరుకుఉన్నాయి ?

# బియ్యంపిండి, పచ్చి బఠాణీ రోటీ



రోజూ రుచిగా తినాలి కానీ.. అద్దం నిండి పోతోంది. ఏం చేయాలి? మితిమీరిన బరువు వద్దు. వ్యాయామం మరీ ఎక్కువ చేయలేం. మరేం చేయాలి? బరువు తగ్గాలంటే.. ఏం తినాలో చాలా మంది చెప్తారు.

**కావలసినవి :** బియ్యంపిండి-కప్పు, పచ్చి బఠాణీ-కప్పు, ఉల్లిపాయ-1 , కొత్తిమీర తరుగు-3 టీ స్పూన్‌లు పచ్చిమిర్చి-3, జీలకర్ర-టీ స్పూన్, కరివేపాకు- 2 రెమ్మలు, ఉప్పు- తగినంత, నూనె-టీస్పూన్

**తయారీ :** బఠాణీలను కడిగి ఉడికించి, నీటిని మరో పాత్రలోకి వంపి పక్కన ఉంచాలి. బఠాణీలను మిక్సీలో కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయాలి. అందులో ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర, కరివేపాకు, బియ్యపిండి, జీలకర్ర, మిర్చి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి. మిశ్రమం మరీ గట్టిగా అనిపిస్తే బఠాణీలు ఉడికించిన నీటిని తగినంత తీసుకుంటూ గారెల పిండిలా కలపాలి. అరిటాకు లేదా పాలిథిన్ పేపర్‌కు నూనె రాసి పై మిశ్రమాన్ని పెద్ద ఉల్లిపాయంత తీసుకుని సమంగా అరిశెలాగవత్తాలి. మధ్యలో ఐదారు చోట్ల చిల్లు పెట్టాలి. పెనం మీద కొద్దిగా నూనె వేసి ఈ రోటీని పేపర్ మీద నుంచి జాగ్రత్తగా పెనం మీద జార్చాలి. మీడియం మంట మీద రెండు వైపులా కాల్చాలి. ❑

# చికిత్స, చట్టాన్ని నమ్ముకోండి !


వ్యధ




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** పేదరికం వల్ల వ్యసనపరుడైన వ్యక్తిని పెళ్ళి చేసుకోవలసి వచ్చింది. మార్చుకోవచ్చన్న నమ్మకం నీరుకారింది. సర్దుకుని సంసారం చేసి ఇద్దరు పిల్లలకు తల్లినయ్యాను. భార్యా పిల్లలకంటే ఆయనకు వ్యసనాలు, తిరుగుళ్ల ముఖ్యమయ్యాయి. బ్రతిమాలినా, బెదిరించినా ఆయనలో మార్పురాలేదు. పైగా మరింత దిగజారి పోయారు. చేసేది చిన్న ఉద్యోగం అయినా 20 లక్షలు అప్పులు చేశారు. మూడు రూపాయల నుంచి పదిరూపాయల వరకు వడ్డీ చెల్లిస్తున్నారు. ఒక అప్పుకు వడ్డీ చెల్లించలేక మరొక అప్పు చేస్తూ, అప్పుల ఊబిలో కూరుకుని పోయారు. అప్పుల వారికి భయపడి సెల్‌ఫోన్ ఆపేసి, ఇంటికి రాకుండా బయట తిరుగుతున్నారు. అప్పుల వారు నాపైన, మా అత్తమామలపైన ఒత్తిడి తెస్తున్నారు. మా మామగారు కష్టపడి సంపాదించి కట్టుకున్న ఇల్లు అమ్మేసి బాకీలు తీర్చమంటున్నారు. మా ఆయన కూడ మా మామపై ఒత్తిడి తెచ్చి ఇంటిని అమ్మేసి తన వాటా సొమ్ముతో అప్పులు తీర్చమంటున్నారు. అయితే మా మామ, మరిది ఉన్న ఇల్లు అమ్మి, అప్పులు తీర్చివీధిన పడవలసిన పనిలేదని అంటున్నారు. ఇల్లు అమ్మి అప్పులు తీర్చకపోతే తాను ఆత్మహత్య చేసుకుంటానని మావారు బెదిరిస్తున్నారు. ప్రస్తుతం ఇంటి అద్దె చెల్లించలేక ఇల్లు ఖాళీ చేసి మా అత్తమామలతో కలిసి ఉంటున్నాము. ఉన్న ఇల్లు అమ్మి అప్పులు చెల్లిస్తే నిలువ నీడకూడ ఉండదని మా మామ అంటున్నారు. ఇల్లు అమ్మితే 70 లక్షల వరకు వస్తుంది. మాకు మూడవవంతు ఇచ్చి నా అప్పులకు సరిపోతుంది. మళ్లీ ఆయనలో మార్పు రాకపోతే మాకు బ్రతుకు భారమవుతుందని మా మామ అంటున్నారు. ఆయన ఒక ప్రైవేటు షాపులో పనిచేస్తూ కష్టపడి పైకి వచ్చారు. మావారు ఇంటర్ వరకు చదివి ఒక ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. ఆయనకు ఇప్పుడు 15 వేలు జీతం వస్తోంది. ఆయన తీరు బాగలేనందున రెండు సార్లు ఉద్యోగం నుంచి తొలగించారు. నేను వెళ్ళి ప్రాధేయ పడితే దయతలసి తిరిగి కొనసాగించారు. నేను పదవతరగతి వరకు చదువుకున్నాను. ఏదైనా ప్రైవేటు సంస్థలో పని చేస్తే నెలకు పదివేలైనా వస్తుంది అయితే నేను ఉద్యోగం చేయడం ఆయనకు ఇష్టం లేదు. మా ఆయన గంజాయి, మందుకు బానిసయ్యారు. అలాగే క్లబ్బులకు కూడ వెలుతుంటారు. ఆడవాళ్ల పిచ్చి కూడ ఉంది. ఈ నేపథ్యంలో ఆయనలో మార్పు తీసుకరావడం ఎలాగో అర్థం కాలేదు. మాకు తెలిసిన ఒక లాయరును అడిగితే అప్పులు కట్టేస్థితిలో లేనందున కోర్టులో ఇన్‌సాల్వెంట్ పిటిషన్ (ఐపి) వేయమని సలహాఇచ్చారు. మా మామ కట్టుకున్న ఇల్లు ఆయన స్వార్జితం అయినందున మాకు అందులో హక్కు లేదని చెప్పారు. కోర్టులో ఐపి పెట్టి అప్పులు ఎగ్గొట్టడం ధర్మం కాదని నా భావన. మా నాన్నను అడుగుదామంటే వారి పరిస్థితి బాగలేదు. అవమానాలు భరించడంకంటే ఆత్మహత్య చేసుకుందామనిపిస్తోంది. అయితే ఇద్దరు పిల్లలు దిక్కులేని వారవుతారన్న బాధ చావకుండా ఆపుతోంది. బ్రతికి ఉంటే నాలుగిళ్ళలో పనిచేసి పిల్లలను చూసుకోవచ్చని అనిపిస్తోంది. అయితే మానసిక సంఘర్షణవల్ల నిద్ర పట్టడం లేదు. నాలో నేను ఏడుస్తుంటాను. ఒక్కోపూట అన్నంకూడ మానేస్తున్నాను. నా వయస్సు 30 ఏళ్ళు మావారికి 36 సంవత్సరాలు. ఈ సమస్యలనుంచి బయటపడే మార్గం చెప్పండి.

- ఒక సోదరి,నెల్లూరు.



**జవాబు:** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీరు అన్ని సమస్యలను గజిబిజిగా ఆలోచించడం వల్ల చిక్కు ముడిలా తయారయ్యింది. సమస్యను క్రమ పద్ధతిలో శాస్త్రీయంగా ఆలోచించి పరిష్కారమార్గాలు అన్వేషించండి. మొదట మీ సమస్యకు కారణమైన వ్యసానాల నుంచి మీ వారిని బయటకు తీసుకునిరండి. తీవ్రమైన వ్యసనాలకు బానిసలు అయిన వారికి బుద్ధి మాటలు రుచించవు. తల్లి, తండ్రి భార్య, పిల్లలులాంటి సెంటిమెంట్లు పని చేయవు. సైకాలజిస్టుల కౌన్సెలింగ్ వల్ల పూర్తిగా మార్పు వస్తుందన్న నమ్మకం లేదు. బెదిరింపులు పనిచేయవు. కాబట్టి వెంటనే ఆయనను బలవంతంగా అయినా సరే వ్యసనవిముక్తి (డి-అడిక్షన్) కేంద్రంలో చేర్పించండి. అక్కడ డాక్దరు పర్యవేక్షణలో మందులు ఇస్తూ కౌన్సెలింగ్ కూడ చేస్తారు. పదిహేను రోజుల నుంచి నెలలోపల ఆయనలో మార్పు వస్తుంది. ఒక వేళ ఇంకా ఆలస్యం అయినా విసుగు ప్రదర్శించకుండా చికిత్స చేయించండి. ఇక అప్పుల విషయానికి వస్తే మీ వారి జీతం సంపాదనతో ఎప్పటికీ తీర్చలేరు. మీ మామ ఇల్లు అమ్మి అప్పులు తీర్చి రోడ్డునపడటానికి ఇష్టపడుతారని అనుకోలేము. వృద్ధాప్యంలో ఉన్న నీడ పోగొట్టుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. చట్టం ప్రకారం స్వాజీతం అయిన తండ్రి ఆస్తిలో పిల్లలకు హక్కు ఉండదు. ఆయన ఇష్ట పూర్వకంగా రాసివ్వాలి, లేదా ఆయన చనిపోయిన తరువాత హక్కు వస్తుంది. అయితే ఆయన బ్రతికి ఉండగా ఎవరికైన రాసిచ్చినా, వీలు నామా రాసిచ్చినా దాని ప్రకారం చేయవలసి ఉంటుంది. కాబట్టి లాయర్ చెప్పినట్టు కోర్టులో ఐపి పెట్టడం ఒకటే మార్గం. ఇది అధర్మం అయినా చట్టబద్ధం. నెలకు 15వేల జీతం వచ్చే వ్యక్తికి అధిక వడ్డీలకు ఆశపడి లక్షల్లో అప్పులు ఇచ్చిన వారిది కూడ తప్పేనని నా భావన. స్వధర్మం అన్ని ధర్మాలకంటే గొప్పదని పెద్దలు చెపుతారు. కాబట్టి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి చట్టాన్ని ఉపయోగించుకోవడం తప్పు కాదని గుర్తించండి. ❑



# ఏకత్వం



సాయిబాబా ఫిబ్రవరి 27, 1912న ఒక గాథను చెప్పారు. 'సాయి బాబా తామొక పొలంలోకి వెళ్లామని, అక్కడ పెద్ద చిలకలు ఉన్నాయని చెప్పారు. వారు అక్కడ ఉండటంతో అవి చెదరిపోయాయట' అని. చిలకలు ఎందుకు ఎగిరిపోయాయి? సరిగ్గా ఇటువంటి గాథే తుకారాం జీవిత చరిత్రలో చూడవచ్చు. ఒకసారి తుకారాం ఆళంది వెళ్లాడు. జ్ఞానేశ్వరుడు సమాధి చెందిన పుణ్య ప్రదేశం అది. ఆళంది వెళ్లగానే ఈ సృష్టికర్త అయిన భగవానునికి వందనం చేశాడు. అక్కడ అప్పుడు అజాన్ వృక్షంపై ఉన్న పక్షులు తమ ముక్కులతో పండ్లను తింటున్నాయి. తుకారాంను చూడగానే అవి ఎగిరి పోయాయి. తుకారం విషణ్ణుడయ్యాడు 'ఏమిటి నేను ఎన్నో జయించాను. ఇదంతా వృథాయేనా? బ్రహ్మాజ్ఞానంతో ఈ శరీరాన్ని దగ్ధం చేసుకున్నాను. ఈ శరీరం ఎవరిదో వారికి అప్పగించాను. నాలో పాండురంగని కృపచే దివ్యజ్యోతి వెలిగింది. అయినా పక్షులు చూచి వెళ్లిపోయాయి. నేను సాధించినది నిరర్థకమైనా?' అని ఎంతో వ్యాకులపడ్డాడు. 'ఓ! పాండురంగా! నీవే నన్ను కాపాడాలి' అని ధ్యానం చేశాడు. 'పక్షులు మరల భయంపోయి తిరిగి వచ్చినప్పుడే నాకు నిష్కృతి' అని తలచి చేనులోని దిష్టి బొమ్మలా చేష్టలుడిగి నిలబడి పోయాడు. నిమిషము, రెండు నిమిషాలు కాదు-గాలిని కూడా మరచాడు. ఆ స్థితిలో దాదాపు గంటన్నర ఉండిపోయాడు. శ్యామసుందరునకు ఈ విషయం తెలియదా? ఇక పక్షులు బిల బిల లాడుతూ తుకారామునిపై నిలచాయి నిర్భయంగా, తుకారామునకు సంతోషం కలిగింది. తన శరీరాన్ని అటు ఇటు త్రిప్పాడు. పక్షులు చెదరలేదు, కదల లేదు. ఎందుకంటే పక్షులు గాలివాన వచ్చినా ఆశ్రయ మిచ్చిన చెట్టు నుండి కదలవు గదా! అదే విధంగా అవి తుకారాముని అంటిపెట్టుకున్నాయి. చరాచరజగత్తు అంతా తానే అని భావించే వానికి దేనిని గూర్చి భయం ఉంటుంది? ఏవి భయపడతాయి! ఇక్కడ తెలే ్చది ఒకటే। మన మనస్సును కల్మష రహితం చేసుకుందాం. అది చాలు, సాయి మనసు వలె, తుకారాం మనసువలె మన మనసులను మార్చుకుందాం. ఏకత్వం అర్థం కాని పక్షులు పారిపోవచ్చు. ఏకాత్మ భావంతో నిండిపోయిన వారికి సర్వము ఒకటే!

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

## తొలి వన్డేకు కెప్టెన్ హార్థిక్ పాండ్యా?

### బావమరిది పెళ్లికి వెళుతున్న రోహిత్‌శర్మ



**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలివన్డేకు కెప్టెన్ రోహిత్‌శర్మ దూరం కానున్నాడు. శుక్రవారం నుంచి ఈ సిరీస్‌ప్రారంభం అవుతోంది. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగే తొలి వన్డేకు రోహిత్‌శర్మ రాలేకపోవచ్చని బిసిసిఐ ప్రకటించింది. తన బావమరిది వివాహం కారణంగా తొలివన్డేలో పాల్గొనలేడని తెలుస్తోంది. రోహిత్ స్థానంలో హార్ధిక్ పాండ్య టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

ఫిబ్రవరి 19న జట్టునుప్రకటించిన సమయంలో బిసిసిఐ ఈ సమాచారం వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌ముగిసాక పొట్టి ఫార్మాట్లలో హార్ధిక పాండ్య భారత జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. రోహిత్‌శర్మ రెగ్యులర్‌కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఫిట్‌నెస్ సమస్యలు ఇతర కారణాలతో అనేక సందర్భాల్లో మ్యాచ్లకు దూరం అయ్యాడు. దీనితో ఏడాదికాలంలో టీమిండియాకు ఏడుగురు కెప్టెన్లు వచ్చారు. 2023లో మాత్రం ఇప్పటివరకూ రోహిత్, హార్ధిక్‌లు మాత్రమే కెప్టెన్లుగా ఉన్నారు. ఈ ఏడాదిచివరిలో వన్డే వరల్డ్ కప్‌ఖ జరగనుండటంతో రోహిత్ అన్ని మ్యాచ్‌లు ఆడాలని, అప్పుడే జట్టుకూర్పు, సన్నద్ధత బాగుంటుందని అజిత్ అగార్కర్ లాంటిమాజీలు సూచిస్తున్నారు. ఆసీస్‌తో వన్డేముగిసాక ఐపిఎల్ ప్రారంభం అవుతున్నది.



## ఐసిసి బౌలింగ్ ర్యాంకుల్లో అశ్విన్ టాప్

### 13వ స్థానానికి పడిపోయిన విరాట్‌కోహ్లీ

**దుబాయి:** ఐసిసి విడుదలచేసిన టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టాప్‌లో నిలిచాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల అహ్మాదాబాద్ వేదికగా ముగిసిన నాలుగో టెస్టులో 6/91తో సత్తా చాటిన అశ్విన్‌నంబర్‌వన్ స్థానాన్ని పదిలంచేసుకున్నాడు. రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్‌కి అశ్విన్‌కి కేవలం పది పాయింట్లు మాత్రమే వ్యత్యాసం. చిటీవల ఇద్దరూ సంయుక్తంగా నంబర్‌వన్‌స్థానంలో నిలిస్తే ప్రస్తుతం అశ్విన్ 869 పాయిట్లతో సోలోగా టాప్‌లో నిలిచాడు. ఆండర్సన్ 859 పాయింట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యాడు.

భారత్‌నుంచి జస్‌ప్రీత్‌బుమ్రా 780 పాయింట్లతో ఏడోస్థానంలో నిలవగా రవీంద్రజడేజా 753 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఐసిసి టెస్టుబ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్‌క్రికెటర్ మార్కస్ లబుషేన్ 915 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలోనిలవగా భారత్‌ఖుంచి రిషబ్‌పంత్ 766, రోహిత్‌శర్మ 739, వరుసగా తొమ్మిది పదిస్థానాల్లో నిలిచాడు. అయితే అహ్మాదాబాద్ వేదికగాజరిగిన నాలుగో టెస్టులో విరాట్‌కోహ్లీ 186 పరుగులరూపంలో భారీ శతకం బాదినా టాప్‌పదిలోమాత్రం చోటు దక్కించుకోలేదు.

ఒకప్పుడు టాప్‌లో ఉన్న కోహ్లీ 1205 రోజులపాటు సెంచరీచేయలేకపోవడంతో ర్యాంకింగ్స్‌లో దిగువకు పడిపోతూ వచ్చాడు. సెంచరీతర్వాత 8స్థానాలు పైకి వచ్చినా 13వ స్థానానికి మాత్రమే కోహ్లీచేరాడు. రిషబ్‌పంత్ యాక్సిడెంట్‌కారణంగా గత ఏడాది డిసెంబరునుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆల్‌రౌండర్‌ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా 431 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత స్థానంలో 359 పాయింట్లతో అశ్విన్ నిలిచాడు. మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ కూడా 316 పాయింట్లతోనాలుగోస్థానంలోనిలిచాడు. ఈ ముగ్గురు క్రికెటర్లు ఆస్ట్రేలియాతోముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆడి సత్తాచాటిచూపించారు.

## కంగారూలతో తొలి వన్డేకు టీమిండియా రెడీ





**ముంబయి:** భారత గడ్డపై టెస్టుసిరీస్‌లో ఆస్ట్రేలియాజట్టునిఓడించిన టీమిం డియా శుక్రవారంనుంచి వన్డేసిరీస్ ఢీకొనేందుకు సిద్ధం అవుతోంది. ముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌ని 2:1తో భారత్‌జట్టు కైవసంచేసుకున్న సంగతి తెలిసిం దే. ఈనెల 17నుంచి వరుసగామూడు వన్డేలను కంగారూలతో టీమిండియా ఆడుతోంది. ఈమేరకు ఇప్పటికే బిసిసిఐ షెడ్యూలు విడుదలచేసింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య 2ఈనెల 17న ముంబయి వాంఖడే స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. తర్వాత 19న విశాఖలో రెండో వన్డే, 22న చెన్నైలో మూడో వన్డేజరుగుతుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఈనెల 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లుప్రారంభం కానున్న నేపథ్యంలో ఈవన్డే సిరీస్‌లో భారీ స్కోర్లు నమోదయ్యే ఛాన్స్ ఉంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఫామ్ అందుకోడానికి హిట్టింగ్ ప్రాక్టీస్‌కోసం ఈసిరీస్‌ని ఉపయోగించకుంటారని మాజీ క్రికెటర్లు జోస్యం చెపుతున్నారు. భారత్ వన్డే జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్ధిక్‌పాఒడ్య, రవీంద్రజడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, కుల్దీప్‌యాదవ్, యుజ్వేం దర్‌చాహల్ మహ్మాద్ షమీ, మహ్మాద్‌సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉన్నారు. ఇక ఆస్ట్రేలియా వన్డేజట్టులో డేవిడ్‌వార్నర్; స్టీవ్‌స్మిత్, ట్రావిస్ హెడ్, మార్కస్ లబుషేన్; గ్లెన్‌మాక్స్‌వెల్, మిచెల్‌మార్ష్, మార్కస్ స్టొయినిస్, కామెరూన్‌గ్రీన్, ఆస్టన్ ఆగర్, సీన్ అబ్బాట్, అలెక్స్‌క్యారి, జోష్ ఇంగ్లిస్, మిచెల్‌స్టార్క్, నాథన్ ఎలిస్, ఆడమ్‌జంపాలు కొనసాగుతున్నారు.

## ముంబయి వీధుల్లో వార్నర్ గల్లీక్రికెట్!

**ముంబయి:** భారత్‌తో తొలివన్డేకోసం ఆస్ట్రేలియా జట్టు ఇక్కడే మకాంవేసింది. ఈలోపే ఆస్ట్రేలియా ఓపెనర్ తనదైన శైలిలో ముంబయి వీధుల్లో గల్లీక్రికెట్ ఆడుతూ కనిపించాడు. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా శుక్రవారం భారత్ ఆసీస్‌జట్లమధ్య తొలి వన్డేమ్యాచ్‌జరుగుతుంది. దాంతో ఇప్పటికే ఆసీస్‌జట్టు ముంబయికి చేరుకోగా గాయంతో ఇటీవల స్వదేశానికివెళ్లిన వార్నర్ కోలుకుని రీఎంట్రీ ఇచ్చాడు. భారత్ అంటే అమితంగా ఇష్టపడే వార్నర్ ముంబయి వీధుల్లో చక్కర్లుకొడుతూ వీదుల్లో గల్లీక్రికెట్ ఆడుతూ కనిపించాడు. వార్నర్ కారులో వెళుతుండగా అక్కడ ఓ వీధిలో పిల్లలు క్రికెట్ ఆడుతూ కనిపించారు. దాంతో వారి దగ్గరకువెళ్లిన వార్నర్ కాసేపు వారితోకలిసి బ్యాటింగ్‌చేసాడు. ఆ విడియోను సోషల్‌మీడియాలోను షేర్ చేసాడు. నాలుగుటెస్టుల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లకు గాయం కారణంగా వార్నర్ దూరం అయ్యాడు. అయితే వార్నర్ ఫిట్‌నెస్ సాధించినట్లుకనిపిస్తున్నా తొలివన్డేలో ఆడటం అనుమానమేనంటున్నారు. మార్చి 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. ఈమెగా టోర్నీముంగిటఫామ్ అందుకోవాలని వార్నర్ ఆశిస్తున్నాడు. భారత్ ఆసీస్ మధ్య మొత్తంమూడు వన్డేలున్నాయి. ఇటీవలముగిసిన టెస్టుసిరీస్‌లో వార్నర్ బ్యాటింగ్‌లో విఫలం అయ్యాడు. ఐపిఎల్ 2023లో ఢిల్లీక్యాపిటల్స్‌కు వార్నర్ ఆడుతున్నాడు.

## స్విమ్మింగ్‌పూల్‌లో రిషబ్‌పంత్ నడక



**న్యూఢిల్లీ:** టీమిండియా యంగ్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ తన రికవరీపై మరో అప్‌డేట్ ఇచ్చాడు. గతేడాది డిసెంబరు చివరిలో సొంతూరికి కారులో వెళుతుండగా రిషబ్ పంత్‌కి యాక్సిడెంట్ అయింది. దాంతో తీవ్రంగా గాయపడిన రిషబ్‌పంత్‌కి వైద్యులు సర్జరీలుచేసారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులు బెడ్‌కే పరిమితమైన పంత్ కొద్దికొద్దిగా రికవరీ అవుతున్నాడు. ప్రనమాదం కారణంగా ఇప్పటికే ఐపిఎల్ 2023కి దూరం అయిన రిషబ్‌పంత్ ఈ ఏడాది అక్టోబరు నవంబరులో జరిగే వన్డే ప్రపంచకప్‌నాటికి టీమ్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని ఆశిస్తున్నాడు. ఈ ఏడాది భారత్ గడ్డపైనే ఈమెగా టోర్నీ జరగనుంది. కొన్నిరోజులనుంచి తన రికవరీపై అప్‌డేట్స్ ఇస్తున్న పంత్ స్విమ్మింగ్‌పూల్‌లో నెమ్మదిగా నడుస్తూ ఉన్న విడియోను షేర్‌చేసాడు. స్విమ్మింగ్‌పూల్‌లో నెమ్మదిగా నడుస్తున్నప్పటికీ ఆతని ఎడమచేతికి మాత్రం సపోర్ట్ స్టిక్ కనిపించింది. యాక్సిడెంట్‌లో రిషబ్‌పంత కారులో ఇరుక్కుపోగా ఓలారీ డ్రైవర్ ఆతడిని బయటికి తీసాడు. ఆ తర్వాత నిమిషాల్లోనే కారుపూర్తిగా మంటల్లో కాలిపోయింది. తొలుత డెహ్రాడూన్‌లో చికిత్స తీసుకున్న పంత్‌ని ఆ తర్వాత బిసిసిఐ ముంబయికి మార్చి చికిత్స అందించింది.


## డగౌట్‌లో అలీస్‌పెర్రీ క్లీన్ అండ్‌గ్రీన్!




**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ ఎల్లీస్ ఫెర్రీపై భారత్ ఫాన్స్ అభినందనలు కురిపిస్తున్నారు. అందం ఆటతోనేకాకుండామైదానంలో తన చర్యలతో పెర్రీస్ ఆకట్టుకుంటున్నది. స్టార్‌ప్లేయరన అయిన ఎల్లిస్ పెర్రీమ్యాచ్‌పూర్తయిన వెంటనే తన డగౌట్ పరిసరాలను శుభ్రం చేస్తోంది. డగౌట్‌లో సహచర ఆటగాళ్లు ఉపయోగించిన వాటర్ బాటిల్స్, కూల్ డ్రిం గ్స్ ఇతర తినుబండారాలు, వారుపడేసిన చెత్తను మ్యాచ్‌ముగిసిన వెంటనే గార్బేజ్‌కవర్‌పట్టుకుని సేకరిస్తూ శుభ్రంచేసింది. ఫెర్రీ సామాజిక సేవలపై నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. ఇలాడగౌట్‌క్లీన్‌చేయడం తొలిసారికాదు. గతంలోకూడా ఆమె ఇలా మ్యాచ్‌ముగిసిన తర్వాత చెత్తను ఏరిపారేసింది. మనం ఆడిన చోటును మనం గౌరవించాలని ఆమె అడిగినమీడియాకు బదులిచ్చింది. ఆటతప్ప చుట్టుపక్కల పరిస్థితులు పట్టించుకోని క్రికెటర్లు ఉన్న ఈరోజుల్లో ఆలీస్‌ఫెర్రీ పరిశుభ్రత కార్యాచరణ ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని క్రికెటర్లతోపాటు నెటిజన్లుకూడా అభినందిస్తున్నారు.

## వడ్డీరేట్ల పెంపుపై ఆర్‌బిఐ దూకుడు!


**ముంబై, మార్చి 15:** వచ్చే నెల మొదటి వారంలో రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశం శక్తికాంత దాస్ నేతృత్వంలో జరగబోతోంది. ఏప్రిల్ 3, 5, 6 తేదీల్లో జరగనున్న ఈ ద్రవ్య పరిపతి కమిటీ సమావేశంలో ఎలాంటి సంచలన నిర్ణయాలు ఉంటాయోనని వ్యాపారులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఆర్‌బిఐ గత యేడాది కాలంగా రెపోరేటును నిరంతరం పెంచుతూ వచ్చింది. దీంతో వడ్డీరేటు ఏకంగా 6.50శాతానికి చేరుకుంది. ఆర్‌బిఐ 2022లో వడ్డీరేట్లను ఏకంగా 5 సార్లు పెంచింది. కొత్త యేడాది ఈ పెంపులు ఒక కొలిక్కి వస్తాయని అందరూ భావించినప్పటికీ అలా జరిగే అవకాశం ఇప్పట్లో కనిపించడం లేదని తెలుస్తోంది. ఇటీవల ఫెడ్ చైర్మన్ పావెల్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. చిత్రంలో ఎన్నడూ లేని విధంగా అమెరికాలో ఫెడ్ వడ్డీరేట్లను పెంచినందున అక్కడి బ్యాంకింగ్ రంగం తీవ్రంగా ప్రభావితమైంది. ఈ క్రమంలో ఇటీవల సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు కుప్ప కూలడంతో ఫెడ్ తన రేట్ల పెంపును నిలిపి



వేయవచ్చని అందరూ భావిస్తున్నారు. రేట్లపెంపు విషయంలో అమెరికాను అనుకరించడం సరికాదని ఇటీవల రిజర్వ్ బ్యాంకు సభ్యులు ఒకరు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో వచ్చే నెల ఎంపిసి సమావేశం చాలా కీలకంగా మారనుంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ ఆర్‌బిఐ 25 బేసిస్ పాయింట్ల మేర రేటు పెంపును ప్రకటించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది రుణాలు తీసుకుంవారిలో, ఇప్పటికేహౌసిం గ్ లోన్స్ తీసుకున్న వారిలో భయాన్ని పెంచుతోంది. అమెరికా వెనక్కి తగ్గిన నేపథ్యంలో ఇండియా ముందుకు సాగాలనుకోవడం ఆందోళనను పెంచుతోంది.

## వేదాంతా రుణాలు చెల్లింపు


**న్యూఢిల్లీ, మార్చి 15:** అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా రిసోర్సెస్ తన రుణ భారాన్ని తగ్గించుకుంది. సింగపూర్‌కు చెందిన స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల రుణాన్ని తిరిగి చెల్లించినట్లు తెలిపింది. మార్చి 10నే ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. వేదాంతా రిసోర్సెస్ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లలో నెలకొన్న భయాల నేపథ్యంలో ఈ రుణ చెల్లింపు చేయడం విశేషం. 2022 సెప్టెంబరు 9న వేదాంతా రిసోర్సెస్‌కు చెందిన ట్విన్ స్టార్ హోల్డింగ్ లిమిటెడ్ స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు నుంచి రుణం తీసుకుంది. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్, వెల్టర్ ట్రేడింగ్ లిమిటెడ్ ఈ రుణానికి గ్యారెంటేటర్లుగా వ్యవహరించాయి. ఇందు




కోసం షేర్లను తనకా పెట్టారు. ఈ మొత్తాన్ని తాజాగా తిరిగి చెల్లించడం ద్వారా తన షేర్లను వేదాంతా విడిపించుకుంది. గడచిన 11నెలల్లో సుమారు 2 బిలియన్ డాలర్ల రుణాన్ని వేదాంతా రిసోర్సెస్ తిరిగి చెల్లించింది. 2023 జూన్‌తో ముగిసే త్రైమాసికం వరకు నిధులు సమీకరించుకోగలమని ధీమా వ్యక్తం చేసింది. వేదాంతా రిసోర్సెస్ అప్పుల్లో కూరుకుపోయినట్లు ఇటీవల తెలిసింది. తనకున్న రుణాలను గత కొన్ని నెలలుగా ఈ కంపెనీ క్రమంగా తగ్గించుకుంటూ వస్తోంది. తద్వారా రుణాలను 7.7 బిలియన్ డాలర్లకు పరిమితం చేసుకుంది. 2023 సెప్టెంబరు వరకు ఈ సంస్థ చెల్లించాల్సిన రుణాలకు ఇబ్బందేమీ ఉండబోదనీ ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇంక్ ఇటీవలే అభిప్రాయపడింది. సెప్టెంబరు నుంచి 2024 జనవరి వరకు తీర్చాల్సిన రుణ, బాండ్ల కోసం 150 కోట్ల డాలర్ల నిధుల సమీకరణ కోసం అగర్వాల్ చేస్తున్న ప్రయత్నాలకు ఎదురవుతున్న అడ్డంకులే ఆందోళకరమని తెలిపింది. ఈ నేపథ్యంలో 100 మిలియన్ డాలర్ల రుణ చెల్లింపు చేయడం విశేషం.

## ఖర్చులకు చెక్ పెడుతున్న ఆపిల్

**వాషింగ్టన్, మార్చి 15:** ప్రపంచవ్యాప్తంగా కంపెనీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రోజులు గడచినా కొద్దీ అన్నీ సర్దుకుంటాయి అనుకునే తరుణంలో ఇప్పుడు అమెరికాలో రెండు బ్యాంకులు కుప్పకూలడం, ఇప్పుడు వ్యాపార సంస్థలు మరింత అప్రమత్తం అవుతున్నాయి. మాంద్యం భయాలు సుదీర్ఘంగా కొనసాగడంతో గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఉద్యోగులను తగ్గించుకుంటూపోతున్న విషయం విదితమే. ఖర్చులను తగ్గించుకునే క్రమంలో కంపెనీలు ఈ చర్యలు చేపడుతున్నాయి. అయితే ఇదే క్రమంలో ఆర్థిక వ్యవస్థల్లో డిమాండ్ తగ్గడంతో ఆపిల్ సంస్థ కూడా అప్రమత్తమైంది. తన నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తోంది. ఖర్చులను తగ్గించే ప్రయత్నాలను వీలైనంత విస్తరిస్తోందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఖర్చుల మదింపు కోసం ఆపిల్ సంస్థ చేస్తున్న చర్యలు ఉద్యోగులను నిరుత్సాహపరుస్తున్నాయి. చర్యల్లో భాగంగా సంస్థ తన కార్పొరేట్ వర్క్‌ఫోర్స్‌లో కొంత భాగానికి బోనస్‌ల ఫ్రీక్వెన్సీని తగ్గించనుంది. అలాగే కొత్త ఉద్యోగుల నియామకాలను తాత్కాలికంగా నెమ్మదింప చేసింది. ఖాళీ అయిన స్థానాలను నింపడాన్ని ప్రస్తుతానికి హోల్డ్‌లో ఉంచింది. కుపెర్టినో ప్రధాన కార్యాలయం కలిగిన టెక్ దిగ్గజం డివిజన్ ఆధారంగా సంవత్సరానికి ఒకటి, రెండుసార్లు బోనస్‌లు, ప్రమోషన్‌లను అందచేసింది. కొన్ని డివిజన్ల



లోని ఉద్యోగులకు ఏప్రిల్, అక్టోబర్‌లో యేడాదికి రెండు సార్లు బోనస్‌లు గతంలో అందాయి. కానీ కొత్త ప్లాన్ ప్రకారం, గ్రూప్ వచ్చే నెలలో బోనస్‌లు లేదా ప్రమోషన్లను ఇచ్చేఉద్దేశంలోలేదని తెలుస్తోంది. ఇవివార్షిక షెడ్యూల్‌కి మారి అక్టోబరులో జరుగుతాయని సమాచారం.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరికి నష్టాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 344.29 పాయింట్లు క్షీణించి 57,555.90 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 71.10 పాయింట్లు నష్టపోయి 16,972 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.59గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ల సానకూల సంకేతాలతో బుధవారం దేశీయ మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 58268 పాయింట్ల వద్ద 300కుపైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 58,473 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. అమ్మకాల ఒతిత్తడితో మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి.




భారతీఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## మూసివేత దిశగా క్రెడిట్ స్యూయిస్!

**వాషింగ్టన్, మార్చి 15:** అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు పతనంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మార్కెట్లలో కలవరం మొదలైంది. 2008 తర్వాత ఈ స్థాయిలో బ్యాంకులు కుప్పకూలిపోవడంతో ఇన్వెస్టర్లు తమ డిపాజిట్లను తిరిగి వెనక్కి తీసుకుంటున్నారు. ఈ తరుణంలో అంతర్జాతీయ పెట్టుబడుల బ్యాంకింగ్ సంస్థ క్రెడిట్ స్యూయిస్ కూడా మూసివేసే పరిస్థితి నెలకొందంటూ ప్రముఖ రిచ్ డాడ్ పూర్ డాడ్ బుక్ రైటర్, వాల్ స్ట్రీట్ అనలిస్ట్ రాబర్ట్ కియోసాకి అభిప్రాయం వ్యక్తంచేశారు. 2008 అమెరికా బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద సంక్షోభం నెలకొంది. ఆ సంవత్సరం బ్యాంకింగ్ సంస్థ లెమాన్ బ్రదర్స్ దివాలా తీసింది. ఆ బ్యాంకు పతనం కాబోతుందంటూ రాబర్ట్ కియోసాకి ముందే చెప్పారు. ఆయన చెప్పినట్లే జరిగింది. బ్యాంక్‌ను మూసివేయడం, అమెరికాతో సహా ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యం ఏర్పడడం ఇలా అనిశ్చితిలు ఒకేసారి జరిగాయి. ఇప్పుడు అదే తరహాలో క్రెడిట్ సూయిస్ కూడా చిన్నాభిన్నం కాబోతుందంటూ కియోసాకి చేసిన వ్యాఖ్యలతో ఇన్వెస్టర్లలో కలవరం మొదలైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాండ్ మార్కెట్ స్టాక్ మార్కెట్ కంటే చాలా పెద్దది.




## వాణిజ్యం

## పసిడి మార్కెట్‌పై డాలర్ ఫోకస్

**ముంబై, మార్చి 15:** భారతదేశంలో అత్యధికంగా ప్రజలందలూ ఇష్టపడి కొనుగోలు చేసే బంగారం ధరలు ఊగిసలాడుతున్నాయి. అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో దేశీయంగానూ బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. మళ్లీ బంగారం ధరలు 60వేలకు చేరుకుంటాయన్న భావన కూడా నిపుణులు వ్యక్తంచేస్తున్నారు. ఇక అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి మారకం విలువ మార్పు, ద్రవ్యోల్బణం, వాణిజ్య యుద్ధాలు, యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు, అంతర్జాతీయంగా బంగారం నిల్వలు ఇలా అనేక అంశాలు బంగారం పెరుగుదలకు కారణంగా మారుతున్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100 తగ్గి 53,050 వద్ద ఉండగా, 24 క్యారెట్లు రూ.110 తగ్గి రూ.57,980



గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,200లుగా ఉండగా, 24 క్యారెట్లు 58,020 రూపాయలుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.53,050 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,870గా ట్రేడవుతోంది. ఇక విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,050 రూపాయలుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు బంగారం ధర 57,870 రూపాయలుగా ఉంది.

## అదానీ-హిండెన్‌బర్గ్ వల్ల నో ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, మార్చి 15:** భారత మార్కెట్లు మరింత బలంగా, వైవిధ్యంగా మారాయని ఆర్‌బిఐ ఎంపిసి సభ్యురాలు అషిమా గోయల్ అన్నారు. ఇవి అదానీ గ్రూపు అంశాన్ని సాఫీగా సర్దుబాటు చేసుకున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇతర సంస్థలకు వ్యాపించలేదని లేదా సంక్షోభంగా మారలేదని గుర్తుచేశారు. నియంత్రణ సంస్థలు కార్పొరేట్ గవర్నెన్స్‌ను కఠినతరం చేశాయని, అవకతవకలపై దర్యాప్తు చేస్తున్నాయని చెప్పారు. విడిగా గ్రూపులకు సంబంధించి ప్రభుత్వానికి ఆందోళన లేదన్నారు. జనవరి 24న అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా ఓ నివేదిక విడుదల చేసింది. విదేశాలకు అక్రమ మార్గాల్లో డబ్బులు తరలించి, షెల్ కంపెనీల ద్వారా ఇక్కడ అదానీ గ్రూపు షేర్ల ధరలను కృత్రిమంగా పెంచినట్లు ఆరోపిం చింది. ఖాతాల్లోనూ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు చేసింది. వీటిని అదానీ గ్రూపు ఖండించింది. భారత్‌కు చెందిన బడా కార్పొరేట్లు విదేశీ నిధులు సమీకరిస్తుండడంతో విదేశీ అనలిస్టుల వైపు నుంచి వాటి ఖాతాలపై సునిశిత పరిశీలన ఉంటుందని గోయల్ అన్నారు. భారతీయ సంస్థలు ఇప్పటికీ సంక్లిష్టమైన నిర్మాణాలను కలిగి ఉన్నాయి. దీంతో పారదర్శకత లోపిస్తోంది. ఫలితంగా హిండెన్‌బర్గ్ వంటి సంస్థలకు అవకాశాలు కల్పిస్తోంది అని గోయల్ అభిప్రాయపడ్డారు.



## రిలయన్స్ మెట్రో డీల్ ఓకే

**న్యూఢిల్లీ, మార్చి 15:** మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియాని రిలయన్స్ రిటైల్ వెంచర్స్ సొంతం చేసుకునేందుకు కాంపిటీషన్ కమిషన్ ఆమోదం తెలిపింది. జర్మనీకి చెంది మెట్రో ఎజి భారత్‌లోని తన హోల్‌సేల్ కార్యకలాపాలను విక్రయించేందుకు రిలయన్స్‌తో ఈ ఒప్పందం చేసుకోవడం విశేషం. మెట్రోక్యాష్ అండ్ క్యారీలో 100 శాతం వాటాలను రూ.2,850 కోట్లతో కొనుగోలు చేసేందుకు రిలయన్స్ తప్పనిసరి ఒప్పందంపై సంతకాలు చేసింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్, మెట్రో క్యాష్ అండ్ క్యారీ కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు ట్విట్టర్‌లో సిసిఐ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.